

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 17-9-2025 పేజీలు : 24




కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు

## విశాఖలో ఘన స్వాగతం

**పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధ్యక్షుడు మాధవ్**

విశాఖ సిటీ,సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్

విశాఖ వేదికగా బుధవారం జరగనున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు స్థానిక నేతలు,అధికారులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం రాత్రి 9.00 గంటలకు ఆమె విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఆమెకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్. మాధవ్, విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహం, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, ఇతర నేతలు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె రోడ్డు మార్గం ద్వారా స్థానిక ర్యాడిసన్ బ్లూ రిసార్ట్ కు వెళ్లారు.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరిపితే

## కఠిన చర్యలు తప్పవు



సూర్య ఎఫెక్ట్

ఏసీపీ తిరుపతిరావు

అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకున్న జోన్5 టౌన్ ప్లానింగ్ అధికారులు

6వ పేజీలో


నగరాన్ని కుదిపేస్తున్న

# క్రైంరేట్..!



- రౌడీల గుప్పేటలో విశాఖ
- రోజుకొక ఘటనతో భయానికి గురవుతున్న జనం
- నడిరోడ్డు లపై మరణయుధాలతో రౌడీ షీటర్లు బరితెగింపు
- భీమిలిలో రౌడీషీటర్ల అరాచకం!
- విధులలో పోలీసుల నిర్లక్ష్యం
- నగరం మొత్తం అవినీతికి అడ్డాగా మారుతున్న పోలీస్ స్టేషన్లు
- నేరస్తుల పట్ల మెతక వైఖరి
- సీపీ ఆదేశాలు అనుక్షణం బేఖాతర్
- నగరంలో విచ్చలవిడిగా గంజాయి, అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు
- సీపీ విధినిర్వహణలో క్రమశిక్షణగా పనిచేస్తున్న ఏసీపీ,సీఐల పనితీరు శూన్యం

ఏ కేసులోనైనా పురోగతి సాధిస్తున్న టాస్క్‌ఫోర్స్



2వ పేజీలో



పాతుకు పోయిన

## అవినీతి దొర..?

6వ పేజీలో

జోన్ -2 లో టౌన్ ప్లానింగ్ అధికారుల

# బరితెగింపు..!



2వ పేజీలో

- అక్రమ వసూళ్లలో అనకొండలు
- మధురవాడలో కొనసాగుతున్న అవినీతి
- ఏసీపీ, టిపివో, ప్లానింగ్ సెక్రెటరీలే రింగ్ మాస్టర్లు..!
- పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు జోరు
- సాగుతున్న అడ్డగోలు దోపిడీ
- ఏసిపి కనుసన్నల్లోనే రాత్రికీరాత్రే అక్రమ నిర్మాణం కట్టడం
- ఏసీబీ కేసులు ఉన్న దృష్టి పెట్టని ప్రభుత్వం
- వైకాపా ప్రభుత్వం లో అదే జోరు.. కూటమి ప్రభుత్వం లోను అదే తీరు..

# నగరాన్ని కుదిపేస్తున్న క్రైం రేట్..!!

మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

ఒక రాజ్యం సుభిక్షంగా ఉండాలన్నా,ప్రజలకు సుస్థిర పాలన కావాలన్నా, రాజ్యంలో అరాచకాలు జరగకుండా ఉండాలన్న ఒక్క రాజు మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తే సరిపోదు.కింద స్థాయి అధికార గణం మొత్తం సమన్వయంతో కలిసి పనిచేస్తూ రాజుకు సహకరిస్తూ ఉండాలి.అలా లేని నాడు రాజ్యంలో అస్థిరత ఏర్పడుతుంది.అల్లా కల్లోలాలు కొనసాగుతాయి. నేరస్తులు విజృంభిస్తారు.నేరాల సంఖ్య పెరుగుతూ ఉంటుంది.ప్రస్తుతం విశాఖ నగరం పరిస్థితి అలా తయారయింది.విశాఖ పోలీసు శాఖ దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు.విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ సమర్థవంతం పనిచేస్తూ పోలీసు శాఖలో ప్రక్షాళన తీసుకువచ్చారు. నగరంలో జరుగుతున్న వరుస నేరాలకు చెక్ పెట్టేందుకు సాహసబ్యతమైన నిర్ణయాలు తీసుకున్నారు.ఆయన సీపీకే బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కూడా క్రమశిక్షణను పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి మార్గదర్శకంగా మారారు.కానీ కిందిస్థాయి సిబ్బంది అలసత్వం వల్ల, అధికార దుర్వినియోగం వల్ల, పోలీస్ శాఖకు చెడ్డపేరు వస్తుంది.భీమిలి, మధురవాడ, కంచరపాలెం, వన్ టౌన్, గాజువాక, పెందుర్తి వంటి ప్రాంతాలలో నేరస్తులు గ్రూపుల ఏర్పడి ఆయా ప్రాంతాలలో తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారు.మళ్లీ దీనికి సంబంధించి ఒక గ్రూపు మరొక గ్రూపు ఏరియాలోకి వెళ్తే వారి మధ్య ఘర్షణలు, ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, పాత కక్షలు నేపథ్యంలో హత్యలు చేసుకోవడం కొనసాగుతుంది.సిపి నేరస్తుల పట్ల ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ కొందరు సీఐ,ఎస్ఐ లు మాత్రం పెద్ద సీరియస్ గా పట్టించుకోవడం లేదు. ఒకరిద్దరూ ఉన్నత స్థాయి పోలీసు అధికారులు మాత్రం సిపికి సహకరిస్తూ వస్తున్నారు అంతే.విశాఖలో ఇటీవల వరుసగా హత్యలు జరుగుతున్నాయి. దీనిపై నగర ప్రజలు ఆందోళన చెందుతున్నారు.స్థానిక పోలీసులు నేరాలకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ కూడా ఆ నేరాలకు సంబంధించి నేరస్తులపై చర్యలు తీసుకున్నందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి.స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల చివరకు బాధితులు పోలీస్ కమిషనర్ను ఆశ్రయించి ఫిర్యాదులు చేయవలసిన పరిస్థితులు నెలకొన్నాయి.సిపి పై ఎన్ని ఫిర్యాదులు ఉన్నప్పటికీ కూడా సిపి చేపడుతున్న మంచి కార్యక్రమాలు అతని వ్యవహార శైలి పై రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తికరం గానే ఉంది. కానీ కొందరు పోలీస్ స్టేషన్లో పని చేసే సిబ్బంది మాత్రం చేసే పనులు వల్ల సిపికి చెడ్డపేరు వస్తుంది.ఎక్కువమంది పోలీసు సిబ్బంది అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ లంచాలకు అలవాటు పడి, మామూళ్ల కోసం నేరస్తులతో చేతులు కలిపారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.

### భీమిలిలో పెరిగిన రౌడీషీటర్ల అరాచకాలు..

భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు అరాచకాలు చోటు చేసుకుంటున్నాయి.పోలీసులు నేరస్తుల పట్ల మెతక వైఖరితో ఉండడంతో ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి.ఇక్కడ ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి.రౌడీయిజం చాలా ఎక్కువగా ఉంది.సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలో నేరాలు పెరుగుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాంతంలో తాజాగా ఒక యువకుడు పై కొందరు రౌడీషీటర్లు పాత కక్షలు నేపథ్యంలో ఆయుధాలతో అతి క్రూరంగా దాడి చేసి అతనిని హత్య చేసేందుకు ప్రయత్నాలు చేశారు.తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనిని స్థానిక ఆసుపత్రికి తరలించారు బంధువులు.ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ దాడికి పాల్పడింది రౌడీషీటర్లు అనే విషయం పోలీసులకు తెలిసినప్పటికీ కూడా తక్షణమే చర్యలు చేపట్టకుండా తాత్సారం చేయడం పట్ల విమర్శలు వచ్చాయి.ఇలా ఇక్కడ రౌడీషీటర్లు, పాత నేరస్తులు రెచ్చిపోవడానికి కారణం స్థానిక పోలీసులే అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

### ఏదో ఒకచోట ఏదో ఒక నేరం..

కింద స్థాయి సిబ్బంది నేరస్తులు పట్ల పోలీసులు మెతక వైఖరి ప్రదర్శిస్తూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఉండటం వల్ల నేరస్తులు మరింతగా రెచ్చిపోతూ వరుస నేరాలు చేపడుతున్నారు.విశాఖలో జరుగుతున్న వరుస నేరాలతో ఇక్కడి జనం బెంబేలెత్తుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు.ప్రతిరోజు ఏదో ఒకచోట ఏదో ఒక నేరం జరుగుతూ ఉండటం విశాఖలో సాధారణంగా మారిపోయింది.పోలీసులంటే భయం లేకుండా జనంలోనే ఆయుధాలతో విచ్చలవిడిగా తిరుగుతూ అందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దొంగతనాలు,దోపిడీలు,హత్యలు అనేవి ఇప్పుడు సర్వసాధారణమై పోయాయి. పదహారేళ్ల వయసు నుంచి నేరాలకు పాల్పడేవారు ఎక్కువగా ఉన్నారు. మళ్లీ ఇందులో గ్రూపులు కూడా ఉన్నాయి.ఈ గ్రూపులకు హెడ్ గా ఒక రౌడీషీటర్ వ్యవహరిస్తూ ఉండటం జరుగుతుంది.ఒక్కొక్క గ్రూపులో సుమారు 6 నుంచి 10 లేక 15 మంది ఉంటుంటారు.వీళ్ళు డబ్బుల కోసం దేనికైనా తెగించే వాళ్ళు. ఎలాంటి పనులు చేయడానికి అయినా సిద్ధంగా ఉండేవాళ్ళు.వీళ్ళు ఎక్కువగా గంజాయి, డ్రగ్స్ తో పాటు మద్యం కూడా సేవిస్తూ ఉంటారు.

### విశాఖలో వరుస నేరాలు..

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో మొదటి స్థానంలో ఉన్న విశాఖ నేరాల సంఖ్య పెరుగుదలలో కూడా అదే స్థాయిలో ఉండటం విచార కరం.విశాఖ వేదికగా జరిగే చాలావరకు నేరాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి చేవి కావడం విశే షం.ఈ నేరాలలో చాలా పెద్ద తలకాయలకు భాగస్వామి ఉండటం దురదృష్టకరం.విశాఖ వేదికగా జరుగుతున్న నేరాల కు సుమారుగా కొన్ని రాష్ట్రాలకు లింకులు ఉండటం కూడా జరుగుతుంది.జరిగే నేరాలలో కొందరు ప్రజాప్రతినిధుల పాత్ర ఉంటే మరికొన్ని నేరాలలో స్థానిక నేరగాళ్లు అలాగే అంతర్రాష్ట్ర దొంగల ముఠాల ప్రమేయం కూడా ఉంటుంది.ఇది చాలదన్నట్టు ఇక్కడ వైట్ కాలర్ నేరాలు కూడా అధికంగా జరుగుతున్నాయి. దొరికేంత వరకు దొంగ ఎవరు, దొర ఎవరు అనేది తెలియడం లేదు. ప్రస్తుతం విశాఖ జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి నేరాల కు కూడా అడ్డగా మారింది. అనడంలో ఇటువంటి సందేహం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



### పెరుగుతున్న నేర కల్చర్..

విశాఖలో ఇటీవల నేర కల్చర్ బాగా పెరిగింది.ప్రశాంత నగరంగా పేరున్నగత పదేళ్ల సంవత్సరాల నుంచి ఇక్కడ నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తుంది.ఓ పక్క డ్రగ్స్..గంజాయిలతో కుదిపిస్తుంటేమరో పక్క గన్ కల్చర్..దొంగతనాలు అల్లాడిస్తున్నాయి..వరుస నేరాలతో విశాఖ దేశ వ్యాప్తంగా వేదికగా నిలుస్తోంది..ఇక్కడ స్థానిక ప్రజలు ఎప్పుడు కూడా ఇటువంటి నేరాలను చూసి ఉండరు.నగర విస్తరణ పెరగడం, ఉద్యోగ , ఉపాధి కోసం భారీ సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి వలసలు పెరగడంతో విశాఖలో జనసంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అయితే ఈ వలస వచ్చిన వారిలో కొందరు నేరస్తులు ఉండటం వలన వారితోనే అసలు ప్రమాదం ముంచుకొస్తుంది.రెక్కీలు నిర్వహించి మరి ఇక్కడ జరుగుతున్న నేరాలపై పోలీసులు దృష్టి పెట్టిన సరే పోలీసులు కళ్ళుగప్పి నేరస్తులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తూ వరుస నేరాలు చేస్తెల్లిపోతున్నారు.

### పోలీసుల నిర్లక్ష్యం..!!

ఏదైనా నేరం బయట పడితే హడావుడి గా ప్రెస్ మీట్ లతో హడావుడి చేసే అధికారులు.. నియంత్రణలో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పూర్తిగా క్రైం పోలీసుల వైఫల్యం పై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే కొలిక్కిరాని కేసులు అనేకం విశాఖలో ఉన్నాయి.డ్రగ్స్ కేసుల్లో ప్రెస్ మీట్ పెట్టి చేతులరా మా పాత్ర లేదు అంటూ ముందే మేము ఉన్నాము అంటూ బయటకు వచ్చేసిన ఘనత పోలీసులని పలువురు చెబుతు న్నారు.21 పోలీసు స్టేషన్లో పోలీసులు తమ విధులు కన్న అవినీతి లోనే జోరు చూపిస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.పెద్ద క్యాడర్ అధికారులు ఉన్న డోంట్ కేర్ అంటున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నేరాలు జరుగుతూ ఉంటే వాటిని నియంత్రించడంలో పూర్తి అశ్రద్ధ వహిస్తున్నారని స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# జోన్ -2 లో టౌన్ ప్లానింగ్ అధికారుల బరితెగింపు..!



మధురవాడ, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ : మధురవాడ జోన్ -టూ టౌన్ ప్లానింగ్ లో ఏసీపీ, టిపివో, ప్లానింగ్ సెక్రెటరీలే రింగ్ మాస్టర్లుగా మారి చక్రం తిప్పుతున్నట్లు మధురవాడ ప్రజలు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. మధురవాడ పరిధిలో నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.మధురవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ అవినీతికి పాల్పడుతూ అక్రమ మార్గంలో పెద్ద ఎత్తున ఆస్తులు కూడగడుతున్నారు. కోట్లది రూపాయలు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారు.టౌన్ ప్లానింగ్ సెక్రటరీ..టిపివో కనుసన్నల్లోనే భారీ అవినీతి జరుగుతుంది. వీరి సహకారం తోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.ఇందుకోసం లక్షల్లో లంచాలు దిగమింగేస్తున్నట్లు తెలుస్తుంది..కారుషెడ్..సర్వీస్ రోడ్ల అక్రమ నిర్మాణాల్లో టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ రింగ్ మాస్టర్ వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలు వచ్చిన పట్టించుకునే నాధుడు లేడు.అందరూ కలిసిపోయి డబ్బుల కోసం కక్కుర్తి పడి ప్రభుత్వానికి చెడ్డ పేరుతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏసీపీ.. సీసీపీ పై చర్యలు తీసుకోవడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి.పైగా వీరికి ఉన్నతాధికారులు వత్తాసు పలకడం పై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల పై పంజా విసిరే ఏసీబీ జోన్- టూ అవినీతి పై మౌనం గా ఉండటంపై విమర్శలకు తావిస్తోంది ఇక్కడ ఆదాయం బాగా వస్తూ ఉండటంతో అధికారులు బదిలీలు పై వెళ్లడం మళ్ళీ ఇక్కడే ఉద్యోగం చేయడం పరిపాటిగా మారిపోయింది.ఇది జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు షరా మాములే అయింది.టౌన్ ప్లానింగ్ లోనే వసూళ్ల రాజాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.అధికారుల మెతకవైఖరితో మధురవాడ ప్రాంతంలో నకిలీ నిర్మాణాలు జోరు మరింతగా పెరిగింది.నకిలీ టీడీఆర్ లతో ప్రభుత్వానికి శరగోపం పెట్టే వాళ్ళ సంఖ్య కూడా అంతకంతకూ పెరిగింది. ఫైర్..ట్రాఫిక్.. జీవీఎంసీ నార్మ్స్ లేకుండా విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం పై విమర్శలు వచ్చిపడుతున్నాయి. భారీ లంచాలు తీసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులు చేస్తున్న అవినీతి పై చర్చ కూడా జరుగుతోంది. మరికొందరు అధికారులు తప్పును కప్పి జెప్పేందుకు రిజండర్ నోటీస్ పేరుతో నాటకాలు ఆడుతూ తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.కారుషెడ్ సర్వీస్ రోడ్డులు అనుకోని ఉన్న అక్రమ నిర్మాణాల పై విచారణ వేయాలని ప్రజా సంఘాల నాయకులు కూడా డిమాండ్ చేస్తున్నాయి.సచివాలయం టౌన్ ప్లానింగ్ సెక్రటరీ సిబ్బంది తీరుపై అనేక పిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి ఈ సమస్యలపై సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### టిపిఓ అవినీతి దందా..?

చంద్రంపాలెం ప్రధాన రహదాలు పై దర్జాగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.రాత్రికిరాత్రే దర్జాగా టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో కట్టేసుకుంటున్న కళ్ళుమూసుకోని వదిలేశారు.జోన్ - 2 పరిధిలోని 5, 6 వార్డులలో అక్రమ నిర్మాణాల విచ్చలవిడితనం పెరిగింది.ఎక్కడికక్కడ అవినీతి పెరిగిపోవడంతో ఇక్కడ అక్రమాలకు కొదవ లేకుండా పోయింది.అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుక వీరికి కూడా వాటాలు వెళ్తున్నాయనే అంటున్నారు. ముఖ్యంగా దీంతో అధికారుల తీరు పై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యంగా టిపిఓ అవినీతి ఆరోపణలు వస్తున్నాయి.నిర్మాణదారులే స్వయంగా టిపిఓ పేరును వెల్లడిస్తున్నట్లు తెలుస్తుంది!!. ఎవరి మాట వినకుండా, ఏ అధికారి చెప్పినా పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ నియంతలా ప్రవర్తిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు.ఏసీపీ తో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నట్లు చెబుతున్నారు.! అతని అవినీతిపై ప్రశ్నించే వారి పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అంటున్నారు.అక్రమ నిర్మాణాదారుల పై, అలాగే వీరికి సహకరిస్తున్న సదరు అధికారుల పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




### నేతల, అధికారుల అండ దండలు...

అక్రమంగా కమర్షియల్ కాంప్లెక్స్ భవన నిర్మాణం చేపడుతున్న సదరు వ్యక్తికి అధికార పార్టీ నేతలు అలాగే పలువురు జివిఎంసి అధికారులు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరెన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కారణం రాజకీయ నేతలు, అధికారులే అని తెలుస్తుంది.వీరి అండదండలు పుష్కలంగా ఉండడంతోనే నేషనల్ హైవే అథారిటీ స్థలంను కబ్జా చేసి మరీ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.మధురవాడ ప్రాంతం లో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల భూ కబ్జాలు నేడు సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మధురవాడ ప్రాంతంలో భూ కబ్జాలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యాయన్నది వాస్తవం అని పలువురు పేర్కొంటున్నారు.క్రికెట్ స్టేడియం ఎదురుగా ఎటువంటి అనుమతులు లేవని ఇటీవలే అక్రమ నిర్మాణాన్ని తొలిగించారు..మళ్లీ అధికారులతో బేరసారాలు కుదరడంతో యధావిధిగా అక్రమ నిర్మాణదారులు పనులు మొదలు పెట్టేసారు.. మధురవాడ జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో జీవీఎంసీ కమిషనర్,ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.




## బదిలీ అయిన డిప్యూటీ ఎంపీడీవోకు ఘన సన్మానం



**పరవాడ, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పదోన్నతి పై బదిలీ అయిన డిప్యూటీ ఎంపీడీవో కే ధర్మారావును మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. మంగళవారం కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇప్పటివరకు ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో పనిచేస్తున్న కే ధర్మారావు ముంచింగిపుట్టు ఎంపీడీవో గా బదిలీ కావడంతో విధుల నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా తమకు అన్ని విధాలుగా ఉద్యోగ విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన డిప్యూటీ ఎంపీడీవో ధర్మారావును మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అభినందిస్తూ ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మురళి ధర్ పట్నాయక్, అచ్యుతరావు, నాగభూషణ రావు,భారతి, తను శ్రీ, అనిల్ , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజధానితో కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న కలెక్టర్ మరియు ఎస్పీ



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి అధ్యక్షత రెండో రోజు మంగళవారం జరిగిన నాలుగవ కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.

### ఏటికొప్పాక బొమ్మల తయారీకి

# అంకుడు కర్ర పెంపకంపై మాట్లాడిన కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహించిన రెండవ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ, ఐటీ, ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఏటికొప్పాక లక్క బొమ్మల తయారీ అవసరమైన అంకుడు కర్ర సరఫరాకు అటవీ శాఖ ద్వారా విత్తనాలు సేకరించి జిరాయతీ మరియు ఉమ్మడి భూములలో అంకుడు కర్ర పెంపకం నకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధుల ద్వారా కొత్తగా ఎస్.డబ్ల్యూ.పీ.సీ. (చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం) షెడ్ల నిర్మాణానికి ప్రస్తుతం అనుమతి లేదని, అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ హస్తకళలను ప్రోత్సహించాలని, చేతి వృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. లక్క బొమ్మలు తయారీకి అవసరమైన అంకుడు కర్ర, వెదురు ఉత్పత్తుల తయారీకి అవసరమైన వెదురు అటవీ శాఖ ద్వారా నిరంతర సరఫరాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## విద్యుత్ కంచె ఏర్పాటు చేసిన రైతులపై క్రిమినల్ కేసులు

**: ఏ ఈ శ్రీనివాసరావు**



**రావికమతం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** అడవి పందులు నుంచి రక్షణ కోసం విద్యుత్ కంచె అమర్చిన రైతులపై క్రిమినల్ కేసులు పెడతామని మండల ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో వివిధ రకాల పంటల ను అడవి పందుల నుంచి రక్షించుకోవడం కోసం రైతులు విద్యుత్ కంచే ఏర్పాటు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనివలన జంతువులతో పాటు మనుషులు కూడ మృతి చెందే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఈ కంచె వలన రాత్రి సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పునరుద్ధరణకు ఎక్కువ సమయం పడుతుందన్నారు. పంట పొలాల్లో అమర్చిన విద్యుత్ కంచె కనుగొనుటకు , తొలగించేందుకు తమ సిబ్బంది వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. గుడివాడ, మట్టవానిపాలెం, జి.భీడిపల్లి, అప్పలమ్మపాలెం, కానడా తదితర గ్రామాల రైతులు ఎక్కువగా విద్యుత్ కంచే లు అమర్చుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటి పై తమ శాఖ ప్రత్యేకంగా నిఘా వేస్తున్నామన్నారు. విద్యుత్ కంచె ఏర్పాటు చేసిన వారిని అదుపులోకి తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

## "అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం"



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** కొండకర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓజోన్ పరిరక్షణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఏసీలు, రిఫ్రిజరేటర్లు విపరీతంగా వినియోగిం చడం, పారిశ్రామిక కాలుష్యం, రసాయన ఎరువుల వాడకం వల్ల వెలువడే క్లోరోఫ్లోరికార్బన్స్, కార్బన్ టెట్రాక్లోరైడ్, హాలోన్స్ ఓజోన్ ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తెలియజేసారు. ఓజోన్ దెబ్బతినడం వల్ల మానవులు, జంతువులు యు వి కిరణాల బారీన పడి కేన్సర్ వ్యాధికి గురవుతారు కావున చెట్లను నాటి కాలుష్యాన్ని నివారించాలని పిలుపునిచ్చారు. మాట్రియల్ ప్రోటోకాల్ ను అన్ని దేశాలు ఖచ్చితంగా అమలుచేసి పారిశ్రామిక కాలుష్యాన్ని తగ్గించాలని కోరడమైనది. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను ఎకో క్లబ్ విద్యారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 17 నుంచి మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్ (ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ సేవా కార్యక్రమము నిర్వహిస్తుందని దేవరాపల్లి, వేచలం పీహెచ్సీల వైద్యులు డాక్టర్ ఈ. పూజ్యమేఘన, డాక్టర్ రమేష్ బాబు, అన్నారు. మంగళవారం ఈ విషయమై స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యం తో ప్రణాళికలు సిద్ధం చేయడమైనదన్నారు.

మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడం. మొదలగు అంశాలపై స్త్రీలలో అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. అలాగే ఈ వైద్య శిబిరాలలో ఆయుర్వేదిక్ వైద్య అధికారిణి గ్రీష్మ ఆయుర్వేదిక్ మందులు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం దేవరాపల్లి పి.హెచ్.సి పరిధిలో పీహెచ్సీ లోనే ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేచలం పీహెచ్సీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీల రెండవ వైద్యురాలు వనజ, శకుంతల, రెండు పీహెచ్సీల వైద్య బృందాలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స : ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందించేందుకు వైద్యాధికారులు సిద్ధంగా ఉన్నారని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే కొణతాల చొరవ తో గతంలో ఆగస్టు నెల మొదట విడతగా మాటూరు, మాకవరం, మామిడిపాలెం, ఊడేరు, సంపత్ పురం, వేట జంగాల పాలెం, చింతనిప్పుల అగ్రహారం, సుందరయ్య పేట మూడు గ్రామాలు, కుంచంగి రోంగలి వానిపాలెం గ్రామాలు మూడు రోజులు ఉచిత కిడ్నీ సంబంధ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేసి 11 గ్రామాలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.మూడు రోజులుగా క్యాంప్ జరిగిన ప్రభుత్వ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో అవసరమైన వారికి 2670 శాంపిల్స్ కలెక్ట్ చేశారు.11 గ్రామాలు స్క్రీనింగ్ పరీక్షలు పూర్తయిన తర్వాత, అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఇచ్చిన మాట ప్రకారం రెండో విడతగా అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో నెఫ్రాలజీ వైద్యులు తో ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేసి కిడ్నీ సంబంధిత మెడికల్ స్క్రీనింగ్ పరీక్షలు కేంద్రం నిర్వహించి 45 మంది కిడ్నీ వ్యాధి కి గురైన వారిని గుర్తించారు. దీంతో వారికి ఎమ్మెల్యే రామకృష్ణ సూచనలుతో నెఫ్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ పర్యవేక్షణలో కిడ్నీ వ్యాధిగ్రస్తులుగా గుర్తింపబడిన 45 మందికి మళ్లీ పరీక్షలు నిర్వహించి చికిత్స ఆధారిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎన్ హెచ్ ఓ హైమావతి, ఆస్పత్రి సూపరిన్టెంట్ కృష్ణారావు, జిల్లా అధికారక డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, సిబ్బంది అదేవిధంగా ఎన్టీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు,కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఆందరి సమన్వయంతో పైడితల్లి అమ్మవారి జాతర



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 16: మేజర్ న్యూస్ :** అందరి సమన్వయంతో ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. ఆమె అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. అజెండాలో పొందుపరిచిన 21 అంశాలకు ఆమోదం తెలిపారు. అలాగే అనుబంధంగా చేర్చిన మూడు అంశాలను కూడా సభ్యులు ఆమోదించారు. పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవానికి నగరపాలక సంస్థ ద్వారా 60 లక్షల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి భక్తులకు, నగరవాసులకు వివిధ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మంచినీటి పంపిణీ, వీధిదీపాల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించామన్నారు. అందరి సహకారంతో పైడితల్లమ్మ జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య, ఫ్లోర్ లీడర్ ఎస్వివి రాజేష్, సభ్యులు అల్లు చాణక్య, జీవీ రంగారావు, సుంకరి నారాయణస్వామి, రేగాన రూపాదేవి, సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెల్లివలసలో యూరియా కోసం సిగపట్లు

- ఉదయం 5 నుంచి పంచాయతీ కార్యాలయం వద్ద పడిగాపులు
- భారీగా తరలివచ్చిన మహిళలు, రైతుల కేకలు అరుపులు
- పోలీసులు అదుపు చేయడంతో ఊపిరి పీల్చుకున్న అధికార సిబ్బంది



**పూసపాటిరేగ, సెప్టెంబరు 16, మేజర్ న్యూస్ :** యూరియా కోసం రైతుల కష్టాలు తప్పడం లేదు. వరి నాట్లు ముమ్మరంగా సాగిన తరుణంలో వరి నాట్లు పెరుగుదల కోసం యూరియా సకాలంలో అందకపోతే వరి నాట్లు కుషించకపోవడమే కాకుండా దిగుబడులు తగ్గిపోతాయి అన్న ఆందోళనతో రైతులు యూరియా కోసం పడుగాపులు కాస్తనే ఉన్నారు. అందులో భాగంగా రెల్లివలస పరిసర ప్రాంతాలకు యూరియా రావడంతో ప్రతి రైతు ఒక్క బస్తానైనా తీసుకువెళ్దాం అన్నా దృఢ నిశ్చయంతో మంగళవారం వేకువజాము నుంచే స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద బారులు తీరారు. రైతులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు కూడా యూరియా కోసం నిరీక్షించాల్సి వచ్చింది. పరిసర ప్రాంత గ్రామాలైన గొల్లపేట, గడ్డవానియాతపేట, కొండ గుడ్డి, చల్లబాని తోట గ్రామాలకు చెందినవారు అధిక సంఖ్యలో చేరుకొని పంచాయితీ కార్యాలయం వద్ద బారులు తీరడంతో చివరకు తోపులాటలు, కేకలు అరుపులతో కార్యాలయం దద్దరిల్లిపోయింది. వ్యవసాయ శాఖ సిబ్బందికి కార్యాలయంలోకి ప్రవేశించేందుకు కూడా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. రైతుల తోపులాటలు శృతిమించడంతో ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని రైతులను అదుపు చేయడంతో వ్యవసాయ శాఖ అధికారి సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.



## ఈ-ఆడిట్ ప్రక్రియలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానం

### – 85 శాతం ప్రగతి సాధించి రాష్ట్రంలో ముందంజ



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల(ఫ్యాక్స్)లో ఈ-ఆడిట్ ప్రక్రియలో రాష్ట్రంలోనే విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ జరిగిన తర్వాత ఈ-ఫ్యాక్స్ గా మార్పు చెందిన తర్వాత ఈ- ఆడిట్ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా 2024-2025 సంవత్సరం ఈ- ఆడిట్ నిర్వహణలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో 65 సహకార సంఘాలు ఉండగా 55 సంఘాల్లో ఈ-ఆడిట్ ప్రక్రియ పూర్తి చేసుకుని 85 శాతం ప్రగతి సాధించి రాష్ట్రంలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా ప్రకాశం జిల్లా ఆఖరి స్థానంలో ఉంది. డీసీఓ పిల్లి రమేష్, డీసీఏఓ బంటు సన్యాసి నాయుడు, డీసీసీబీ సీఈఓ చిప్పాడ ఉమామహేశ్వరరావు నేతృత్వంలో మాస్టర్ ట్రైనీస్ డీసీసీబీ డీజీఎం బిఎస్ఎస్ ప్రసాద్ , సహకారశాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ శీల రామకృష్ణ, ఆప్కాబ్ డిపిడిఎం హేమలత నేతృత్వంలో సహకార శాఖ ఆడిటర్లు ద్వారా ఈ-ఆడిట్ ప్రక్రియ వేగంగా చేశారు. ఇప్పటికే సహకార సంఘాల్లో కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఆ సంఘాలు ఈ ఫ్యాక్స్ గా మార్పు చెందాయి. దీంతో గ్రామస్థాయిలో సహకార సంఘాల సభ్యులకు దాపరికం లేని సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ఫ్యాక్స్ లో ఈ-ఆడిట్ నిర్వహించి పారదర్శకమైన సేవలకు శ్రీకారం చుట్టింది.

## ఘనంగా పైడితల్లి అమ్మవారి చండీహోమం





**విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబరు 16: మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి చండీహోమం మంగళవారం వనంగుడి వద్ద ఘనంగా జరిగింది. మూడవ మంగళవారాన్ని పురస్కరించు కొని ఈ హోమాన్ని నిర్వహించారు. ప్రతీ మూడవ మంగళవారం చండీ హోమాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఆలయ ఈఓ కె.శిరీష పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వేద పండితులు హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తోపులాట.. బారులుతీరిన వైనం



**రామభద్రపురం, సెప్టెంబరు 16 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో మంగళవారం యూరియా కోసం రైతులు బారులుతీరి ఉన్నారు. గ్రోమోర్ షాపు వద్ద యూరియా కోసం రైతులు తోపులాడుకున్నారు. భారీ ఎత్తున రైతులు రావడంతో హైవేపై ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. గ్రోమోర్ షాపు మేడపైకి కూడా రైతులు ఎక్కి యూరియా కోసం వాగ్వాదం చేశారు. గత కొన్ని రోజులుగా యూరియా సరఫరా కాకపోవడంతో మండలంలో అన్ని గ్రామాల రైతులు గ్రోమోర్ షాపునకు తరలిరావడంతో ఈ పరిస్థితి నెలకొంది. సంఘటనా స్థలాన్ని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు, వ్యవసాయశాఖ ఏడీ మధుసూదనరావులు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులను నియమించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా కొరత నివారించాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## సూర్య "ఎఫెక్ట్' "మా బస్ స్టాప్ ఎక్కడ?" కథనానికి స్పందించిన అధికారులు



**దత్తి రాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురం జాతీయ రహదారి వద్ద ప్లైఓవర్ పై నుండి వాహనాలు రాకపోకలు చేపట్టడంతో బస్టాప్ కోసం అవస్థల పడుతున్న నేపథ్యంలో ఇటీవల మా బస్టాప్ ఎక్కడ" కదనానికి అధికారుల స్పందించారు. . మంగళవారం విజయనగరం, సాలూరు డిపోలుకు చెందిన ఆర్టీసీ అధికారులు బస్టాప్ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్లై ఓవర్ మీదకు వెళ్లేందుకు మెట్లు నిర్మాణ పనుల ప్రారంభించారు.

## జాబితాలో అవకాశం.. రారాజుకు ఇచ్చిన గౌరవం

### – నామినేటెడ్ పదవుల జాబితాలో నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగు తేజం

### – రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు




**భోగాపురం, సెప్టెంబర్ 16 : మేజర్ న్యూస్ :** రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ సమర్థవంత మైన నాయకత్వాన్ని ప్రజలకు అందివ్వడంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజుది ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. నెల్లిమర్ల నియోజకవర్గం లో నేడు కూటమి ప్రభుత్వం తిరుగులేని దిశగా వెళ్తుందనడానికి బంగార్రాజు అందించిన సేవలే మొదటిగా గుర్తొచ్చేవి. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితాలో స్థానం కల్పించినందుకు నియోజకవర్గంలో పలువురు నాయకులు బంగార్రాజును మర్యాదపూర్వకంగా కలిసేందుకు మంగళవారం ఆయన స్వగృహానికి విచ్చేశారు. రాష్ట్ర ఎడ్యుకేషన్, వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన చీకటి సుహాసిని, రాష్ట్ర నగరాల వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పిల్లా సూరిబాబు, ఏఎంసీ డైరెక్టర్లు పిన్నింటి. రామకృష్ణ, దీపిల్లి బంగారమ్మ, డెంకాడ మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గతం కంటే భిన్నంగా పంచాయితీ పనితీరు...

- త్రాగునీటి సరఫరా గందరగోళం
- పారిశుధ్య నిర్వహణ ఆందోళనకరం
- అనధికార నిర్మాణాల జోరు
- ప్రధాన రహదారిపై పెరిగిన ఆక్రమణలు..

**నరసన్నపేట, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య పనులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కంటే భిన్నంగా గ్రామపంచాయతీ కార్యవర్గ పనితీరు కనిపిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కట్టడాల విషయంలో సంపూర్ణంగా విఫలమైన గ్రామపంచాయతీ అధికారులు, కనీసం త్రాగునీటి సరఫరా నైనా ప్రతిరోజు నిర్వహిస్తారని ఆశతో ఎదురుచూసిన వారికి నిరాశ ఎదురవుతుంది. త్రాగునీటికై ప్రజలు తీవ్ర వెతలు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా పట్టణంలో ప్రాథమిక సరఫరా ఆగిపోయింది. ఏదో ఒక సాకుతో త్రాగునీటి సరఫరా లో గ్రామపంచాయతీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రజలు అంటున్నారు. పారిశుధ్య నిర్వహణలో కూడా గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారని, ఇంటింటా చెత్త సేకరణలో సంపూర్ణంగా గ్రామపంచాయతీ విఫలమైందని, ప్రతి రోజూ చెత్త సేకరణ గగనంగా మారిందని, వారంలో మూడు నాలుగు రోజులు మాత్రమే ఒక్కొక్క ప్రాంతంలో చెత్త సేకరణ జరుగుతుందని ప్రజలు అంటున్నారు. పేరుకే మేజర్ పంచాయతీ గానీ సేవలు అంతంత మాత్రమేనని, పారిశుధ్య నిర్వహణ మాత్రం గాలికి వదిలేసారని, గతంలో సమస్య వచ్చిన వెంటనే స్పందించే వారిని, ఇప్పుడు పూర్తిగా పట్టించుకోవడం మానేశారని, పంచాయతీ పాలకవర్గం గానీ, అధికారులు గానీ సమస్యలపై దృష్టి సారించడం లేదని ప్రజలు వాపోతున్నారు. అక్రమ కట్టడాల విషయానికొస్తే గతం కంటే భిన్నంగా కొనసాగుతున్నాయని, అనధికార నిర్మాణాలు పెద్ద ఎత్తున బహిరంగంగానే జరుగుతూ ఉన్నా రాజకీయ ఒత్తిళ్లు, అనధికారిక వసూళ్లతో కొనసాగిస్తున్నారనే అపవాదు అధికారులు మూటగట్టుకుంటున్నారు. అనధికార నిర్మాణాలపై దాడులు చేసి, పనిముట్లను



సేకరించి తిరిగి అందజేసే కార్యక్రమాలు కూడా గ్రామపంచాయతీ చేస్తుందని, అటువంటి నిర్మాణాలపై ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గృహ నిర్మాణాలకు అనుమతుల తీసుకొని వ్యాపార కార్యక్రమాలకు వినియోగిస్తున్న వారిపై కూడా పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రధాన రహదారి వెంబడి రోడ్ ఆక్రమణలపై గ్రామపంచాయతీ అధికారులు చేతులెత్తేశారు.. అనధికార వసూళ్లకు పాల్పడి అనుమతులు మంజూరు చేస్తున్నారనే అపవాదు కూడా గ్రామపంచాయతీ సిబ్బంది అధికారుల ఖాతాలోకి వెళ్లిపోయింది. రోడ్ల ఆక్రమణలు ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిపోయాయి..




# వార్డుల్లో మౌలిక వసతుల కలపనకు కృషి

–ఎమ్మెల్యే కూన రవికుమార్, గొండు శంకర్



**ఆమదాలవలస, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రజల అవసరాలను బట్టి ఎంతటి సమస్య అయినా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో రావి కంటి పేట, సనపలవానిపేట గ్రామాల్లో వివిధ వార్డుల్లో మౌలిక వసతుల కోసం మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తపురాలు మిగిలిన మూడు వార్డుల అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.రహదారుల నిర్మాణాలతోనే పట్టణ అభివృద్ధి సాధ్యపడు తుందని తెలిపారు. వార్డుల అభివృద్ధికి ప్రజల సహకరించాలని తెలిపారు. అనంతరం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి బాటలు పడుతుందన్నారు. ఈ వార్డులు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో రెవిన్యూ సమస్యలను ప్రజా దర్బార్ ద్వారా పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్, టీడీపీ నాయకులు ఎం రమేష్, తమ్మినేని విద్యాసాగర్, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపద రావు మురళీధర్ రావు, మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, రెడ్డి గౌరీ, కింజరాపు సుప్రియ, బోయిన సునీత, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి


- ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజినీరింగ్, మున్సిపల్, రెవెన్యూ విభాగం అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో ఎటువంటి అలసత్వం వహించవద్దని సూచించారు. శానిటేషన్ విషయంలో ఎక్కడా రాజీలేకుండా పనులు చేయాలని చెప్పారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా రోగాల ప్రబలే అవకాశం ఉందని కాలువల్లో మురుగు లేకుండా చూసి బ్లీచింగ్ చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందుతున్నాయో లేదో చూడాలన్నారు. ప్రజల సమస్యలపై సకాలంలో స్పందించాలని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తు న్న సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటిలో అర్హులందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వారికి అ న్యాయం జరగకుండా బాధ్యత వహించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు సమాచారం అందించడంతో పాటు సేవలందించేలా అందుబా టులో ఉండాలన్నారు. నగర పాలకసంస్థకు వచ్చే ఆదాయంపై కూడా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి

- ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు సకాలంలో అర్హులందరికీ చేరేలా చూడాలని, వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల సమస్యలకు తక్షణం స్పందించాలని, సచివాలయాలకు వచ్చే వారికి సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 17 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్ట్

## : కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ వెల్లడి

**పలాస, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా సుమారు 17 కిలోల గంజాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని కాశీబుగ్గ సి.ఐ. పి.సూర్యనారాయణ తెలిపారు. మంగళారం పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాయఘుడ జిల్లా జగిడిపదార్ గ్రామానికి చెందిన హేమంత సబర్,కిసబ్ సబర్ లు కర్ణాటక రాష్ట్రంలోని ఒక వ్యక్తికి గంజాని అందించేందకు



ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు సుమారు 17 కిలోల గంజాయిని మూడు ప్యాకెట్లులో పలాస రైల్వే స్టేషన్ నుంచి3 రైలులో తరలించేందుకు రైల్వే స్టేషన్ కు వెళుతుండగా ఇద్దరు నిందితులను పట్టుకొని వారిని అరెస్టు చేశామని సిఐ సూర్యనారాయణ తెలిపారు.

# అధ్యయన యాత్రకు జీవీఎంసీ కార్పొరేటర్లు : జీవీఎంసీ కార్యదర్శి బి.వి. రమణ

**విశాఖపట్నం, సెప్టెంబరు16, మేజర్ న్యూస్ :**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, పలువురు అధికారులు అధ్యయన యాత్రకు మంగళవారం విశాఖ నుండి బయలుదేరి వెళ్లడం జరిగిందని జీవీఎంసీ కార్యదర్శి బి.వి. రమణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తో పాటు 82 మంది కార్పొరేటర్లు, పలువురు అధికారులు మంగళవారం విశాఖ విమానాశ్రయం నుండి అధ్యయన యాత్రకు బయలుదేరారని, వీరిలో 43 మంది మహిళా కార్పొరేటర్లు అధ్యయన యాత్రలో వున్నారన్నారు. కార్పొరేటర్ల బృందం సెప్టెంబర్ 16వ తేదిన విశాఖపట్నం లో బయలు దేరి 24వ తేదీ వరకు జైపూర్, జోధపూర్, జై సల్మార్, ఢిల్లీ ప్రాంతాలలోని మున్సిపల్ కార్పొరేషన్ లు అక్కడ ప్రాజెక్టులను అధ్యయనం చేసిన అనంతరం నగరానికి రావడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. ఈ అధ్యయన యాత్రలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాసుపల్లి కనక సాయి కళ్యాణ్, రెవెన్యూ ఆఫీసర్ టి.నాగేంద్ర కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ వి. నారాయణరావు, సహాయక ఇంజనీరు జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాతుకు పోయిన ...అవినీతి దొర...



**• అధికారి దొర కరుణతో భవంతి పూర్తయింది**
**• ఏళ్ల తరబడి తిష్ట... చేతివాటమే ప్రధానం**
**• ప్రభుత్వం ఏదైనా రూరల్ తహాశీల్దార్ ఆఫీసు అడ్డా**
**•దొర పనిచేసిన గ్రామాల్లో వందలకొద్దీ అక్రమ కట్టడాలు • దొరను కాచి కాపాడుతున్న ఎమ్మెల్యే**

**విశాఖ సిటీ, సెప్టెంబరు16, మేజర్ న్యూస్ :** దొర... దొరా... ఎక్కడ విన్నా ఈ మాటే అతగాడు ప్రజలకు అత్యంత భక్తి శ్రద్ధలతో సేవలు అందించినందుకు ప్రజలు స్మరించడం లేదు. పాపాల భైరవుడు, వందలకొద్దీ అక్రమ కట్టడాలకు సహకరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రజల రక్త మాంసాలను పీక్కు తిన్నాడు అని అయాయా గ్రామాల ప్రజలు రోదిస్తున్నారు. తను విధులు నిర్వహించిన, నిర్వర్తిస్తున్న యే గుమ్మం తట్టిన దొర చిట్టా వెలుగు చూస్తుంది. విశాఖపట్నం రూరల్ మండలం ధారపాలెం విఆర్వో గా విధులు నిర్వర్తిస్తున్న సత్యం దొర పని తీరుపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇతను గతంలో పని చేసిన గోపాలపట్నం, వెంకటాపురం ప్రాంతాల్లో దండిగా అవినీతి అరోపణలు వినిపించాయి. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ధారపాలెంలో కూడా అక్రమ కట్టడాలను దండిగా ప్రోత్సహిస్తూ రెండు జేబులు నింపుకున్నట్లు గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. ధారపాలెం సర్వే నంబర్ 18, 19లలో ఉన్న గెడ్డపోరం స్థలంలో బహుళ అంతస్థుల భవనం నిర్మాణం కొనసాగుతుంది. స్థానిక ప్రజలు పిర్యాదులు చేసినా ఉలుకు పలుకు లేదని వాపోతున్నారు.

**ఏండ్ల తరబడి దొర తిష్ట:**

రూరల్ మండలం తహాశీల్దార్లుగా ఆనేక మంది వచ్చి వెళ్ళారు. అయినా నా అడ్డా ఇదే అంటూ ఈ మండలంలోనే తిష్ట వేసుకుని ఉన్నాడు. విఆర్వో సత్యం దొర జీవితం రూరల్ లో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా అత్యధికంగా ఐదు యేండ్లు తరువాత స్థానచలనం కావలసిందే అటువంటిది దొర ప్రత్యేకత 15ఏళ్లుగా ఇక్కడే తిష్ట వేసుకుని ఉండటం. లంచాలు దండిగా వస్తున్నందున కదలడానికి మనస్సు అంగీకరించడం లేదని ఆరోపనలున్నాయి. అవినీతి అరోపణలు వెల్లువెత్తుతున్న దొరపై స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు యెందుకు సానుభూతి చూపిస్తున్నారంటూ ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు. ఇప్పటివరకు విఆర్వో దొర చూసిన ఫైల్స్ పై ఎసిబి అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ధారపాలేం గ్రామం సర్వే నంబర్ 18,19 గెడ్డ స్థలంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్థుల భవనం పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహింస్తున్న విఆర్వో దొర పై విచారణ చేపట్టాలని కోరారు.

# ప్రభుత్వ సేవలకు రేటింగ్స్

**• కలెక్టర్ల నుంచి సెక్రటరీలు రిపోర్టులు కోరవద్దు • క్షేత్రస్థాయి సమాచారాన్ని ఆర్టీజీఎస్ నుంచి తీసుకోవాలి • యువ ఐఏఎస్‌ల సేవల్ని వాడుకుంటాం •టెక్నాలజీపై మంత్రులు, కలెక్టర్లకు, అధికారులకు శిక్షణ • నవంబర్ నుంచి అందుబాటులోకి ఆర్టీజీఎస్ జిల్లా కేంద్రాలు • రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు • క్వాంటం భవనాల డిజైన్లపై కలెక్టర్ల అభిప్రాయం కోరిన సీఎం**

**విశాఖ సిటీ, సెప్టెంబరు 16, మేజర్ న్యూస్:** వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ఇకపై రేటింగ్స్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై అమరావతి సచివాలయంలో మంగళ వారం రెండవ రోజు సీఎం సమీక్షించారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మరింతగా మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. గతంతో పోల్చుకుంటే కొన్ని శాఖల పనితీరు మెరుగు అయినా... రెవెన్యూ లాంటి శాఖల పనితీరు మరింత బాగుపడాల్సి ఉంది. ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదు. ఈ పరిస్థితుల్లో అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తాం. సీనియర్ అధికారులు కూడా తమ పని విధానం మార్చుకోవాలని సూచించారు. ఇకపై తమ తమ శాఖలకు సంబంధించిన క్షేత్ర స్థాయి సమాచారం కోసం పదే పదే కలెక్టర్లను నివేదికలు అడిగే పరిస్థితి రాకూడదు. ఆర్టీజీఎస్ నుంచి అవసరమైన మేరకు నివేదికలు తీసుకోవాలి. దానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయించాలి. ఉన్నతాధికారులు కలెక్టర్లను రిపోర్టులు కోరుతూ ఉండడం వల్ల పనులు ముందుకు కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని,ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఫైళ్లన్ని ఆన్ లైన్ చేయాల్సిందే**

"రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందే. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తీసుకువస్తాం. నెక్ట్స్ జెనరేషన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలి. ఆర్టీజీఎస్ ద్వారా అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోంది. నవంబరు నెలలోగా డేటా లేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి ఏయే జిల్లాలు ఎక్కడెక్కడ తమ పనితీరు మెరుగుపరుచుకోవాలో కూడా రియల్ టైమ్ లో చెప్పేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. లాస్ట్ మైల్ వరకూ ప్రయోజనాలు అందేలా టెక్నాలజీ వినియోగించాలి. వచ్చే రెండేళ్లలో ఈ ఫలితాలను కూడా అందుకోవచ్చు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు నవంబర్ నాటికి సిద్ధం అవుతాయి. టెక్నాలజీ వినియోగంపై అక్టోబరు నెలలో మంత్రులు, అధికారులు, కలెక్టర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తాం." అని సీఎం వెల్లడించారు.

**టెక్నాలజీ ఎకో సిస్టం**

"ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కానీ, ఇతర అత్యవసర సమయాల్లో ప్రజలను అలెర్ట్ చేసేలా అలెర్ట్ బ్రాడ్ కాస్ట్ సిస్టం ఏర్పాటు చేయాలి. దీన్ని వివిధ ప్రాంతాల్లో చేపట్టాలి. అలాగే సీసీ టీవీ ఫుటేజీలను అనాలసిస్ చేసే పరిస్థితి తీసుకురావావి. బ్యాండ్ విడ్త్ లేని సమయం నుంచి అత్యధిక బ్యాండ్ విడ్త్ తో పనిచేసే సమయం వచ్చింది. చురుగ్గా ఉండే యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటాం. ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించాం. టెక్నాలజీ రంగంతోపాటు ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా యువ ఐఏఎస్సులకు బాధ్యత అప్పజెప్పాం. ఇటీవల కాలంలో నేను చాలా మంది ఐఏఎస్సులతో మాట్లాడాను. కొందరు యువ ఐఏఎస్సుల్లో చాలా ఆలోచనలు ఉన్నాయి. చాలా వినూత్నంగా ఆలోచిస్తున్నారు. అలాంటి వాళ్లను పికప్ చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు.

**క్వాంటం భవనాల డిజైన్లు**

కలెక్టర్ల కాన్ఫరెన్సులో క్వాంటం వ్యాలీ భవనాల డిజైన్లను ప్రదర్శించారు. ఆ భవనాలపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎం కోరారు. భవిష్యత్తులో 3 వేల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటుకు వీలుగా కార్యాలయ స్థలం అందుబాటులోకి రానున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. 80 వేలమంది పని చేసేలా క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

## వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన గణబాబు



**గోపాలపట్నం, సెప్టెంబరు16, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్ గణబాబు ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్‌చైర్లు పంపిణీ కార్యక్రమం గోపాలపట్నం ఎమ్మెల్యే కార్యాలయం ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడింది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ హెచ్పిసిఎల్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో డిజేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి పర్యవేక్షణలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు వీల్‌చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి.సి.ఎల్ కిరణ్ హెచ్ఆర్, డీజీఎం, కాళీ పిఆర్వో,కె.కవిత,ఏడి,అంగ దుర్గప్రశాంతి స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్,వార్డ్ అధ్యక్షులు, క్లస్టర్లు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయులైన ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూవికలాంగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడు ప్రభుత్వ సహాయాన్ని పొందేలా కృషి చేస్తామని తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు : ఏసీపీ తిరుపతిరావు

**అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకున్న జోన్5 టౌన్ ప్లానింగ్ అధికారులు**

సూర్య ఎఫెక్ట్



**మురళినగర్, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** 51 వార్డు రాజీవ్ నగర్లో శ్రీ శాంతి నికేతన్ పాఠశాల పై నిర్మించిన అక్రమ నిర్మాణమ పై సూర్య కథనానికి స్పందిస్తూ మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని నిర్మాణదారునికి నోటీసులు అందించి ఉన్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా తిరిగి మరల నిర్మాణం కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఏసీపీ తిరుపతిరావు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో టిపివో ప్రవీణ్ టిపిబివో పవన్ కుమార్ సచివాలయ సిబ్బంది ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## డీసీసీబీ బ్రాంచ్‌లో రైతులకు రుణాల పంపిణీ



**ఆనందపురం సెప్టెంబర్16 మేజర్ న్యూస్ :** ఆనందపురం డీసీసీబీ బ్రాంచ్‌లో ఐదుగురు రైతులకు మొత్తం రూ.6 లక్షల రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ డి.వి.ఎస్. వర్మ, జనరల్ మేనే జర్ అన్నపూర్ణ, బ్రాంచ్ మేనేజర్ సీత నాగలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఆనందపురం, వేములవలస పిఏసిఎస్ చైర్మన్లు పాండ్రింగి అప్పలరాజు, రౌతు నాగరాజు, ఆనందపురం, వేములవలస సీఈఓలు నారా యణరావు దశావతారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందపురం పిఏసి ఎస్ చైర్మన్ పాండ్రింగి అప్పలరాజు పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహిం చారు. డీసీసీబీ సీఈఓ వర్మ శాలువా కప్పి సన్మానం చేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

# భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లకు చర్యలు చేపట్టండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం,సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** విశాఖ వేదికగా నవంబర్ 2025లో జరుగనున్న భాగస్వామ్య సదస్సుకు జీవీఎంసీ చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన భాగస్వామ్య సదస్సు జరిగే 3వ జోన్ లో ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ ప్రధాన వేదిక, ఇతర పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 2025 నవంబర్ లో విశాఖ వేదికగా జరుగనున్న భాగస్వామ్య సదస్సుకు ఎంతోమంది అతిథులు వస్తారని అందుకు విశాఖ నగరం సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి హైవే మీదుగా రైల్వే స్టేషన్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ వరకు అవసరమగు ఏర్పాట్లుకు తగు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, అలాగే ఆయా ప్రాంతాలలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలపై గ్రీన్ మ్యాట్ లు కప్పేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకరరావును ఆదేశించారు. నగర సుందరీ కరణలో భాగంగా సెంటర్ మీడియన్ లలో పచ్చదనం, చెట్లు ట్రిమ్మింగ్ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ రోడ్ పక్కన ఫుట్ పాత్ లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఆ ప్రాంతాలలో పచ్చదనాన్ని అభివృద్ధి పరచాలని డిడిహెచ్ ఎమ్.దామోదరరావు ను ఆదేశించారు. ఇంజనీరింగ్ పనుల్లో భాగంగా 26 స్ట్రెచ్ ప్రాంతాలలో దృష్టి సారించి ఫుట్ పాత్ లు, రోడ్లు, పెయింటింగ్, లైటింగ్ మొదలైనవి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజును ఆదేశించారు. భాగస్వామ్య సదస్సు జరిగే వరకూ అధికారులతో ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ సంబంధిత విభాగాలతో సమన్వయ పనులపై దృష్టి సారించాలని జీవీఎంసీ అదనపు కమీషనర్ ఎస్.ఎస్.వర్మను ఆదేశించారు. జీవీఎంసీ సదస్సు కొరకు నిర్వహించే పనుల్లో ఏపీ యుఐఎంఎల్ ప్రతినిధి చేతన్ ను భాగస్వామ్యం చేయాలని ప్రధాన ఇంజినీరుకు సూచించారు. సదస్సు నిర్వహణలో ఇతర శాఖల సహకారం అవసరమైనచో అందుకు తగిన ప్రతిపాదనలు నివేదిక రూపంలో పంపాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. భాగస్వామ్య సదస్సు నిర్వహణ పూర్తయ్యే వరకు జోనల్ కమిషనర్లు పర్యవేక్షణ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదస్సు ముగిసే వరకు పారిశుధ్య నిర్వహణలో ఇప్పటి నుండే పారిశుధ్య నిర్వహణ కొరకు పిన్ పాయింట్ వారీగా కార్మికులను సర్దుబాటు, తదితర అంశాలపై ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ను కమిషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, ఎమ్.మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు గంగాధర్, సుధాకర్, ఏసిపి మధుసూదన్ రావు, ఉపకార్య నిర్వహణ ఇంజనీరు (ఎలక్ట్రికల్) అన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపోర్ట్‌లో నెదర్లాండ్స్ రాయబారి బృందం



**విశాఖపట్నం,సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** పోర్ట్ డిప్యూటీ ఛైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, కార్యదర్శి,ఇతర ముఖ్య అధికారులతో కలిసి రాయబారి బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పోర్ట్ కార్యకలాపాలు, వ్యూహాత్మక ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలను నెదర్లాండ్స్ రాయబారి బృందానికి వివరించారు. పోర్ట్ లో ఉన్న మౌలిక సదుపాయాలు, సరుకు నిర్వహణ సామర్థ్యం, ఆధునీకరణ-యాంత్రీకరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సౌకర్యాలు, సౌర శక్తి వినియోగం, అంతర్జాతీయ క్రూయిజ్ సౌకర్యం, పారిశ్రామిక అవసరాల కోసం ఎస్‌టిపి తో నీరు పునర్వినియోగం వంటి అంశాలను రాయబారికి వివరించారు. పోర్టులో ఉన్న పెట్టుబడి అవకాశాలు మరియు విశాఖపట్నం పోర్ట్ ద్వారా దిగుమతి-ఎగుమతి కార్యక్రమాలను మరింత అభివృద్ధి చేసే మార్గాలపై చర్చలు జరిగాయి. విశాఖపట్నం పోర్ట్ సీపీపీఐలో ప్రపంచ స్థాయిలో 19వ స్థానాన్ని సాధించినందుకు, సౌర విద్యుత్ వినియోగం, హరిత-శుభ్రత కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు పోర్ట్ మేనేజ్‌మెంట్‌ను నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్, అభినందించారు.

# జీవీఎంసీలో ఘనంగా దుర్గమ్మ వార్షిక వేడుకలు



**విశాఖపట్నం,సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కొలువైన దుర్గా అమ్మ వారి వార్షిక మహోత్సవ వేడుకలు జీవీఎంసీ ఉద్యోగులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బాణాసంచాలు, గరిడీ, వాయిద్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు, ఉద్యోగులు అమ్మవారికి ధూప దీపాలతో పాటు నైవేద్యం సమర్పించి వేడుకలలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో జీవీఎంసీ ఆలయ కమిటీ సభ్యులైన ఓమ్మి సురేష్, జగన్, రాజేష్, ప్రకాష్, భాస్కర్, అప్పలరాజు, వాసు, రాజ్ గణేష్, ప్రశాంతి తదితర ఇతర జీవీఎంసీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 51 వార్డులో సమస్యలను స్వయంగా పరిశీలించిన బిజెపి ఎమ్మెల్యే

**అక్కయ్యపాలెం,సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే , బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు మంగళవారం 51వ వార్డు ఏకలవ్యకాలనీని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కాలనీలో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గారు, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. కాలనీలో ఖాళీ స్థలంలో యూపీహెచ్సీ, కమ్యూనిటీ హాలు, నిర్మాణం తో పాటు సీసీ రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే, కాలనీలో ఇరువర్గాల మధ్య ఎలాంటి గొడవలు చోటు చేసుకోకుండా చూడాలని పోలీస్ శాఖను ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ అధికారులు, స్థానిక వార్డు అధ్యక్షులు లోహిత్ రావు, సనపల కీర్తి, గుడివాడ అప్పారావు, శ్రీనివాస్, పద్మజ, బంగారు రాజు,గోపాల్ రావు,గార్లతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. పెద్ద



సంఖ్యలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి తెలియజేయగా, వాటి పరిష్కారానికి వెంటనే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# యుటిఎఫ్ రణభేరి విజయవంతం చేయాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్




**ఆనందపురం సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తూ బోధేతర పనులను పూర్తిగా రద్దు చేయాలని, అలాగే ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం 11వ పిఆర్సీ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు చెల్లించి, 12వ పిఆర్సీ కమిషన్‌ను నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి టి.ఆర్. అంబేద్కర్ డిమాండ్ చేశారు. ఈ నెల 19వ తేదీ శుక్రవారం విశాఖ జిల్లాలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే రణభేరి బైక్ జాతా కార్యక్రమంను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఆనందపురం జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి రణభేరి జాతా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బి.ఎన్.వి. కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు భాస్కర్, ఎంవీఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు గొండెల రాజు, మహేష్, భాను ప్రసాద్, కోదండ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను బాధ్యతతో నిర్వహించండి

## ●శానిటేషన్ కార్యదర్శులు విధులలో అప్రమత్తంగా ఉండాలి
## ● జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం సెప్టెంబర్ 16: పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించకుండా నిర్ణీత సమయానికే ప్రజారోగ్యపు అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కావాలని, వార్డు శానిటేషన్ కార్యదర్శులు అప్రమత్తతో విధులను బాధ్యతతో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 5వ జోన్ వార్డులలో నరసింహ నగర్ రైతు బజార్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు నిర్ణీత సమయానికే విధుల్లో ఉండి పారిశుధ్య పనులను నిర్వహిస్తూ నగరంలో ఎక్కడా వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు, వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శుల హాజర్ ను (ఎఫ్ ఆర్ ఎస్) పరిశీలించారు. పారిశుధ్య కార్మికులు, క్లాప్ వాహనాలు, లోడర్లు సచివాలయం పరిధిలో ఎక్కడెక్కడ, ఏఏ సమయాల్లో విధులు నిర్వహిస్తున్నారో శానిటరీ కార్యదర్శులకు పూర్తి మ్యాప్ ద్వారా అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అందుకు సచివాలయం డిప్లాయ్ మెంట్ ప్లాను, క్లాప్ వాహనాల రూట్ మ్యాప్, ఏక్షన్ ప్లాన్ ఎప్పుడూ సిద్ధంగా ప్రతి శానిటరీ కార్యదర్శి వద్ద ఉంచుకోవాలని కమిషనరు శానిటరీ కార్యదర్శులకు ఆదేశించారు. దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉన్న పారిశుధ్య కార్మికుల వివరాల జాబితా సిద్ధం చేసి అందుకు ప్రత్యామ్నాయంగా తదుపరి చర్యలు చేపట్టాలని, అలాగే పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జోనల్



కమిషనర్లు కె.శివ ప్రసాద్, బి.రాముల ను ఆదేశించారు. నరసింహనగర్ రైతు బజార్ వద్ద జనసంచారం అధికంగా ఉన్నందున అదే స్థాయిలో పరిసరా ప్రాంతాలలో కూడా వ్యర్థాలు ఎక్కువగా వుంటాయని, ఉదయం, సాయంత్రం రెండు పూటలా వ్యర్థాలు తరలించేలా నిత్యం చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్ ను కమిషనరు ఆదేశించారు. క్లాప్ వాహనాల నిర్వాహణ గుత్తేదారునితో మాట్లాడుతూ వాహనాల రాకపోకలులో ఇబ్బందులు లేకుండా, డ్రైవర్లు సమయానికి వ్యర్థాలు సేకరించేలా అప్రమత్తతో వుండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో శానిటరీ సూపర్ వైజర్ జనార్ధన్, శానిటరీ ఇన్స్పెక్టర్ క్రాంతి, వార్డు సచివాలయం కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.




## అరుణాచలం శివాలయాన్ని దర్శించుకున్న కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** తిరుపతిలో రెండు రోజులు పాటు జరిగినటువంటి చట్టసభల మహిళ సాధికార కమిటీల జాతీయ సదస్సును ముగించుకొని ప్రభుత్వ విప్, కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీశ్వరి మంగళవారం అరుణాచలంలో ఉన్న శివాలయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘూవాల్ మరియు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, అష్టైశ్వర్యాలు కలగాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**– మహిళల పక్షపాతి మన తెలుగుదేశం ప్రభుత్వం – స్త్రీ శక్తి పథకం విజయవంతమైంది**

**– బహిరంగ సభలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**







**పార్వతీపురం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, మహిళల పక్షపాతి మన తెలుగుదేశం ప్రభుత్వమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సర్వీసు స్త్రీ శక్తి పథకం విజయవంతమైన సందర్భంగా విజయోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం నుంచి వేలాది మంది మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బంధంవారివీధిలో నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వం ఏదైతే ఉందో అదే మన కూటమి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేస్తున్నారని అన్నారు. మహిళా పక్షపాతి ప్రభుత్వం అనడానికి నిదర్శనం ఈ ఉచిత బస్సు పథకమే అన్నారు. నెలరోజుల వ్యవధిలో ఆరు కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు సదుపాయాన్ని వినియోగించుకున్నారని అన్నారు. పథకాలు అమలులో పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని అన్నారు. మీ పిల్లలకు మేము అండగా ఉంటాం అనే నినాదంతో తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి బిడ్డకు ఈ పథకం వర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుగపురుషుడని, ఆయన ప్రపంచానికే మన రాష్ట్రాన్ని పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేమని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేశారని, ఇప్పుడు ఈ పథకాలు అమలు చేయడాన్ని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. గత వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి రాష్ట్ర దోచుకుని దాచుకున్నాడని ఆరోపించారు. మహిళా సంక్షేమాన్ని పక్కన పెట్టారన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ప్రభుత్వం మన కూటమి పర్వతం అని అన్నారు. ఇందులో భాగంగానే ఆటో డ్రైవర్లకి ప్రతి ఒక్కరికి 15000 రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను, వారి అవసరాలను గాలికి వదిలేసిందని, అవన్నీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక మంచి ప్రభుత్వమని, మహిళా ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమని, ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని మీరంతా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేటీఎం గాళ్ల, వైసిపి మూకల ఫేక్ ప్రచారాలను మీరంతా నమ్మొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరూ భాగస్వామ్యంతోనే అభివృద్ధి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అందరూ భాగస్వామ్యంతోనే మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీపీ బొమ్మాళి బాను అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధికారులందరూ స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమన్వయంగా పాలన సాగించాలని కోరారు. అలాగే అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి చిన్న చిన్న సమస్యలు జఠిలం కాకుండా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎరువులు పూర్తిస్థాయిలో అందిస్తోందన్నారు. అలాగే రీ సర్వేలో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి అధికారులు సమావేశానికి గైర్హాజరువుతుండటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎ.అనిల్ కుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన అప్పలనాయుడు, జాడ శ్రీధర్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మురళీధర్, తహశీల్దారు రాధాక్రిష్ణమూర్తి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండాలి

**– ఉపాధ్యాయులను ఆదేశించిన జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



**పార్వతీపురం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** ఐటీడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, ఇంచార్జి ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని, మౌలిక వసతుల లోటు ఉండరాదని అన్నారు. పార్వతీపురం మండలం రావికోన గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించిన ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్, స్టాక్ రిజిస్టర్లు, కిచెన్ షెడ్, టాయిలెట్లు,పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, పాఠశాల ఆవరణ అంతటా పరిశుభ్ర వాతావరణం ఉండాలని సూచించారు. అపుడే విద్యార్థులు మంచి విద్యను అభ్యశించగలరని, కావున సరైన పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో సంభాషించి వారి నోట్ బుక్స్, వర్క్ బుక్స్‌లను తనిఖీ చేసి, విద్యా ప్రమాణాలు మరింత పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పార్వతీపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జేసీ తనిఖీ చేశారు. సిబ్బంది రిజిస్టర్లు, ఓపి రిజిస్టర్, లేబర్ రూమ్, ఓపి డిస్పెన్సరీ రూమ్ లను సందర్శించి, అక్కడి రోగులతో సంభాషించారు. ఆరోగ్య సేవలు అందుతున్న తీరు, రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది తీరు, ఉచిత మందులు పంపిణీపై ఆరా తీశారు. ఓపీ యాప్ వినియోగంతో పాటు పిహెచ్‌సి ప్రాంగణాన్ని ఎల్లవేళల అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని, రోగుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని వైద్యాధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అక్కడి నుంచి పెదబొండపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ధృవీకరించబడిన స్టాక్ రిజిస్టర్లు. అంగన్‌వాడీ సూపర్‌విజన్ యాప్‌లోని రికార్డులను సమీక్షించి, యాప్ వినియోగాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### మండల సర్వసభ్య సమావేశం

## నేటికి వాయిదా

**– ఎంపిడిఓ మిశ్రా**



**సీతంపేట సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ :** సీతంపేట మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. అయితే కోరం లేకపోవడం బుధవారంకి వాయిదా వేసినట్టు ఎంపిడిఒ మిశ్ర మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు సమయం 12.30 కావస్తున్నప్పటికి 15 మంది ఎంపిటిసి సభ్యులకు ఐదుగురే హాజరయ్యారు. దీంతో సర్పంచులు కళావతి, ఎంకునాయుడు, తిరుపతి రావు, సుందరమ్మ తదితరులు అసహనం వ్యక్తం చేశారు. ఎంపిపి ఆదినారాయణ, జెడ్‌పిటిసి లక్ష్మి, ఈఓపిఆర్‌డి కె.సత్యం, తహసీల్దార్ శ్రీకన్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీవిద్య, ఏ ఇ నీలిమ, వ్యవసాయ అధికారిని వాహిని, పశువర్ధకశాఖ ఏడి శ్రీనివాస్ రావు, ఎంఈఓ ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

**– మన్యం జిల్లా ఎండిఎం అసిస్టెంట్ డైరెక్టర్ రమాజ్యోతి**





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మన్యం జిల్లా మధ్యాహ్న భోజన పథకం అసిస్టెంట్ డైరెక్టర్ ఈ. రమాజ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె గుమ్మలక్ష్మీ పురం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, టెంకసింగి, గుణద ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు వంటి పెడుతున్న మధ్యన భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలకు వస్తున్న విద్యార్థులు ఆరోగ్యంగా, పౌష్టికంగా ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేస్తుందన్నారు. ఈ మేరకు మధ్యన భోజన పథకం నిర్వాహకులు రోజువారి మెలుగు ప్రకారం అమలు చేయాలని అన్నారు ఎక్కడైనా తేడాలు వస్తే సహించేది లేదని అన్నారు. ఈమె వెంట ఎంఈఓ – 1బి.చంద్రశేఖర్, ఎంఈఓ 2 భీముడు, సిఆర్పిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కన్నవారి కలలను సాకారం చేయాలి

## – ఫేర్వెల్ కార్యక్రమాల్లో విద్యార్థులకు డైరెక్టర్ శేఖర్ దిశా నిర్దేశం







**పూసపాటిరేగ, సెప్టెంబరు 16, మేజర్ న్యూస్ :** విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల కోసం ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎన్నో కలలు కంటారని ఆ కలలను సార్థకం చేయాల్సిన అవసరం విద్యార్థులపై ఉందని పూసపాటిరేగ సూర్యోదయ కళాశాల డైరెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థిని విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమం పూల బాగ్ లో మంగళవారం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి సూర్యోదయ కళాశాల డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకమైన దశ అని, ఈ సమయంలోనే విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికలకు బాటలు వేయాల్సిన అవసరం ఉందన్నారు. కన్నవారి కలలను సాకారం చేయాలంటే ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి, పట్టుదల అంకితభావంతో చదివినప్పుడే లక్ష్యాలను సాధించగలుగుతారన్న ఆశాభావాన్ని చంద్రశేఖర్ వ్యక్తం చేశారు. గత పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని, ఈ ఏడాది కూడా రెట్టింపు ఉత్సాహంతో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళిక బద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అలరించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బందీ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు కొత్త రూల్..!

## – ఆచరణలో సవాలక్ష సవాళ్లు.! – సమయం ముంచుకొస్తున్నా – కూలీలకు తెలియని కొత్త రూల్స్.!

## – కొత్త నిబంధనలు హార్టికల్చర్ పథకంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం!



**మెరకముడిదాం సెప్టెంబరు 16 మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు అక్టోబరు ఒకటి నుండి కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త రూల్ కూలీలకు గుదిబండలా తయారైంది. ఈ పథకం అమలు సమయం ముంచుకు వస్తున్నా, ఉపాధి అధికారులు కూలీల్లో ఇంత వరకూ అవగాహన కల్పించపోవడం కూలర్లో తీవ్ర గందర గోలానికి దారి తీసింది. నిన్న మొన్నటి వరకూ ఉపాధి హామీ పథకం కూలీలకు "నిత్య అన్నదాన పథకములా "ఉండేది. కూలీలకు ఉపాధిని ఇచ్చే ఈ ఉపాధి హామీ పథకంలో నిబంధనలను కఠిన తరం చేయడంతో ఉపాధి కూలీలకు రాబోయే రోజుల్లో ఉపాధి పని అందని ద్రాక్ష గానే మిగిలే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఈ పథకం మరింత కఠిన తరమై ఉపాధి కూలీలకు" కూడుకు బదులు చెమట చుక్కలు" మిగిలే అవకాశం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రోజుకో అప్డేట్ కూలీలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. కొత్త అప్డేట్స్‌తో వేసవి కాలం లో చెరువు పనిలో కూలీలకు రావాల్సిన "చెమట చుక్కలు " కూలీలకు వర్ష కాలంలోనే వచ్చేస్తున్నాయి. కొత్తగా వస్తున్న ప్రభుత్వఈకేవైసి అప్డేట్స్ ఈ ఏడాది చివరాంతం జరగ బోవు పనులుకు, రాబోయే ఏడాది ప్రథమార్థంలో జరగబోయే పనులకు కొత్త రూల్ షరతులు వర్తిస్తాయని అధికారులు చెప్పడం తో ఉపాధి కూలీలుకు నెత్తిన పిడుగు పడినట్లు అయింది. "నిత్య అన్నదాన పథకం లా" అన్ని కాలాల్లో ఉపాధి దొరికే ఈ పనులకు కొత్త నిబంధనలతో ఇకపై కూలీలు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ కొత్త రూల్ ప్రకారం ఈ కేవైసీ తో ఆధార్ అనుసంధానం చేస్తారు. అలా చేయుట వలన ఒకరి పేరున వేరొకరు పనిలో వెళ్ళుటకు యాప్ అనుమతించదు. ఇది వరలో ఒకరు జాబ్ కార్డు పేరు మీద వేరొకరు వెళ్ళినా మస్టర్ వేసుకునే సౌలభ్యం ఉండేది. కానీ అలా ఈ కొత్త విధానంలో వెళ్ళుటకు ఈకేవైసీ ఆధార్ అనుసంధానం చేయడం వల్ల ఈ యాప్ సహకరించదు. దీంతో దొంగ మస్తర్లను అరికట్టవచ్చని ప్రభుత్వ ఆలోచన .అయితే ఈ కొత్త నిబంధనలతో, హార్టికల్చర్ పనులకు తీవ్ర అవరోధం కలిగే సూచనలు కనబడుతున్నాయి. ఇప్పటి వరకూ పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న హార్టికల్చర్, పడ్ల తోటలు పథకం అమలుకు విఘాతం కలిగే సూచనలు కనబడుతున్నాయి. ఆ పథకం లో ఇంతవరకూ, కూలీలు వెళ్ళి ధనికులకు మస్టర్ వేసి డబ్బులు తీసుకొనేవారు. అటువంటి సౌకర్యంకు ఈ కొత్త యాప్ సహకరించదు. అటు పెద్ద రైతులు, పనిలోకి వెళ్ళకపోవడంతో, ఆ పనిలోకి ఇప్పుడు డమ్మీలు వెళ్లే అవకాశం లేదు. ఇకపోతే పల్లెల్లో కష్ట కాలంలో ఆదుకునే పనిగానూ, కరువు పని గానూ, మట్టిపనిగాను ఈ పథకానికి మంచి పేరే ఉంది. అంత పేరు ఉన్న ఈ పథకంపై నీలి మేఘాలు అలుముకున్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలతో అమలు చేయబోతున్న ఈ పథకం ఎంతవరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి. కొత్త నిబంధనలు ఆచరణ సమయం 15 రోజులలో ముంచుకు వస్తున్న తరుణం లో ఇంతవరకు ఉపాధి హామీ అధికారులు దీనిపై కూలీల్లో అవగాహన కల్పించకపోవడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చును.

# అభివృద్ధే మా ధ్యేయం.. కూటమే మా ధైర్యం : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**భోగాపురం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** ప్రతి పల్లె అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం మండలంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు మూడు కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా ప్రాంతాలను అనుసంధానం చేసే రహదారులు ఎంతో ముఖ్యమని, వీటితో పాటే కాలువలు కూడా అవసరమన్నారు. ఈ సందర్భంగా ముక్కాం నుండి తోటపల్లి మీదుగా కంచేరు బీటీ రోడ్డు శంకుస్థాపన, ముక్కాం రథ రోడ్ నుండి బమ్మిడిపేట మీదుగా కంచేరు రథ రోడ్కి బిటి రోడ్డు శంకుస్థాపన చేశారు. ముక్కాం రథ రోడ్ నుండి అమటాం రోడ్డు మీదుగా కవులవాడ వరకు తారు రోడ్డు శంకుస్థాపన, భోగాపురం ఎన్ హెచ్–16 నుండి చాకివలస మీదుగా ముగడపేట వరకు తారు రోడ్ శంకుస్థాపన, మహారాజపేటలో జనసైనికులు సొంత నిధులతో నిర్మించిన మురికికాలువ నిర్మాణం ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, పార్టీ సీనియర్ నాయకులు పల్లంట్ల జగదీష్, పల్ల రాంబాబు, బొల్లు త్రినాథ్, వరుపుల గిరి, పడాల శ్రీనివాసరావు, మట్ట అయ్యప్ప రెడ్డి, కర్రోతు శ్రీనివాసరావు, మాత నవీన్, లెంక సత్యనారాయణ, చెల్లుబోయిన రాము తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### కోడూరు, బొత్సవానివలసలో

# గాలి కుంటు నివారణ టీకాలు



**బాడంగి, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** మండలంలోని కోడూరు, బొత్సవానివలస గ్రామాల్లో మంగళవారం గాలి కుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని పశువైద్య శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా నిర్వహించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. సతీష్ కుమార్ నాయుడు ఆదేశాల మేరకు పశువైద్య సిబ్బంది గ్రామాలవారీగా పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు గ్రామంలో 286 పశువులకు, బొత్సవానివలస గ్రామంలో 221 పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ నాయుడు మాట్లాడుతూ,"రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు టీములు వారీగా 25 పంచాయతీ లోనూ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. పశువులను రోగాల నుండి రక్షించేందుకు ఈ టీకాలు ఎంతో మేలు చేస్తాయి. కాబట్టి పశువులను కలిగినటువంటిప్రతి రైతు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన కోరారు.

# నేటి నుంచి భోగాపురం ప్రాజెక్టులో "పోషణ మాసం"

## సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు : భోగాపురం సిడిపిఓ వై.లావణ్య



**భోగాపురం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** సమగ్ర పోషకాహారంతో ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమే రాష్ట్రీయ పోషణ మాసం యొక్క ప్రధాన ఉద్దేశమని భోగాపురం ఐసిడిఎస్ సిడిపిఓ వై.లావణ్య అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో 272 కేంద్రాలు ఉన్నాయని ప్రతి కేంద్రం లోని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు చేయాలని సూచించారు. పోషణ అభియాన్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. పోషణ, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింత తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లల దశ నుంచి ఆహారపు అలవాట్లు, శిశు, చిన్నపిల్లల పోషణ పద్ధతులు, స్వచ్ఛత పౌష్టికాహార ప్రాముఖ్యత వంటివి ఈ కార్యక్రమంలో ఒక భాగమన్నారు. డిజిటలైజేషన్ ద్వారా సేవల వినియోగ అంశాలపై శ్రద్ధ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్యశాఖ, పాఠశాలలు, గ్రామీణ సంఘాలు సమన్వయంతో ర్యాలీలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహించాలన్నారు.

# తెర్లాంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ



**తెర్లాం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** స్థానిక అడ్డు రోడ్ జంక్షన్ సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. మంగళవారం ఏఎస్ఐ జి.భాస్కం రావు ఆధ్వర్యంలో 20 మంది వాహనదారులకు వివిధ రకాల ఫైన్లు వేసి అపరాధ రుసుమును మీ సేవలో కట్టించి ఆ వాహనదారులకు అవగాహన కల్పించారు. అలాగే లైసెన్స్ లేని వారు హెల్మెట్ ధరించని వారు డ్రంక్ అండ్ డ్రైవ్ సంబంధించి తనిఖీలు నిర్వహించే వారి చేత అపరాద రుసుం కట్టించి మరల ఇలాంటి తప్పిదాలు చేసుకోకుండా వాహనదారులకు తగు సూచనలు సలహాలు అందించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్స్ పొందాలని అలాగే వాహనానికి సంబంధించి అన్ని ధ్రువపత్రాలు భద్రపరచుకొని ప్రయాణాలు సాగించాలని సూచించారు .ఈ సందర్భంగా వాహనాల తనిఖీల్లో ఆయనతో పాటు కానిస్టేబుల్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారి స్మార్ట్ కార్డులు అందజేత

### – డీలర్లు సమావేశంలో సిఎస్‌డిటి స్వర్ణలత వెల్లడి



**తెర్లాం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** గత నెల 25 వ తేదీ నుంచి రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంగతి విదితమే. అందుకు సంబంధించి రేషన్ లబ్ధిదారుల్లో చనిపోయిన వారి కార్డులు మరల తహసిల్దార్ కార్యాలయానికి అప్పగించే కార్యక్రమాన్ని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో సి ఎస్ డి టి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 58 డిపోల నుంచి పంపిణీ జరిగిన స్మార్ట్ కార్డులు చనిపోయిన వారీ కార్డులతో పాటు డీలర్ల పంపిణీ చేయగా మిగిలినవి కార్యాలయానికి డీలర్లు అప్పగించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జి హేమంత్ కుమార్ మాట్లాడుతూ స్మార్ట్ కార్డులు ఒక డిపో నుంచి మరో డిపో కి వెళ్లిన వాటి కార్డులు వివరాలు అలాగే మరణించిన వారి వివరాలు మిగిలిన కార్డులు వివరాలు పట్టిక తయారుచేసి తీసుకోవాలని సిఎస్డిటీ స్వర్ణలతను కోరారు . అదేవిధంగా వేరే మండలాల కార్డులు ఉంటే వాటిని అదేవిధంగా గ్రామాంతరాల వారి కార్డులు మిగిలి ఉంటే తమ కార్యాలయానికి అప్పగించాలని డీలర్లను ఆదేశించారు. కార్యక్రమంలో డీలర్స్ అండ్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ బి.శేఖర్ కోశాధికారి ఎస్. శ్రీనివాసరాజు పలు గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు




**తెర్లాం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** జాతీయ నియంత్రణ పథకం లో భాగంగా మంగళవారం ఉద్దవోలు నెమలాం గ్రామాల్లో పశు వైద్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ జై నరేంద్ర, ఇ.అరుణ్ కుమారీ లు పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 150 పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అలాగే ముందు జాగ్రత్త చర్యలుగా లేగదూడలకు వైద్య సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఎదకొచ్చిన ఆవులకు ఇంజక్షన్ కూడా తమ వైద్య సిబ్బంది సేవలు అందించిన నున్నా రని వాటిని కూడా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో నెమలాం సర్పంచ్ ఎం.నరసింహులు ఉప సర్పంచ్ టి.రమణ సిబ్బంది వారి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భాం సచివాలయను సందర్శించిన ఇంచార్జ్ ఎంపీడీవో



**మెరకముడిదాం సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** సాధారణ విధుల్లో బాగంగా మెరకముడిదాం ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు డిప్యూటీ ఎంపీడీవో ఏ. సుధాకర్ పట్నాయక్ మంగళవారం గర్భాం గ్రామ సచివాలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి, వారి పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. సచివాలయ పరిధిలో చేపడుతున్న" పారిశుధ్యం పరిశుభ్రత" పై సుధాకర్ పట్నాయక్ సచివాలయ ఈ ఓ ఇద్దెబోని విశ్వనాథం నుంచి వివరాల అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు.

## పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యం

### – సచివాలయ సిబ్బంది వారధులు

### – శిక్షణా కార్యక్రమంలో జెసి సేతు మాధవన్



**విజయనగరం, సెప్టెంబరు 16, మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలనే పి4 కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ స్పష్టం చేశారు. మార్గదర్శులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చేవిధంగా కృషి చేయాలని కోరారు. పి4 కార్యక్రమం, బంగారు కుటుంబాలు, మార్గదర్శుల పాత్రపై, సచివాలయ సిబ్బంది నుంచి ఎంపిక చేసిన ఎంఓటిలు, టిఓటిలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పి4 కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో సున్నా పేదరికమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రూపొందించారని వివరించారు. మార్గదర్శులు పేద కుటుంబాలను వ్యక్తిగతంగా దత్తత తీసుకొని, పేదరికం నుంచి వారు శాశ్వతంగా బయట పడేవిధంగా చైతన్య పరచడం, అవసరమైన విద్య, ఇతరత్రా సహకారాన్ని అందించడం చేయాల్సి ఉంటుందన్నారు. పి4 కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కీలక పాత్ర అని, బంగారు కుటుంబాలకు, మార్గదర్శులకు మధ్య వారు వారధి వంటివారని జెసి పేర్కొన్నారు.

పేదరిక నిర్మూలనలో ప్రజల్ని భాగస్వాములను చేస్తూ, దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి విజయవంతం చేయాలని జెసి పిలుపునిచ్చారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ మాట్లాడుతూ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో ముఖ్యప్రణాళికా శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, స్వర్ణాంధ్ర పి4 కార్యక్రమం కన్సల్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త మండల స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గాని కి సంబంధించి నాలుగు మండలాలు మరియు పట్టణ పరిధిలో ఉన్న అన్ని బ్యాంకుల అధికారులు మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి విజయనగరం లీడ్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గౌరవ ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన) పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ మన నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని బ్యాంకులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమకు ప్రభుత్వం అప్పగించిన పథకాలు భాద్యతల దృష్ట్యా ఏవైనా బ్యాంకుల నుంచి నిధులు రావలసి ఉన్నా, వారు చర్చించకుని సమస్యలు పరిష్కరించుకోవాలనిలి, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అప్పుడే, ప్రభుత్వం ప్రజలకు అందించాలనుకున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్క లబ్ధిదారులకు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ రాంబర్కి శరత్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## డ్రోన్ తో కషాయాల పిచికారి రైతుకు లాభదాయకం



**లక్క వరపు కోట, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** యల్ కోట మండలం చందులూరు, లచ్చంపేట గ్రామాల్లోమంగళవారం డ్రోన్ తో కషాయాలు పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జి బోర లక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ కూడా ఆధునిక పరిజ్ఞానం వైపు మారాలని వ్యవసాయంలో యాంత్రికరణ వలన రైతుకు లాభదాయకం అని తెలియజేశారు. రైతులందరూ చందులూరు, లచ్చంపేట గ్రామంలో పలు పత్ర ద్రావణం డ్రోన్ తో పిచికారి చేయడం జరుగుతుందని దీనివలన వాతావరణం అనుకూలత వలన ఆశించే పలు రకాల తెగుళ్ల పురుగులు మరియు పంట ఎదుగుదలకు పలుపత్ర ద్రావణం అనేది ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించి పిచికారి చేయించడం జరిగింది డ్రోన్ యజమాని రైతుల నుండి ఒక ఎకరాకు 400/- రూపాయలు తీసుకొని పిచికారి చేయడం జరుగుతుందని రైతులకు అవసరమైన కషాయాలు ద్రావణాలు స్థానిక గ్రామాల్లో పనిచేసే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వద్ద సిద్ధంగా ఉన్నాయి.అన్నారు అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ద్రవజీవామృతం నీమాస్త్రం,పలుపత్ర ద్రావణం తయారు చేయడం కూడా జరుగుతుందని. తయారు చేసుకోలేని రైతులు స్థానిక ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నుండి నగదుకు పొందవచ్చని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కషాయాలను ఉచితం కూడా పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది కనుక రైతులందరూ కూడా ఈ సదావకాశాన్ని వినియోగించుకోవడం వల్ల రైతుకు సమయంతో పాటు ఖర్చులు కూడా మిగులుతాయని కో ఆర్డినేటర్ ఈశ్వరరావు లియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఐ సి ఆర్ పి లు గాయిత్రి, రాధికా, రాజేశ్వరి పద్మ, రోహిణి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు పోషణ్ మహా కార్య క్రమాలు..!



**మెరకముడిదాం 16 సెప్టెంబర్ మేజర్ న్యూస్ :** క్లస్టర్ పరిధిలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వరకు పోషణ్ మహా కార్యక్రమాలు స్థానిక అంగన్వాడి కేంద్రాల్లో జరుగనున్నాయని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు తాడ్డి . శ్రీదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం, పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో జరుగనున్న పోషణ్ మహా కార్య కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీదేవి అన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండల పరిధిలో పెదమానాపురం జడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు తెలిపారు. ఇటీవల గజపతినగరం మండలం మరుపల్లి లో జిల్లాస్థాయి ఎంపీక నిర్వహించడం జరిగిందన్నారు. అండర్ 14 విభాగంలో ఎస్ రిషి, 17 విభాగంలో ఎం సౌజన్య ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు పిడి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఎంపీడీఓగా సురేష్



**చీపురుపల్లి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి ఎంపీడీఓ గా ఇప్పల వలస సురేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహించిన సురేష్‌కు ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంతో పూర్తి బాధ్యతలతో ఎంపీడీఓగా ఇక్కడే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి



**చీపురుపల్లి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రతిరోజూ శానిటేషన్ పనులు నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని డిడిఓ హేమసుందరరావు ఆదేశించారు. గరివిడి మండలం కొండలక్ష్మీపురం గ్రామ పంచాయితీని ఆయన మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామాల్లో శానిటేషన్ ఎలా జరుగుతున్నది. చెత్తనుండి సంపద తయారీ కేంద్రం ఎలా నడుస్తోందో, గ్రామంలో నీటి సరఫరా ఎలా జరుగుతోంది. అనే అంశాలను గ్రామంలో తిరిగి పరిశీలించారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

## ఎండిఎంఎల్ యాప్‌ని సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** ఎండిఎంఎల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎల్ సి నరసింగరావు, ఎపిఎం సురేష్ సూచించారు. మండలంలో మధుపాడ గ్రామంలో మన డబ్బులు మన లెక్కలు(ఎండిఎంఎల్) యాప్ ను మంగళవారం లాంచింగ్ చేశారు. ఎండిఎంఎల్ యాప్ పైలెట్ గ్రామంగా మధుపాడని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యాప్ ఉపయోగాలు, డౌన్లోడ్ చేయడంపై సభ్యులకు వివరించారు. సభ్యురాలు సమాచారం, వివిధ రకాల అప్పులు, చెల్లింపులు స్త్రీనిధి యాప్ లో పొందుపర్చవచ్చని చెప్పారు.

## వేతనదారులకు శుభవార్త.. తీరింది వేతన కొరత

### 10,300మంది వేతనదారులకు రూ. 3కోట్లు విడుదల
### భోగాపురం ఏపీఓ భాగ్యలక్ష్మి



**భోగాపురం సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో గత మూడు నెలలుగా బకాయిలుగా ఉన్న వేతనాలను విడుదల చేసినట్లు భోగాపురం ఉపాధి హామీ ఏపీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలో 16 సచివాలయాల్లో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వేతన దారులకు పూర్తిస్థాయిలో వేత నాలు మంజూరైనట్లు ఆమె వెల్లడించారు. సుమారు 10, 300 మంది వేతనదారులకు ఏప్రిల్ నెల నుండి జూన్ నెల వరకు పని చేసిన కాలానికి సుమారు రూ 3కోట్ల రూపాయలు నిధులు విడుదల అయినట్లు ఆమె పేర్కొన్నారు. త్వరలోనే వేతనదారుల అకౌంట్లో నగదు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు.

## జ్యోతి బా పూలే పాఠశాలలో ఓజోన్ డే



**లక్కవరపు కోట, సెప్టెంబర్16 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవీపేట గ్రామ కేంద్రంగా నడప బడుతున్నకొత్త వలస మహాత్మా జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాలలో మంగళవారం ప్రపంచ ఓజోన్ డే కార్యక్రమంను ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సైన్స్ నుంచి గ్లోబల్ యాక్షన్ టీమ్ లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ పోర భూమి పై వున్నా మానవాళికి సూర్యుని నుంచి వచ్చే ప్రమాద కర కిరణాలనుంచి రక్షణ కల్పిస్తుంది అని ప్రస్తుతం మనం భూమి నుంచి వివిధ రూపాలలో విడుదల చేసే కాలుష్యం కారణం గా ఓజోన్ పోరకి ప్రమాదం పొంచి ఉండడం తో ఓజోన్ పోర రక్షణ కోసం ప్రపంచం దేశాలు ఒక ఒప్పందం సెప్టెంబర్ 16 న చేసుకున్నాయని దీనినే మార్టియల్ ప్రోటోకాల్ అంటారు అని అందుకే ఈ రోజును ఓజోన్ డే గా పిలుస్తారు అని విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా సైన్స్‌పై విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించడం జరిగింది.

## వార్డులో శానిటేషన్ పక్కాగా ఉండాలి



**బొబ్బిలి, సెప్టెంబర్ 16: మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో శానిటేషన్ పక్కాగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో కొత్త ఎరుకల వీధి, నారాయణపేట మరియు అప్పయ్యపేట రోడ్డు ఏరియాలలో పర్యటించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వార్డులో రోడ్ల పైన చెత్తలు వేయకుండా చూడాలని అటువంటి వారిని గుర్తించి వారికి తగిన సూచనలు జారీచేయాలని ఆదేశించారు. రోడ్ల పైన పశువులను కడుతున్న యజమానులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేసి, జరిమానాలు విధించాలని ఆదేశించారు. మహారాణిపేటలో ఒక మహిళ కాలువలో నీరు పారే విధంగా స్లోప్ లేదని ఫిర్యాదు చేయగా పరిశీలించి పనులను చేపడతామని తెలియజేశారు. వార్డులో శానిటేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు.

## రంగప్పవలస పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ



**తెర్లాం, సెప్టెంబరు 16 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రంగప్ప వలస ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జె. త్రినాథ రావు మంగళ వారం తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పిల్లల విద్యా సామర్థ్యాలపైన వార్షిక తనిఖీ చేశారు. అలాగే రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్ అసెంబ్లీ నిర్వహించి పిల్లల వర్క్ పుస్తకాలను కరక్షన్ చేసి రైటింగ్ స్కిల్స్ అకాడమీ లెవెల్స్ హెూమ్ వర్క్ కరెక్షన్ లై బ్రరిఉపయోగం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగు దొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తాగునీరు కొరత లేకుండా ఉండేలా చూసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఎం.ఈ.ఓ.-2, ఆర్.పాపారావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసీసీబి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

### - డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున



**చీపురుపల్లి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** డిసీసీబి అభివృద్ధిలో విద్యార్థులు, యువత, మహిళలు భాగస్వామ్యం కావాలని, సేవలను అందిపుచ్చుకోవాలని డిసిసిబి ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డిసిసిబి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులంతా బ్యాంక్ ఖాతాలను డిసిసిబి బ్యాంకు శాఖలలో తెరవాలని కోరారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 24 డిసిసిబి బ్యాంకు శాఖలున్నాయన్నారు. ఒకపక్క రైతుల శ్రేయస్సు, అభ్యున్నతి కోసం పనిచేస్తూ మరోవైపు వాణిజ్య బ్యాంకులకు మించి డిసిసిబి ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో బ్యాంకును అన్ని విధాలుగా ముందుకు నడిపించి ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. డిసిసిబి ప్రజల భాగస్వామ్యంతో నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బ్యాంకు సీఈఓ ఉమామహేశ్వర రావు, జిల్లా మేనేజర్ వాసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సపై అవగాహన



**చీపురుపల్లి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ యూత్ సభ్యులకు ప్రాథమిక చికిత్సలు పై ప్రత్యేక అవగాహన తరగతి రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం రమేష్ కుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా గుండెపోటు వచ్చిన సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్సలపై డాక్టర్ కుమార్ అవగాహన కల్పించారు. అలాగే పాముకాటు, కుక్క కరిచినప్పుడు, పెరాల్సిస్ స్ట్రోక్ వచ్చినప్పుడు, విద్యుత్తు షాకు తగిలినప్పుడు, గ్యాస్ లీకైన సమయాల్లో తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లో ఒక సభ్యుడుకి కనీస అవగాహన ఉంటే సమస్యలు ఎదురైనప్పుడు తొలి గోల్డెన్ పీరియడ్ అనగా మొదటి 45 నిమషాల్లో చేయవలసిన సపరియలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బి విజయేశ్వరరావు, ఏ చంద్రమౌళి, కె జ్వాలాముఖి, వీవీ గోవిందరాజులు, మన్మధరావు, పి.రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పడవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంఈఓ



**లక్కవరపు కోట సెప్టెంబర్16 (మేజర్ న్యూస్) :** మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులు వచ్చే ఏడాది జరిగే పబ్లిక్ పరీక్షలకు బాగా చదివి సిద్ధం కావాలని ఉత్తమ ఫలితాలు సాధించి ఎల్.కోట మండలంకి జిల్లా రాష్ట్ర స్థాయి లో గుర్తింపు తీసుకొని రావాలి అని ఎల్.కోట మండల ఎంఈఓ సిఎచ్ కుర్మారావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం కొట్యాడ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారికి ఇంత వరకు అయినా సిలబస్ పై విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా కొట్యాడ పాఠశాలకి మంచి గుర్తింపు వచ్చింది అని జిల్లా స్థాయిలో 2 వ ర్యాంక్ తెచ్చు కోవడం జరిగింది ఈ సారి కూడా మంచి మార్కులు తెచ్చు కోవాలి అన్నారు అలాగే పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గుమ్మడి శ్రీనివాసరావు నిర్వహిస్తున్న ఇంగ్లీష్ క్లబ్ ని సందర్శించి ఇంగ్లీష్ ను సులభంగా విద్యార్థులు నేర్చుకునే లా తయారు చేసిన ఫార్మేట్ లను చూసి శ్రీనివాసరావుని ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎచ్ ఎం జామి అప్పలనాయుడు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో నేడు మెడికల్ క్యాంపు

**– మహిళల అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం**

**– డీసీహెచ్ఎస్ డా. జి.నాగభూషణరావు వెల్లడి**



**పార్వతీపురం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో నేడు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. జి.నాగభూషణరావు తెలిపారు.స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్లో భాగంగా ఈ క్యాంపును నిర్వహించనున్నట్లు వివరించారు. మహిళలు, పిల్లల అనారోగ్య సమస్యల పరిష్కారానికి ఇది చక్కని వేదికని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. మహిళల్లో ఉండే అన్ని అనారోగ్య సమస్యల స్క్రీనింగ్ టెస్టులతో పాటు కౌన్సెలింగ్ సేవలు ఉంటాయని అన్నారు. సికిల్ సెల్ స్క్రీనింగ్, గర్భధారణ సంరక్షణ తనిఖీలు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు వంటి పలు సేవలు అందించబడతాయని చెప్పారు. మహిళలు, కౌమార బాలికలలో వచ్చే సమస్యల పై ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని, కావున ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## పర్యావరణం రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆర్ట్స్ సంస్థ మరియు వాసన సంస్థ సంయుక్తంగా ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దిగువసార గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వాసన్ ప్రతినిధి నర్సింగ రావు మాట్లాడుతూ పర్యావరణం రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య పద్ధతిలో పచ్చదనాన్ని పెంపొందించి కాలుష్యాన్ని తగ్గించి ఓజోన్ పొర త్వరలో త్వరలో రక్షించాలని భవిష్యత్తు తరాలలో సూర్య కిరణాలతో వేటిని తగ్గించాలని కృషి చేయాలని తెలిపారు కనుక ప్రతి ఒక్కరు కూడా అవగాహన పెంపొందించుకొని చేయాలనే తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ సీఇఓ బి.శంకర రావు మాట్లాడుతూ ఓజోన్ పొర అనేది భూమి ఉపరితలం నుండి 15-35 కిలో మీటర్ల ఎత్తులో ఉన్న స్ట్రాటో ఆవరణలో కనిపించే అధిక ఓజోన్ సాంద్రత కలిగిన భాగం. ఇది సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలను గ్రహించి, భూమిపై జీవం మనుగడకు అవసరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. యు.వి.కిరణాలు చర్మ క్యాన్సర్, కంటిశుక్లాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. ప్రతి ఒక్కరూ దీన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్. వెంకట్రావు వాసన్ ప్రతినిధులు పద్మ, గౌతమి, సీఈఓలు కృష్ణారావు, గోవిందరావు ఆర్ట్స్ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వాహనమిత్ర దరఖాస్తుల స్వీకరణ

**– అర్హత గల వారందరూ సద్వినియోగం చేసుకోవాలి – కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పిలుపు**



**పార్వతీపురం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** నేటి నుంచి వాహనమిత్ర దరఖాస్తులను జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. అర్హత పొందిన వారికీ ఈ పథకం కింద ప్రభుత్వం రూ.15వేలు ఆర్థిక సాయం అందజేయనుందని, ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు. ఏపీలో రిజిస్టర్ కాబడిన ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికేట్లు ఉండి, అలాగే నడపడానికి చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉన్న అభ్యర్థులు అర్హులని అన్నారు. ఆటోకు ఫిట్నెస్ సర్టిఫికేట్ లేక పోయినా 2025-26 సం.రంకు అనుమతిస్తారని, అయితే ఒక నెలలోపు ఆ సర్టిఫికేట్ ను పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉండి, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ అయి ఉండరాదని తెలిపారు. అయితే పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఇంటి విద్యుత్తు వినియోగం నెలకు 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలని, వాహనాలపై ఎలాంటి పెండింగ్ బకాయిలు, చలాన్లు ఉండరాదని, 3 ఎకరాల మాగాణి, 10 ఎకరాలలోపు మెట్ట, పట్టణ ప్రాంతాల్లో 1,000 చ.అ.కంటే ఎక్కువ నివాస, వాణిజ్య నిర్మాణం ఉండరాదని తేల్చిచెప్పారు. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా 2023-24లో ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విశ్లేషిస్తారని తెలిపారు. కావున జిల్లాలో అర్హత కలిగిన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మకు సువర్ణ ఘంటా కంకణ ధారణ

**– విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం – వివిఎస్ఎల్ఎన్ శర్మకు పెద్ద ఎత్తున అభినందనల వెల్లువ**





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** వేమకోటి వాస్తు జ్యోతిషాల యం ప్రముఖ జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యా శాస్త్ర విశారద,తెలుగు యూనివర్సిటీలో ప్రత్యేకంగా జ్యోతిష్య శాస్త్రం చేసిన వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహశర్మ కు హైదరాబాద్ కు చెందిన విశ్వ జ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ సువర్ణ ఘంటా కంకణంతో ఘనంగా సన్మా నించారు.గడిచిన కొద్ది రోజుల క్రితం రాజమహేంద్రవరంలో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో వేద పండితులు, వాస్తు, జ్యోతిష్యంలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి వేద పండితుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈనేపథ్యంలో రెవిన్యూ విభాగంలో ఉప కలెక్టర్గా విధులు నిర్వహించి పదవీ విరమణ అనంతరం వేమకోటి సుబ్బ లక్ష్మినరసింహశర్మ జ్యోతిష్యం, వాస్తు, సంఖ్యాశాస్త్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించడంతో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వేమకోటి సుబ్బలక్ష్మి నరసింహశర్మకు బ్రహ్మశ్రీ పుచ్చా శ్రీనివాసరావు, ప్రముఖ జ్యోతిష్య పండితులు గ్రంథకర్త లక్కావజ్జుల విజయసుబ్రహ్మణ్యం సిద్ధాంతి, కంచి కామకోటి పీఠంకు సంబంధించి పాలపర్తి శ్రీకాంత్ శర్మ, వాస్తు పండితులు, బహు గ్రంథకర్త ఇరగవరపు గోపాలకృష్ణ, వేద పండితులు ఆకుల రామచంద్రరావు, మోహన్ పబ్లికేషన్స్ అధినేత దార విశ్వనాథం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజీ సైన్సెస్ (ఢిల్లీ) చైర్మన్ జొన్నలగడ్డ శ్రీనివాస్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అదే విధంగా వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మకు బ్రహ్మశ్రీ పుచ్చా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీకాంత్ శర్మలు సువర్ణ ఘంటా కంకణ ధారణ చేయించారు. రెవెన్యూ విభాగంలో ఉప కలెక్టర్గా పనిచేస్తూ పదవీ విరమణ అనంతరం వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ జ్యోతిష్యం, వాస్తు, సంఖ్యా శాస్త్రంలో విశిష్ట సేవలు అందిస్తున్నారు.ఈసందర్భంగా సువర్ణ గంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహశర్మ మాట్లాడుతూ జ్యోతిష్య శాస్త్రం మనకు మహా ఋషులు అందించిన విజ్ఞానమని పేర్కొన్నారు. జ్యోతిష్యము ద్వారా భవిష్యత్తును తెలుసుకొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది విశ్వసించే విధానం అని తెలిపారు.ఇది నిర్దిష్టమైన హిందూ ధర్మ శాస్త్రమని చెప్పారు. జీవుల జీవితంలో జరిగింది, జరుగుతుంది, జరగబోయేది, జనన కాల గ్రహ స్థితి ప్రకారం శరీర లక్షణాలు అరచేతులు మొదలగు వివిధ అంశాలను ఆధారం చేసుకుని జ్యోతిష్యం చెప్పడం జరుగుతుందని శర్మ వెల్లడించారు.

ఆరు వేదాంగాలలో జ్యోతిష్యం ఒకటని ఇప్పటికీ ఆదరణ పొందుతున్న ప్రాచీన శాస్త్రాలలో ఇది కూడా ఉందన్నారు. హిందూ సాంప్రదాయాల విశ్వాసాలలో జన్మ సిద్ధాంతము ఒకటి అని జన్మ సిద్ధాంతం ప్రకారం పూర్వ జన్మ పాపపుణ్యాల ప్రభా వము ప్రస్తుత జన్మలో ఉంటుందని దానికి తగిన విధంగా తగిన సమ యంలోనే జీవి జననం ఈజన్మలో జరుగుతుందన్నారు.ఇది అంతా దైవలీలగా హిందువులు భావిస్తారని వెల్లడించారు.కావున ప్రతి జీవి భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలు, జననకాల, గ్రహస్థితి ప్రకారం జరుగుతాయన్నారు. అలాగే ప్రముఖ జ్యోతిష్యులు తన తండ్రి స్వర్గీయ వేమకోటి అప్పలనరసింహశర్మ తనకు విద్య నేర్పిన గురువు అని దీని వెనుక తన తండ్రి కృషి ఎంతో ఉందని జ్యోతిష్య ప్రవీణ, వాస్తుఆచార్య,సంఖ్య శాస్త్ర విశారద వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహశర్మ తెలియజేశారు.

## ఆటో, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు**



**సీతానగరం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆటో, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి అలాగే వాళ్ళకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, మండల కార్యదర్శి గవర వెంకటరమణ ఆటో యూనియన్ నాయకులు శ్రీను ఈశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీతానగరం ఆటో స్టాండ్లో కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ వాహన మిత్ర 20 వేలుకు పెంచాలి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలని, పాత నిబంధనలో ప్రకారం లైసెన్సు ఉన్న డ్రైవర్ల అందరికీ వాహన మిత్ర అందజేయాలి, వేల రూపాయలు ఆటో ఫైన్లు పెంచే జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, వాహన మిత్ర దరఖాస్తులు ఆఖరి తేదీ 19మార్చు చేయాలి. వాహన మిత్ర ప్రకటించి రాష్ట్రం కార్మికులకు చలానాలు ఇతర ఫైన్లు 30,000 అవుతుంటే స్త్రీ శక్తి పేరుతో ఆటో కార్మికులు ఉపాధిని దెబ్బ తగులుతుంది. వీరిని ఆదుకోవడానికి వాహన మిత్ర 20వేల రూపాయలు పెంచాలని, ఇప్పటికే వాహనాలపై పెంచుతున్న చలానాలు పన్నులు భారాలు తగ్గించాలని సెప్టెంబర్ 18న చలో విజయవాడ సందర్భంగా మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని ఆటో యూనియన్ సిఐటియు పిలుపు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో తోట శ్రీను, ఇజ్జాడ నారాయణ రావు,ఆర్, అప్పలనాయుడు,సతీష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ఉత్తమ పురస్కారం

**దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అవార్డులు అందుకున్న ఏజెన్సీ వాసులు**





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** ఉత్తమ సేవలకు గాను ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఏజెన్సీకి చెందిన అధికారి అనిల్ కుమార్, ఎం.రవి కుమార్లకు డాక్టర్ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ 37వ వార్షికోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డులను అందించారు. ఈనెల 14 ఆదివారం విశాఖపట్నం, డాబా గార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన వేదికగా నిర్వహించిన సదస్సులో పై ఇరువురికి ఉత్తమ సేవా పథకాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు.

దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, కళా భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ భాస్కరరావు ఆధ్వర్యంలో పైడా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ తో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖుల చేతుల మీదుగా అనిల్ కుమార్, డాక్టర్ రవికుమార్లకు ఘనంగా సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు. తమ సేవలను గుర్తించి అవార్డులను ప్రశంసా పత్రాలను అందజేసినందుకు ట్రస్టు సభ్యులకు ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలిపారు. తమకు అందజేసిన అవార్డులు తమ బాధ్యతలను మరింత పెంచాయని అన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

– మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి – కుట్టు శిక్షణ నేర్చుకున్న ఒకటి, రెండు బ్యాచ్ ల వీడ్కోలు సభలో ఎంపిడివోకు సత్కారం





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** మహిళలను ఆర్థికంగా బలో పేతం చేయాలన్నదే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని... అదేవిధంగా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశం తో కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగు తోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ కార్పొరేషన్ మరియు శ్రీటెక్నాలజీ సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ కార్యక్రమంలో భాగముగా మంగళ వారం మొదటి విడత మరియు రెండవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న బ్యాచ్‌ల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పాల్గొన్నారు. ఈసందర్భంగా మొదటి విడత మరియు రెండవ విడత బ్యాచ్ లో కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలు ఎంపీడీవో జి పైడితల్లి, కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్ పెద్దింటి ప్రసన్నకుమారి, ఆపరేటర్ కేతిరెడ్డి ఇందుమతిలకు ఘనంగా సన్మానిం చారు. ఎంపీడీవో పైడితల్లి తోపాటు కుట్టు శిక్షణ ట్రైనర్ ప్రసన్న కుమారి, ఆపరేటర్ ఇందుమతిలకు బోను రత్నకుమారి, కొత్తకోట సుప్రియ, బర్ల వరలక్ష్మి, మర్రాపు రాధ, అల్లు చంద్ర కళ, వెలగాడ రోహిణి, పైల రాజేశ్వరి, దత్తి గౌతమి, ఏగిరెడ్డి శాంతి కుమారి, పెదపెంకి మాధురి, గర్భాపు సంగీత, మరిశర్ల పుష్పలత తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుతం కుటుంబ శిక్షణ నేర్చుకున్న మహిళలు శిక్షణ కార్యక్రమం అనం తరం టైలరింగ్ ద్వారా జీవనం సాగిస్తూ మరి కొంతమందికి టైలరింగ్ నేర్పాలని కోరారు. గతంలో పలు శిక్షణా కార్యక్రమాలు మొక్కుబడిగా సాగిన నేపథ్యంలో కుట్టు మిషన్ శిక్షణను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ పొందే మహిళలకు ప్రత్యేక ఫేస్ రికగ్నేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) ను అమలు చేయడం జరిగిందన్నారు. ఎంతో ఓపికగా కుట్టు శిక్షణ కార్యక్రమం నేర్చుకున్న మహిళ లను ఈసందర్భంగా ఎంపీడీవో జి పైడితల్లి అభినందించారు. ఈకార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానో పాధ్యాయురాలు తేజేశ్వరి, కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలి

– గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గుమ్మలక్ష్మీపురం లో గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ "చేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు వీరి పోస్టులు డిఎస్సీలో చూపించడం అన్యాయం అన్నారు. 2024 డిసెంబర్ లో జరిగిన సమ్మె సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జి.సంధ్యారాణి కూడా మీ ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బందీ ఉండదని చెప్పారని, మరోళా డిఎస్సీ ఎంపికలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో "వెబ్ ఆప్షన్స్" ఇవ్వడం ఏమిటనీ ప్రశ్నించారు.

విద్యా శాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దోని సురేష్, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల, కళాశాలల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మక దివాకర్, నాయకులు శ్రీను, వెంకట్, తిరుపతి రావు, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం జిల్లా బిసి సంక్షేమ సంఘ అధ్యక్షునిగా ఆవాల రామకృష్ణ





గరుగుబిల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ : పార్వతీపురం మన్యం జిల్లా బి సి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండల పరిధిలోని తోటపల్లి గ్రామా నికి చెందిన ఆవాల రామకృష్ణను నియమిస్తూ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు నియామక పత్రమును అందజేశారు. జిల్లా, నియోజకవర్గాల కమిటీలతో పాటు, మండల కమిటీలు ఏర్పాటు చేసి, గ్రామ గ్రామాన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జెండాలు ఎగిరేలా, నిర్మాణ పటిష్టతకు–విస్తృతికి కృషి చేయాలని, రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు నూతన కమిటీలను మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేస్తూ నియామక పత్రాల ను అందజేశారు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా అధ్య క్షులుగా నియమించిన ఆవాల రామకృష్ణకు, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా నూతనంగా నియ మించిన బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో బిసి సంఘం బలోపేతానికి, బీసీల సమ స్యల పరిష్కారానికి కృషి తనవంతు కృషి చేస్తానన్నారు. జాతీయ–రాష్ట్ర కమిటీల పిలుపులకు స్పందించి, మన్యం జిల్లా స్థాయిలో కూడా ఉద్య మ కార్యాచరణను రూపొందిం చుకుని, పోరాటాలు చేయనున్నామన్నారు. తనపై నమ్మకం ఉంచి, మన్యం జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు– రాష్ట్ర మరియు స్థానిక పెద్దలందరికీ పేరు పేరున నూతన అధ్యక్షులు ఆవాల రామకృష్ణ కృతజ్ఞ తాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వ రరావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు పారేపల్లి మహేష్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ మేకా వెంకటే శ్వరరావు, విజయనగరం జిల్లా ఉపా ధ్యక్షులు టి బుచ్చిబాబు, మన్యం జిల్లా ఉపాధ్యక్షులు అంపిల్లి దుర్గా రావు పలువురు బీసీ నాయకులు పాల్గొని, నూతన జిల్లా అధ్యక్షులు ఆవాల రామకృష్ణను ఘనంగా సన్మానించారు.

# యుటిఎఫ్ రణభేరి ప్రచార జాతాకు ఘన స్వాగతం



**సీతానగరం, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** విద్యా రంగ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 15 నుండి 19 వరకు యూటీఎఫ్ తలపెట్టిన రణభేరి ప్రచార జాతా కు ఈరోజు సీతానగరం మండలం మరిపి వలస వద్ద సీతానగరం యూటీఎఫ్ మండల శాఖ ఘన స్వాగతం పలికింది. ఈనెల 19 వరకు జరగనున్న ఈ జాతాలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహన్ రావు, ఎస్.కిషోర్ కుమార్, ఎస్ మురళీమోహన్, కే. విజయ గౌరీల తో పాటు సీతానగరం మండలానికి చెందిన మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. శ్రీనివాసరావు బి. ప్రసాదరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎమ్. గోవిందరావు, జి.పోలినాయుడు, కె. ఉమా మహేశ్వర రావు, బి.రామకృష్ణ, శంకరరావు తదితరుల తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సచివాలయాలు సందర్శించిన ఎంపీడీవో

– అనసభద్రలో ఆది కర్మయోగి కార్యక్రమంలో ఎంపీపీ





**మక్కువ, సెప్టెంబర్ 16,(మేజర్ న్యూస్) :** మక్కువ మండలంలో పలు సచివాలయాలను ఎంపీడీవో, ఎన్.నాగార్జున సందర్శించారు. ఈ మేరకు మండలంలో మార్కొండ పుట్టి, వెంకట బైరపురం గ్రామ సచివాలయం ఎంపీడీవో తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. దెబ్బగడ్డ పంచాయతీ పరిధిలో గల అనసభద్ర గిరిజన గ్రామంలో జరిగిన ఆది కర్మయోగ కార్యక్ర మంలో మక్కువ మండల పరిషత్ అధ్యక్షురాలు మర్రిపారమ పాల్గొన్నారు.

# నేడు బాలల సంక్షేమం, సంరక్షణపై అవగాహన కార్యక్రమం

– మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.నాగార్జున



**మక్కువ, సెప్టెంబర్ 16,(మేజర్ న్యూస్) :** బాలల సంక్షేమం , సంరక్షణ కమిటీ బాల్య వివాహ నిషేధ పర్యవేక్షణ కమిటీల సమర్ధవంతమైన పనితీరుపై బుధవారం నాడు అవగా హన సదస్సు నిర్వహించినట్టు ఎంపీడివో, ఎన్ నాగార్జున తెలిపారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో గల సర్పంచలకు, ఐసిడిఎస్ పర్యవేక్ష లకు, పంచాయతీ కార్యదర్శులకు, మహిళా సమరక్షణ కార్యదర్శులతో పాటు ఏఎన్ఎమ్‌లకు అవగాహన మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినున్నట్టు ఆయన తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనములో ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమనకు గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నారు.

# చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో



**సీతానగరం, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** మండలంలోని పణుకుపేట చెత్త సంపద కేంద్రాన్ని ఇంచార్జ్ ఎంపీడీవో కేకే కుమార్ వర్మ మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి వర్మి కంపోట్లు తయారు చేయడం వల్ల సేంద్రియ ఎరువుకు గా ఉపయోగపడుతుందని దీనిని ద్వారా ఆర్థిక వనరులు పంచాయతీ సమకూర్చుకోవాలని అలాగే నీళ్ల ట్యాంకులను క్లీనింగ్ చేయాలని . సీజనల్ కావడంతో గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల పి.రోహిణి గ్రామ సర్పంచ్ శ్రీహరి నాయుడు. పద్మావతి గ్రామస్తులు క్రాస్ మిత్రులు పాల్గొన్నారు.

## శక్తి టీమ్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ సూచనల ప్రకారం మంగళవారం పాలకొండ టౌన్ నందు గల జిల్లా పరిషత్ హైస్కూల్ వెంకంపేట పాలకొండ టౌన్, మరియు రూరల్ శక్తి టీమ్ బామిని మండలం దిమిడి జోలలో విద్యార్థిని విద్యార్థులుకి గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, సెల్ఫ్ -డిఫెన్స్ క్లాస్సెస్,శక్తి యాప్ డౌన్లోడ్ అండ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ అందులో ఉండే 11 ఫ్యూచర్స్ యొక్క యూజెస్ మరియు శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112, మహిళలు రక్షణ చట్టం ,పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972 , ఈగల్ మరియు బాల్య వివాహం, మొబైల్ ఫోన్ యొక్క నష్టాలు లాభాలు మొదలైన వాటి గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తూ ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన మహిళల రక్షణ కోసం శక్తి యాప్ మార్చ్ 13 లాంచ్ చేయడమైనది ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ ఈ కార్యక్రమం ను శక్తి బృందం ఇంచార్జ్ పాలకొండలో జి.జాన్సీ భాయ్, డబ్ల్యుపిసి బి.శోభరాణి, జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.వెంకన్న, జి పరామకు సం నాయుడు మరియు బాలేరు జడ్పీహెచ్ స్కూల్లో సిహెచ్ ప్రకృతంబ, వి.హరికృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ విద్యాలయాలపై ప్రతిజ్ఞ కార్యక్రమం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గరుగు బిల్లి పంచాయతీ పరిధిలోని హిక్కింవలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళ వారం స్వచ్ఛ విద్యాలయాలపై పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొట్నాన మురళీ మోహన్, ఉపాధ్యాయులు గొల్లు చంద్రశేఖరరావుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.భరతమాత ముద్దుబిడ్డ నైన నేను స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా నేను స్వచ్ఛ విద్యాలయం కొరకు నిరంతరము కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.పారి శుద్ధ్యం పరిశుభ్రత పెంపొందించడంలో మరియు వినియోగించడంలో నిరంతరము పాలు పంచుకుంటాను. ముఖ్యమైన సమయాలలో నేను నాచేతులను సబ్బుతో శు భ్రంగా కడుక్కుంటాను.అదే విధంగా మరుగు దొడ్లను మూత్రశాలలను వినియో గించే ముందు తరువాత నీటిని పోయడం వంటి ముఖ్యమైన అన్ని శుభ్రత చర్యలను తప్పని సరిగా పాటిస్తాను.తోటి వారి సైతం పాటించేలా తన వంతు తగు చర్యలు తీసుకుంటాను.రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజర వుతాను స్వచ్ఛ ఉద్యమంలో నేను సైనికునిగా స్వ చ్ఛతపై నిరంతరం ప్రచారం చేస్తానని అదే విధంగా స్వచ్ఛతను పెంపొందించడంలో నాకర్తవ్యాన్ని నెర వేరుస్తానని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి బోను రామకృష్ణ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర యూనియన్ కార్యదర్శిగా అనిల్ కుమార్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ ఉత్తరాంధ్ర యూనియన్ కార్యదర్శిగా యజ్జల అనిల్ కుమార్ నియమితులైయ్యారు. అనిల్ కుమార్ రాజం పురపాలక సంఘం నందు ఇంజనీరింగ్ విభాగం లో విధులు నిర్వహిస్తున్నారు. యజ్జల అనిల్ కుమార్ కి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ ఉత్తరాంధ్ర యూనియన్ కార్యదర్శిగా యజ్జల అనిల్ కుమార్ ఎన్నికొన్నారు వారికి రాజాం పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగంలో సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు.

## విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించాలి



**పాలకొండ,మేజర్ న్యూస్ :** హిందూ పురాణాల ప్రకారం దేవతల శిల్పి మరియు సృష్టికర్త, ఆయన దైవిక వాస్తుశిల్పి, దేవతల ఆయు ధాలను, నగరాలను మరియు రథాలను రూపొందించిన హస్తకళాకారుడు విశ్వకర్మ అని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతి పూజను ఘనంగా నిర్వహించుకోవాలని తేలిపారు. విశ్వకర్మ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ని విశ్వకర్మ పాలకొండ కమిటీ సభ్యులు కలిసారు. ఇది చేతివృత్తులవారు, ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, మెకానిక్‌లు మరియు ఇతర చేతిపనులలో నిమగ్నమైన వారికి అంకితం చేయబడిన పండుగ, ఇందులో అందరూ భాగస్వామి కావాలన్నారు. ఎమ్మెల్యే జయకృష్ణ గారిని కలిసిన వారిలో పాలకొండ పట్టణ జనసేన పార్టీ నాయకులు కొండదాడి రాజేష్, కమిటీ సభ్యులు టేకి ప్రసాద్, టేకి రామకృష్ణ,టేకి ఉమ, కాకినాడ శ్రీను తదితరులు ఉన్నారు.

## మనుమకొండ గ్రామానికి అన్ని సదుపాయాలు కల్పిస్తాం

### - ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**భామిని, మేజర్ న్యూస్ :** మండలంలో మనుమకొండ గ్రామానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. మంగళవారం ఆయన మనమకొండ గ్రామాన్ని సందర్శించారు. మనుమకొండ గ్రామాన్ని నీతి అయోగ్ ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడంతో ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ మనమకొండ గ్రామంలో ఇప్పటికీ నోచుకోని సౌకర్యాలకు పెద్దపీట వేస్తామని అన్నారు. గ్రామానికి అవసరమయ్యే వీధి రోడ్లు, త్రాగునీటి సౌకర్యం, గృహ నిర్మాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. అదే విధంగా యువతకు ఉపయోగపడేలా స్కిల్ ట్రైనింగ్ లను నేర్పిస్తామని అన్నారు. గ్రామస్తులు స్వచ్ఛత నియమాలను పాటించాలని అన్నారు. గ్రామంలో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులకు చేపల పెంపకానికి సహకరిస్తామని అన్నారు. పుట్టగొడుగులు పెంపకానికి ముందుకు వచ్చే వారికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు.

## విద్యుత్ శాఖలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖలో దీర్ఘకాలిక సమస్యల నిమిత్తం జేఎల్ఎం గ్రేడ్-2 రెగ్యులర్ చేయమని కోరుతూ నిరసన కార్యక్రమాలు నిర్వహిం చారు. మంగళవారం రెండవ రోజు పాలకొండ సెక్షన్ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయుకులు జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను రక్షించుకోవాలి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) :** కాలుష్య కోరలు అణచి మనల్ని మనం కాపాడు కోవడానికి ఓజోన్ పోరను రక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా టి. శ్రీవరం విద్యార్థులనుద్దేశించి అన్నారు. కెమిస్ట్రీ డిపార్టుమెంటు చిన్నారావు ఏర్పాటు చేసిన ప్రపంచ ఓజోన్ డే సందర్భముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ రోజు ప్రపంచం అంతా పాలితిన్ జల వాయు కాలుష్యాలతో నిండి ఓజోన్‌పై ప్రభావం పడి ఓజోన్ పొర శిధిలమౌతుందని, కాలుష్యనికి కారకాలైన వాటి వాడకం విడిచి మొక్కలు నాటి ఓజోన్‌ను రక్షించాలని విద్యార్థులకు చెప్పారు. ఓజోన్ క్షిణత కారణముగా ఎలాంటి దుష్ప్రభావాలు మానవులకు ఎదుర్చి తాయో కెమిస్ట్రీ లెక్చరర్ చిన్నారావు వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులు పద్మ, జాహ్నవి, రాహుల్, రాజేష్‌లు ఈ సందర్భంగా మాట్లా డారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ బహుమతులు అందించింది. ఈ కార్యమములో వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ స్వరూప, సత్యారావు, చిన్నారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ ట్రైనర్ ప్రసన్నకుమారికి ఘన సన్మానం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ కార్పొ రేషన్ మరియు శ్రీ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ ట్రైనర్ పెద్దింటి ప్రసన్న కుమారిని కుట్టుశిక్షణ మహిళలు మంగళ వారం ఘనంగా సన్మానించా రు.ఈసందర్భంగా ట్రైనర్ పెద్దింటి ప్రసన్నకుమారికి కుట్టు శిక్షణ నేర్చు కున్న మొదటి బ్యాచ్ మరియు రెండవ బ్యాచ్ వీడ్కోలు సందర్భంగా కుట్టు శిక్షణ మహిళలు బోను రత్న కుమారి, కొత్తకోట సుప్రియ,అల్లు చంద్రకళ, బర్ల వరలక్ష్మి, మద్రాపు రాధ, వెలగాడ రోహిణి, పైల రాజే శ్వరి , దత్తి గౌతమి, ఏగిరెడ్డి శాంతి కుమారి, పెదపెంకి మాధురి, గర్భాపు సంగీత, మరిశర్ల పుష్పలత తదిత రులు శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న పలువురు మహిళలు మాట్లాడుతూ ట్రైనర్ పెద్దింటి ప్రసన్నకుమారి కుట్టు శిక్షణను సులభంగా నేర్చుకునేందుకు ఎన్నో మెలుకువలు తెలియజేశారని పేర్కొ న్నారు.అదే విధంగా తమకు కుట్టు శిక్షణను ట్రైనర్ ప్రసన్నకుమారి ఎంతో ఓపికగా ఇవ్వడం జరిగిందని కొనియాడారు. సన్మాన గ్రహీత మరియు కుట్టు శిక్షణ ట్రైనర్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ మరియు శ్రీటెక్నాలజీ ద్వారా అంద జేసిన కుట్టు శిక్షణా కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ నిమిత్తం వచ్చిన మహిళలు ఎంతో క్రమశిక్షణ, ఓపికగా నేర్చు కోవడం జరిగిందన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అలజంగిను కలిసి దిశాపై అభిప్రాయాన్ని తెలుసుకున్న కేంద్ర నీతి ఆయోగ్ ప్రతినిధులు బృందం



**సీతానగరం/ పార్వతి పురం సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** ఢిల్లీ నుంచి కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ప్రతినిధుల బృందం మంగ ళవారం పార్వతీపురం విచ్చేసి మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావుని క్యాంపు కార్యాల యంలో గౌరవ పూర్వకంగా కలుసుకుని జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీలు (దిశ) పనితీరుపై చర్చించి ఆయననుంచి పలు అంశాలపై అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల అమలు, వాటి పనితీరు, సాధించిన ఫలితం వంటి ఆయా అంశాలపై వారు మాజీ ఎమ్మెల్యేతో చాలా సమయంపాటు చర్చించి అంశాల వారీగా ఆయన అభిప్రాయాన్ని తీసుకోవడమే కాకుండా ఆయన ఇచ్చిన సమాధానాన్ని నమోదు చేసుకోవడంతో పాటు ఆయన పాలనా కాలంలో ఎదురైన అనేక అభివృధి అంశాల ప్రత్యక్ష పనితీరును, లోటు పాట్లను వారికి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు దిశా సమర్థవంతంగా అమలు చేసేందుకు, పనితీరును మెరుగు పరిచేందుకు అవసరమైన విలువైన సమాచారాన్ని అందించి, చాలా సమయాన్ని వెచ్చించినందుకు నీతి అయోగ్ ప్రతినిధుల బృందం మాజీ ఎమ్మెల్యే జోగారావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ ప్రతినిధులు ఐఏఎస్ స్థాయి అధికారులు, బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం మొత్తం మీద ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలి




**గరుగుబిల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** దేశం మొత్తం మీద ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుం దని పార్వతిపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు సిరియాల శ్రీనివాసరావు అన్నారు. విజయ వాడలో మంగళ వారం నిర్వహించిన వన్ నేషన్,వన్ ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మన్యం జిల్లా బిజెపి యువమోర్చా అధ్యక్షులు సిరియాల శ్రీనువాసరావు మాట్లాడారు.దేశం మొత్తం మీద ఒకసారి ఎన్నికలు నిర్వహించడం వలన దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు అయిదు సంవత్సరాల సంపూర్ణ ప్రభుత్వాన్ని ప్రజలు చూడగలుగుతారన్నారు. ముఖ్యంగా యువత ఈకార్యక్ర మంలో పాల్గొని దేశం మొత్తం మీద ఒకేసారి ఎన్నికలు మీద అవగాహన పెంచుకోవాలని ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు సిరియాల శ్రీనువాసరావు పిలుపునిచ్చారు.

# చిట్టి చేతులు అద్భుతాన్ని చేశాయి






**పాతపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం స్థానిక ఆదర్శ పాఠశాలలో ఓజోన్ డే సందర్భంగా బోటనీ ఉపాధ్యాయులు అప్పలరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓజోన్ సంరక్షణ మన బాధ్యత అనే అంశంపై పోస్టర్ మేకింగ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వివిధ తరగతుల విద్యార్థులు అద్భుతమైన చిత్రాలను రూపొందించి ఓజోన్ యొక్క ఆవశ్యకతను అలాగే ఓజోన్ పరిరక్షించుకోవలసిన బాధ్యతను చాలా అందంగా చిత్రీకరించి మిగిలిన విద్యార్థులలో అవగాహనను, ఆసక్తిని కల్పించారు. ప్రిన్సిపల్ రత్న కుమారి ఈ విద్యార్థులను అభినందిస్తూ ఓజోన్ సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని సూర్యుడు నుంచి వెలువడే అతి నీల లోహిత కిరణాల నుంచి మానవాళిని రక్షించే ఒకే ఒక సహజ కవచం ఓజోన్ అని కాబట్టి మనందరం ఎక్కువగా చెట్లు నాటడం, కాలుష్యాన్ని కలిగించే అంశాలను తగ్గించుకోవడం అలాగే క్లోరోఫ్లోరో కార్బన్స్ విడుదల చేసే వస్తువులను తగ్గించుకోవడం చేయడం ద్వారా మనం మన ఓజోన్ పొరను రక్షించుకొని తద్వారా మనకు మనం రక్షణ పొంద వచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఆడపిల్లల భవిష్యత్తుకు వసుదైక కుటుంబం భరోసా



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పేద అనాథ మెరిట్ ఆడపిల్లల భవిష్యత్తుకు వసుదైక కుటుంబం ఫౌండేషన్ భరోసాగా నిలుస్తోందని జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిబాబు ప్రశంసించారు. ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని స్కౌట్స్ అండ్ గైడ్స్ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 55 మంది విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు, సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. 2022 నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొత్తం 500 సైకిళ్లు, వాటిలో శ్రీకాకుళం జిల్లాలోనే 150 సైకిళ్లు అందజేశామని వసుదైక కుటుంబం జిల్లా సమన్వయకర్త పూజారి హరిప్రసన్న తెలిపారు. కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఈసారి 25 సైకిళ్లు, క్రేజీబీ సంస్థ సౌజన్యంతో 32 మందికి నెలకు వెయ్యి రూపాయల స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారులు ఆర్. విజయకుమారి, పి. విలియమ్స్, డిసిసిబి సెక్రటరీ సంజీవరావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ నల్లా కుమారస్వామి, ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, మండల విద్యాశాఖాధికారులు సుజాత, కృష్ణ, దాలినాయుడు, వాగ్దేవి, స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ గెడ్డాపు రాజేంద్రప్రసాద్, హెచ్ఎం బల్ల కంటయ్య, వసుదైక కుటుంబం ప్రతినిధులు కొల్లి ఈశ్వరరావు, సత్యం, లాభాల గుణశేఖర్, గోపాలశెట్టి సాయికుమార్, రావాడ పాపారావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞానం ప్రజల్లో విస్తరించేలా కృషి చేయాలి

## : జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రజల్లో న్యాయ విజ్ఞానం విస్తరించేలా పారా లీగల్ వాలంటీర్లు చురుకుగా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. చట్టాలపై అవగాహన కల్పించి, న్యాయం అందరికీ చేరేలా పనిచేయడం వీరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా న్యాయ సేవా సదన్‌లో ఎంపికైన పారా లీగల్ వాలంటీర్లకు మంగళవారం ఒక రోజు ఓరియెంటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా న్యాయ నిపుణులు భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు, నల్సా (జాతీయ న్యాయ సేవా సంస్థ) ప్రజలకు అందించే పథకాలు, పారా లీగల్ వాలంటీర్ల చేయాల్సినవి-చేయకూడనివి వంటి అంశాలపై విపులంగా వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అన్నెపు భువనేశ్వర్‌రావు, జి.ఇందిరా ప్రసాద్ అడ్వకేట్, కె.ఆఫీసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం యూరియా సరఫరాలో విఫలం...

## - రైతుకు అగచాట్లు పడుతూనే ఉన్నారు



**పాతపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై కాలం గడుస్తున్న, రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎరువుల కొరత అనే మాట ఎక్కడా వినిపించలేదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, దీనివల్ల చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అవసరమైన యూరియా కోటాను తెప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ వ్యవస్థ, అధికారులు ఉన్నప్పటికీ, రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని, గంటల తరబడి బారులు తీరాల్సి వస్తోందని అన్నారు. ఈ పరిస్థితి రైతులు తీవ్ర ఆందోళనలో పడేసిందని, బ్లాక్ మార్కెట్ దందా పెరిగిపోవడంతో రైతులు నిస్సహాయంగా మిగిలిపోయారని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రంలో యూరియా కొరత ఉన్న విషయాన్ని అంగీకరించారని గుర్తు చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే దీనిపై దృష్టి సారించి రైతులకు కొరత లేకుండా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.

# ఐ ఎం ఎల్ కొత్త డిపో టెక్కలిలో ఏర్పాటు ఉపసంహరించాలి..



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం టెక్కలిలో కొత్త డిపో ఏర్పాటు రద్దు చేయాలని, ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోకు భూములిచ్చిన దళిత కార్మికుల పొట్టకొట్టవద్దని సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి. హెచ్.అమ్మన్నాయుడు పి. తేజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలిలో మరో మద్యం డిపో ఏర్పాటుకు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపో కార్మికులు కుటుంబ సభ్యులతో శ్రీకాకుళం ఆర్%ఁబి బంగ్లా నుండి ప్రదర్శనగా కలెక్టరేట్ కు చేరుకొని కుటుంబ సభ్యులతో ధర్నా నిర్వహించారు. ఐఎంఎల్ డిపో కార్మికుల పోరాటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు హాజరై మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ధర్నాలో వారు మాట్లాడుతూ ఐఎంఎల్ డిపో కార్మికులు టెక్కలిలో కొత్త డిపో ఏర్పాటు రద్దు చేయాలని వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఎచ్చెర్ల గ్రామంలో దళిత కుటుంబాలు నుండి జాతీయ రహదారి ప్రక్కన కోట్లాది రూపాయలు విలువ చేసే 4 ఎకరాలు భూమిని ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఎచ్చెర్లలో బాటిలింగ్ యూనిట్ ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వం భూములిచ్చిన దళిత కుటుంబాలకు చెందిన కార్మికులుగా, హమాలీలుగా 80మంది లోడింగ్, అన్ లోడింగ్ పనులు పనిచేస్తూ రోజు వారీ వచ్చే ఆదాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఒక డిపో ద్వారా కొనసాగుతున్న దాన్ని నేడు జిల్లా నుండి 8 మండలాలు ప్రక్క జిల్లాలకు వెళ్ళినా కూడా డిపో విడగొట్టి ఇప్పుడు కొత్తగా టెక్కలిలో మరో డిపో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.జిల్లా ప్రజలు మంత్రికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి నీరు అడుగుతున్నారు తప్ప బీరు అడగడం లేదని అన్నారు. ఎచ్చెర్లలో ప్రభుత్వ సొంత గోడౌన్ ద్వారా మద్యం సరఫరా చేస్తుంటే అదనంగా టెక్కలిలో మరో ప్రైవేట్ గోడౌన్ అద్దెకు తీసుకొని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తేది:08.07.2025న ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని విమర్శించారు. దీని వలన టెక్కలిలో గోడౌన్ కు ప్రభుత్వం అద్దె చెల్లించాలని, అదనపు సిబ్బందిని నియమించాలని నెలకు లక్షలాది రూపాయలు ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని అన్నారు. మరో వైపున ఎచ్చెర్ల డిపో పైనే ఆధారపడిన ఉపాధి పొందుతున్న 80 దళిత, పేద కుటుంబాలకు చెందిన హమాలీలకు తగినంత ఆదాయం లేక కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. కింజరాపు.అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖా మంత్రిగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తికి, పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలి గానీ భూములిచ్చిన దళిత కార్మికుల ఉపాధి దెబ్బతీసేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేసారు. ఎచ్చెర్ల ఐయంఎల్ డిపోను విడదీసి టెక్కలి మండలం తిర్లంగి గ్రామంలో అదనంగా మరో మద్యం డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు వెంటనే రద్దు చేసి ఎచ్చెర్ల డిపోను యధావిధిగా కొనసాగించి దళితులు,పేదలుగా ఉన్న హమాలీల ఉపాధిని కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. హమాలీల పోరాటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్. వి.రమణ పట్టణ కన్వీనర్ ఆర్. ప్రకాశరావు పాల్గొని మద్దతు తెలియజేశారు ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కి యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బి. రామలక్ష్మి,ఎల్.పద్మ, డి.మాధవి, బి. రాజులు, ఎస్.రాజ్యలక్ష్మి, టి. చిన్నమ్మడు,ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపో హమాలీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.బంగారాజు నాయకులు టి.రామారావు, ఎన్.సురేష్, ఎన్.రమణ, బోనెల.రాము, పి.రామారావు, ఎల్.సీతారాం, ముద్దాడ.రాజు, కె.వి రమణ, ఎస్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టని యెడల పంచాయితీ కార్యదర్శులపై చర్యలు

**: ఎండిఓ ఎన్. సీతారామస్వామి**



**రావికమతం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టని పంచాయతీల సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఎండిఓ ఎన్. సీతారామస్వామి మంగళవారం హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ సర్వేలో మండలంలో 12 పంచాయతీలలో పారిశుధ్య పనులు అధ్వానంగా ఉన్నాయని ఆయా గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు . మండలంలో 28 పంచాయతీలకు గాను చీమలపాడు గుడ్డిప గర్నికం,జడ్. కొత్తపట్నం జడ్. బెన్నవరం, గుడివాడ తదితర పంచాయతీల ప్రజలు ఐవి ఆర్ ఎస్ సర్వేలో పారిశుధ్య పనులు జరగలేదని తెలిపారన్నారు. ఈ మేరకు ఈ పంచాయతీల కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి ,పారిశుధ్య సిబ్బందిచే గ్రామాలలో అన్ని విధులు శుభ్రం చేయాలని ఆదేశాలుజారీ చేశామన్నారు. గర్నికం పంచాయతీ పారిశుధ్య పనులు మరింత అధ్వానంగా ఉన్నాయని పూర్తిగా చేయలేదని ఆగ్రామ ప్రజలు ఫిర్యాదులు చేశారని తెలిపారు ఈ మేరకు తాను స్వయంగా ఈ పంచాయతీ పర్యటించి వీధులను శుభ్రం చేయించమన్నారు. ఇకపై పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య పనులు చేపట్టాల్సిన ప్రాంతాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని దానికి అనుగుణంగా పని చేయించాలన్నారు. తనతోపాటు ఈఓపీఆర్డి దాలి నాయుడు కూడా ఈ 12 పంచాయతీలో పర్యటించి పది రోజుల్లో పారిశుధ్య పనులు మెరుగు అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో 28 పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు 2 కోట్ల 90 లక్షల నిధులు విడుదల అయినందున పారిశుధ్య కార్మికులకు విధిగా ప్రతినెల జీతాలు ఇవ్వాలని కార్యదర్శులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చేమని సీతారామస్వామి చెప్పారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన అన్ని పనిముట్లు పంచాయతీ నిధులతో సమకూర్చుకోవాలని వీటి ద్వారా పారిశుధ్య పనులు చేయించాలని వివరించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ చేసిన వారికి కళ్లద్దాలు, పండ్లు పంపిణీ



**మునగపాక, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక సంతబయల రామాలయం వద్ద శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం వారిచే కంటి ఉచిత వైద్య శిబిరం ఈనెల ఏడో తేదీ మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ స్వాతి ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో, 32 మందిని కంటి ఆపరేషన్ నిర్వహించి ఈరోజు మునగపాక వచ్చిన పేషెంట్స్ కి బ్రెడ్లు పండ్లు పెంటకోటవిజయ్ స్వాతి చేతుల మీదగా పంపిణీ చేశారు,ఈ కార్యక్రమం మునగపాక టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ స్వాతి సమక్షంలో జరిగినదిఈ కార్యక్రమంలో విల్లూరి నాయుడు, ( నెట్ )విల్లూరి సోమనాయుడు,పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నూకనరసింగరావు క్లస్టర్ ఇంచార్జ్ కాంగ్రెస్ శంకర్ యూనిట్ ఇంచార్జ్ మద్దాల కృష్ణ ఆదారి జగన్నాధ రావు ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామ్ మూర్తి విల్లూరు సేకరమ్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు ఈ పేషెంట్స్ ని డాక్టర్ పైల వెంకట లక్ష్మి గారు తనిఖీ చేయడం జరిగినది.

## చలో విజయవాడ విజయవంతం చేయాలి



**రావికమతం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** చలో విజయవాడ కార్యక్రమాన్ని ఆటో డ్రైవర్లు విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి వి. సత్యవతి కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ఏడాదికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని, డిమాండ్‌తో ఈనెల 18న విజయవాడలో మహాధర్నా తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు అందరూ హాజరు కానున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి అత్యధికంగా డ్రైవర్లు తరలి వెళ్లాలని ఆమె కోరారు.

## తడి పొడి చెత్త సేకరణపై దృష్టి పెట్టండి

**- డీజీపీవో సందీప్**



**మునగపాక, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో వాటర్ పెల్లి గ్రామంలో డి జి పి ఓ ఈ సందీప్ మంగళవారం గ్రామంలో పర్యటించారు, తడి పొడి చెత్త సేకరణ పై పంచాయతీ సిబ్బంది దృష్టిపెట్టాలని, ఐ వి ఆర్ యస్ కాల్స్ ద్వారా వాడ్రాపల్లి గ్రామం వెనకబడి ఉన్నదని అన్నారు, అలాగే ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,మంచినీరు కుళాయిల ద్వారా పూర్తిస్థాయిలో రావడంలేదని, పైపులైన్లు మరమ్మతులు గురి కావడంతో త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నామని ప్రజలు డిపిఓ కు తెలిపారు, దీనిపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు,ప్రజలకు ఇంటి పరిసరాల లో మురుగునీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావు, సర్పంచ్ కాంగ్రెస్ నూకరాజు, కార్యదర్శి త్రినాధ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య వైద్యంపై కూటమి ప్రభుత్వం కుట్ర

**- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి - పేద వైద్య విద్యార్థులకు తీవ్ర అన్యాయం - వైయస్సార్సీపి జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షుడు కె.వి.రమణ విమర్శ**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** డాక్టర్ కావాలనే పేద విద్యార్థుల కలలను నాశనం చేసేందుకు కుటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, జిల్లా వైఎస్సార్ సిపి ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షుడు కె.వి. రమణ విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్య విద్యకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, పేద విద్యార్థులకు మేలు చేసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటీకరించాలని కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం కక్షసాధింపుల్లో భాగంగా ప్రభుత్వ రంగంలోని 17 వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. తొలి దశలో మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని కాలేజీలను, రెండో దశలో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, కళాశాలల ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఆయా మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం కాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, అప్పటి ప్రభుత్వ హయాంలోనే 5 మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సైతం ప్రారంభించారన్నారు. నంద్యాల, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీల్లో 2023 – 24లో ప్రారంభం కాగా, గతేడాది పాడేరు వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభించారన్నారు. గడిచిన ప్రభుత్వంలో రూ.8,450 కోట్లతో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టగా, అన్నింటినీ ప్రైవేటుకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేదలకు విద్యను ఎలా దూరం చేస్తున్నారనడానికి నిదర్శనంగా ఈ వ్యవహారం నిలుస్తుందని కె.వి.రమణ ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ విధానం అంటూ కూటమి నాయకులు నిస్సిగ్గుగా పొంతనలేని మాటలతో ప్రజలను మోసం చేయడమేనని, ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా వ్యతిరేకించాలని కె.వి రమణ అన్నారు.

## మా రోడ్డుని అడ్డుకోవద్దు మహాప్రభువు : రైతులు నిరాశన



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** దుప్పుతూరు సచివాలయం ముఖద్వారం,ఆర్చి నుండి, దుప్పితూరు గ్రామానికి వెళ్లే రోడ్డు మరియు రైతు కుంబాలకు మరియు దుప్పితూరు గ్రామ ప్రజలకు, విద్యార్థులు కు అందరికీ కూడా ఈ రోడ్డు చాలా అవసరం, మా గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరావుకి ఈ రోడ్డుకు ఇరు ప్రక్కన ఆయనకు ఒక సెంటు భూమి లేకపోయినా,అధికార పార్టీ అండదండలతో ఈ రోడ్డు అడ్డుకోవడం చాలా దౌర్భాగ్యం అని అలాగే ఈ ప్రాంత రైతులందరూ రోడ్డు వెయ్యమని స్థానిక దుప్పితూరు గ్రామం అయినటువంటి ఎలమంచిలి నియోజవర్గ టిడిపి ఇన్చార్జి మరియు రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావుని రైతులు కలవడం జరిగింది, మా గ్రామ సర్పంచ్ అయిన దేశంశెట్టి శంకరరావుని మా గ్రామ రైతులందరూ కలవడం జరిగినది, సర్పంచ్ని రైతులు అందరూ మీరు తీర్మానం ఇస్తే దగ్గరుండి రోడ్డు వేస్తానని, రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు రైతులకు హామీ ఇచ్చారు, మా రైతులందరికీ ఆయన మాట ఇచ్చి ప్రకారంగా సర్పంచ్ని రైతులందరూ పంచాయతీ తీర్మానం కోరగా సర్పంచ్ గ్రామానికి రైతులందరికి ఉపయోగపడుతుంది అని ఈ రోడ్డు పూర్తిగా శిధిలమైపోయిందని చెప్పేసి సర్పంచ్ పరిశీలించి ఈ రోడ్డు రైతులకు అవసరమని గ్రామ పంచాయతీ తీర్మానం చేసి టిడిపి ఇన్చార్జి మా గ్రామ పెద్దలు ప్రగడ నాగేశ్వరావుకి మా గ్రామ రైతులందరూ కలిసి ఆ తీర్మానం గ్రామ సర్పంచ్ గ్రామ రైతులు ఇవ్వడం జరిగింది, ఆ రోడ్డు గతంలో సర్పంచ్ అయిన ప్రగడ రాము తనయుడు 2013 నాణ్యత లోపంతో ప్రగడ జూనియర్ నాగేశ్వరావు, అధికారులు కుమ్మక్కై నాణ్యత లోపంతో సి.సి రోడ్డు వేయడం జరిగింది ఇప్పుడు ఆ రోడ్డు పూర్తిగా శిధిలమైపోయింది కావునలి

గ్రామ పంచాయతీ తీర్మాన్నాం ఇచ్చారు, ప్రతీ రోజు స్కూల్ బస్సులు ఈ రోడ్డు నుండి దుప్పితూరు గ్రామానికి వెళ్ళి పిల్లలు స్కూల్ కి వేస్తూ ఉంటారు,

ఇంత అవసరమైన ఈ రోడ్డు లిఅధికార దాహంతో అడ్డుకోవడం చాలా దుర్మార్గమని రైతులు ఈరోజు రోడ్డు మీద నిరసన వ్యక్తం చేశారు తక్షణమే ఈ రోడ్డు పూర్తి చేయాలని టిడిపి ఇన్చార్జ్ అయిన ప్రగడ నాగేశ్వరావుని రైతులు కోరారు.

# ప్రాంతీయ పశువైద్యశాల సందర్శించిన డాక్టర్ సిహెచ్ సింహులు



**పాతపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతి ఒక్క పశు పోషకుడు తప్పనిసరిగా వినియోగించు కోవాలని పశు సంవర్ధక శాఖ ,టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు పిలుపునిచ్చారు .సారవకోట పాతపట్నం మండలాల్లో జరుగుతున్న టీకాలు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో గల 16 మండలాల్లో ఈ యొక్క గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 15 నుండి అక్టోబర్ 15 వరకు జరుగుతుందని, నాలుగు మాసాలు దాటిన పశువులన్నిటికీ ఈ టీకా వేయించుకోవాలని చెప్పారు. ప్రతి మండలంలో పశు వైద్య సిబ్బంది టీములుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో ఈ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధి సోకిన పాడి పశువుల పాలు గాని ,పాల ఉత్పత్తులు గాని విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండదని చెప్పారు. అలాగే వ్యాధి సోకిన పాడిపశువులో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, పనిచేసే పశువుల్లో పని సామర్థ్యం పూర్తిగా తగ్గుతుందని ,అందువలన పాడి రైతు ఆర్థికంగా ఎక్కువ నష్టపోతాడని చెప్పారు. కనుక ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు, సంచార పశువైద్య సేవల డాక్టర్ కిరణ్ ,సిబ్బంది మోహన్ నారాయణ ,తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన..



**నరసన్నపేట, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఓ 3 రూపంలోని ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో ఈ ప్రదర్శన చేశారు. పర్యావరణ కాలుష్యం వాయు కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్యం నిరోధించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని విద్యార్థులు ఈ ప్రదర్శన ద్వారా తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒకలా రతనమాల, ఉపాధ్యాయులు కింజరాపు లక్ష్మణరావు, కేశవరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొగడవిల్లిలో గిరిజనుల హక్కులపై అవగాహన



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** గిరిజనులు హక్కులు చట్టాలను అవగాహన కలిగి ఉండాలని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సభ్యులు చిరంజీవి అన్నారు.మంగళవారం మెలియాపుట్టి మండలంలోని కేరాసింగి పంచాయితీ పొగడవెల్లి గ్రామంలో గిరిజన హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గిరిజనుల హక్కులు చట్టాలపై అవగాహన కలిగిస్తున్నామన్నారు. గిరిజనులకు అటవీ హక్కులు ఏవిధంగా వర్తిస్తాయో తెలిపారు. పోడుపట్టాలు పొందడం. రికార్డ్స్ ఆఫ్ రైట్స్ అంటే ఏమిటి, వాటి ఉపయోగాలు తెలియ జేశారు. పలు హక్కుల కొరకు ధరఖాస్తులు ఎలాచేసు కోవాలో తెలిపారు. అదేవిధంగా సంస్థ పంపిణీ చేసిన విత్తనాలు, వస్తువులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విస్తీర్ణం పక్రమంగా ఉందోలేదో లేడటానికి ఉపయోగపడే యాప్ ను గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు చిరంజీవి, నాగరాజు, రంగారావు. సమన్వయకర్త జగన్, మొబలైజర్లు కళ్యాణి, హరిశ్చంద్రరావులతో పాటుగా గిరిజనులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓజోన్ డే



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు ఆధ్వర్యంలో ఓజోన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 3 ఆకారంలో ఏర్పడి, చూపరులకు అబ్బురపరచారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం సిబ్బందికి షోకాజు నోటీసులు సారవకోట ,సెప్టెంబరు 16 మేజర్, న్యూస్ :సారవకోట మండలం గొర్రె బంధ గ్రామపంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గత ఏడాది 2024 ఏప్రిల్ నెల నుండి ఈ ఏడాది 2025 మార్చి నెల వరకు ఈ నిధుల నుండి చేయించిన కొన్ని రకాల పనులలో అవినీతి అక్రమాలు అవకతవకలు జరిగిన కారణంగా ఫీల్డ్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్స్ టెక్నికల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సు ఏపీవో వరకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ షాకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఈ అవకతవకులపై కొన్ని రోజుల క్రితం ఏపీడీ లోకేష్ విచారణ క్షేత్రస్థాయిలో చేపట్టి నివేదిక ఉన్నత స్థాయి అధికారులకు అందజేశారు టెక్నికల్ అసిస్టెంట్ దామోదరంపై ముందుగా గొర్రె బంధ గ్రామస్తులు బోర మధుసూదనరావు తో ఆరుగురు పథకం ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో సారవకోట వారికి ఫిర్యాదులు చేయగా డిడబ్ల్యూఎంఏ శ్రీకాకుళం కార్యాలయంకు సరెండర్ చేసి తగు చర్యలు కోసం ఎంపీడీవో రిపోర్ట్ చేయడమైనది.

## జిల్లా స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు..



**పోలాకి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్ లో జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. పి ఝాన్సీ, ఎం. తను శ్రీ, రన్నింగ్ పోటీలలో ప్రథమ తృతీయ స్థానాన్ని సాధించినట్లు ఆమె అన్నారు. వీరు ఇరువురిని పాఠశాలలో మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎం. నీ లం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఉపసర్పంచ్ కృష్ణబాబు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ జగన్నాథపురం వీధి సిసి రోడ్డు పనులను ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు మంగళవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం బీసీ గ్రాంట్ నిధుల నుండి ఈ రోడ్డు నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు కేటాయించారు. సూరపు రత్నాలమ్మ ఇంటి నుండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఉపసర్పంచ్ కృష్ణ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు తమడాన బాల, మాజీ ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ, కోట అప్పలస్వామి, ధర్మాన వెంకటరమణ, సూరపు సురేష్ వీధివాసులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అచ్చుతాపురం సెప్టెంబర్16, మేజర్‌న్యూస్:** ఆర్అండ్ బి రోడ్డు విస్తీర్ణంలో భాగంగా నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ రాజశేఖర్,ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అచ్యుతాపురం సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే కె.వి లైన్లు మార్చడం వలన మోసయ్యపేట, చోడపల్లి, రామన్నపాలెం, కొత్తూరు మోసయ్యపేట, భోగాపురం రోడ్,ఎస్టిబిఎల్ కాలనీ,ఎలమంచిలి రోడ్డు,గాజువాక రోడ్డు, అనకాపల్లి రోడ్డు, పూడిమడక రోడ్డు గల ప్రాంతాలకు బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# ఘనంగా శ్రీ చోడమాంభిక అసోసియేషన్ వార్షికోత్సవం

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం లోగల చోడమాంభిక ఆలయం వద్ద శ్రీ చోడమాంభిక మైక్ అండ్ లైటింగ్, టెంట్ హౌస్, డెకరేషన్ ఓనర్స్ అసోసియేషన్ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేచి చోడమాంభిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చోడమాంభిక మైక్ అండ్ లైటింగ్, టెంట్ హౌస్, డెకరేషన్ ఓనర్స్ అంతా కలిసి వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అసోసియేషన్ వారికి ఎటువంటి అవసరం ఉన్నా నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అసోసియేషన్ ఓనర్స్ అంతా కలిసి ఆనందంగా గడుపుతూ పలు అంశాలపై చర్చించు కోవడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు జి శివ,ప్రెసిడెంట్ వై మురళి,వైస్ ప్రెసిడెంట్



కె.కోటిబాబు,సెక్రటరీ పి మణిశ్వరరావు,జాయింట్ సెక్రటరీ ఎస్ మత్స్యరాజు,క్యాషియర్ ఐ నర్సింగరావు, సలహాదారులు ఏ కన్నారావు,ఎస్ అప్పారావు, రామకృష్ణ, డైరెక్టర్లు నరేష్,అప్పలనాయుడు, భాసు,శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాహన మిత్ర లబ్ధిదారుల ధ్రువీకరణ బుధవారం లోగా పూర్తి చేయాలి

**– ఎండిఓ సీతారామస్వామి**



**రావికమతం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్:** వాహన మిత్ర లబ్ధిదారుల ప్రస్తుత స్థితి పై తనిఖీ చేస్తున్నామని ఎండిఓ ఎన్. సీతారామస్వామి మంగళవారం తెలిపారు. మండలంలో గతంలో వాహన మిత్ర పథకంలో 358 మంది లబ్ధి పొందారని చెప్పారు. వీరందరి ప్రస్తుత స్థితి, వాహనాలు పరిస్థితి, ఆటో సర్వీస్ ద్వారా ఉపాధి పొందుతున్నారా తదితర వివరాలను సేకరించి వాహన మిత్ర యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశాలు వచ్చేయన్నారు. డివిజనల్ డెవలప్మెంట్ అధికారులు మంజులవాణి, నాగలక్ష్మి ఆదేశాల మేరకు లబ్ధిదారుల జాబితాను సచివాలయాల వారిగా వేరుచేసి పంపమన్నారు. సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని లబ్ధిదారుల ను సంప్రదించి వాహన మిత్ర యాప్ లో పేర్కొన్న వివరాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. బుధవారం నాటికి ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది తనిఖీ చేసిన వివరాలలో కొన్నింటిని తాను తనిఖీ చేసి ధ్రువీకరించాల్సిందని ఎండివో తెలిపారు.

# 24 గంటలలో చైన్ స్నాచింగ్ దొంగలను పట్టుకున్న పట్టణ పోలీసులు

**నర్సీపట్నం, సెప్టెంబరు 16, మేజర్‌న్యూస్:** సోమవారం ఉదయం సుమారు ఉదయం 7 7 గంటల సమయంలో పెదబొడ్డేపల్లి పంచాయతీ ఆఫీస్ దగ్గరలో గల ఉద్దండం దేవుడులమ్మ, వయసు సుమారు 60 సం రాలు అను ఆమె ఇంటి పెరట్ల బ్రష్ చేస్తున్న సమయంలో ఆమె వెనుక నుండి ఒక ఆమె తన మెడలోని పుస్తులు త్రాడు లాగుకొని వెళ్తున్న ఆమెను ఆపే క్రమంలో సదరు దేవుడులమ్మ క్రింద పడి తలకు దెబ్బ తగిలింది అని నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. వెంటనే ఆమె అక్కడ నుండి పుస్తులు త్రాడు పట్టుకొని పారిపోయింది అని దేవుడులమ్మ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందిందని తెలిపారు. దేవుడులమ్మ పిర్యాదు పై తే.దీ:-15-09-2025 న చైన్ స్నాచింగ్ దొంగతనం కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తు చేశామని అందులో భాగంగా మంగళవారం కేసుపై విచారణ మొదలుపెట్టి 24 గంటల్లోపు ముద్దాయిను అరెస్టు చేశామని తెలిపారు. మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు కేసులో ముద్దాయిలు అయిన గండి దుర్గా భవాని, 26 సం.లు, కులం: అగ్నికుల క్షత్రియ, టిఫిన్ షాప్, పంచాయతీ ఆఫీసు దగ్గర, పెద్దబొడ్డేపల్లి, మరిడిమాంభ కాలనీ, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం టౌన్ . బంటు భాస్కరరావు,, 31 సం.లు, కులం కాపు,



చెట్టుపల్లి గ్రామం, నర్సీపట్నం మండలం చెందిన వారిని ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర లో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 28.530 గ్రాములు బరువు గల జత శతమానాలతో ఉన్న బంగారు త్రాడును రికవరీ చేసి, వారిని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించడ జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

# తారువలో స్మార్ట్ కార్డులు పంపిణీ

**దేవరాపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తారువ గ్రామంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



మూర్తి ఆదేశాల మేరకు మంగళవారం గ్రామ టిడిపి అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉయ్యాల చింతగడ్డ కాలువ డైరెక్టర్ రెడ్డి అశోక్ కుమార్, రాము, సత్యనారాయణ, కోపరేటివ్ డైరెక్టర్ అప్పలనాయుడు చేతుల మీదుగా స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు, అవకతవకులు లేకుండా స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అదేవిధంగా మండలంలోని వాలాబు, వెంకట్రాజపురం, తెనుగుపూడి గ్రామాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మరాజుపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**మునగపాక, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ రైస్ కార్డులను ప్రభుత్వ పథకాలలో, మరియు ఏ సంస్థలకైనా , కార్యాలయాలలోనైనా, గుర్తింపు కార్డుగా వినియోగించుకోవచ్చని, యు ఆర్ కోడ్ స్కాన్ చేసిన యెడల కుటుంబ సభ్యుల వివరాలు తెలుస్తాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, వీఆర్వో కె రమేష్, కూటమి నాయకులు బివి రమణ, బివి రమణ బ్రదర్, దొడ్డి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాల సందర్శించిన డాక్టర్ సిహెచ్ నరసింహులు



**పాతపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రతి ఒక్క పశు పోషకుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని పశు సంవర్ధక శాఖ ,టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు పిలుపునిచ్చారు .సారవకోట పాతపట్నం మండలాల్లో జరుగుతున్న టీకాలు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లో గల 16 మండలాల్లో ఈ యొక్క గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 15 నుండి అక్టోబర్ 15 వరకు జరుగుతుందని, నాలుగు మాసాలు దాటిన పశువులన్నిటికీ ఈ టీకా వేయించుకోవాలని చెప్పారు. ప్రతి మండలంలో పశు వైద్య సిబ్బంది టీములుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో ఈ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధి సోకిన పాడి పశువుల పాలు గాని ,పాల ఉత్పత్తులు గాని విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండదని చెప్పారు. అలాగే వ్యాధి సోకిన పాడిపశువులో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, పనిచేసే పశు వుల్లో పని సామర్థ్యం పూర్తిగా తగ్గుతుందని ,అందువలన పాడి రైతు ఆర్థికంగా ఎక్కువ నష్టపోతాడని చెప్పారు .కనుక ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు, సంచార పశువైద్య సేవల డాక్టర్ కిరణ్ ,సిబ్బంది మోహన్ నారాయణ ,తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు - పచ్చదనమే ముద్దు



**పలాస, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో గల చిన్నబడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వద్దు... పచ్చదనమే ముద్దు.. అనే దృశ్య నాటిక.. ప్రదర్శించారు.ఈసందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్ లో భాగంగా ఓజోన్ పొర రోజు రోజుకి దెబ్బతింటుందని అన్నారు.దీనికి ప్రధానంగా కాలుష్యం పెరిగిపోవడం,వాహనాలు వాడకం,ఏసీలు, ఫ్రిజ్ లు,పరిశ్రమల నుంచి రసాయనాలు విడుదల,ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడమే కారణమని అన్నారు.వీటన్నిటిని సమతుల్యం చేయడానికి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించాలని కోరారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రావు,ఉమా మహేశ్వరరావు,గోవిందరాజులు,చింతాడ వెంకట నగేష్,షణ్ముఖరావు, మన్మధరావు,జయలక్ష్మి, దుర్గారావు,పలాస యూత్ అసోసియేషన్ నక్క అనిల్ కుమార్,గ్రీన్‌ఆర్మీ సభ్యులు కె నాగేశ్వరరావు తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలు



**పలాస, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పలాసలో నిర్వహించిన డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలు అలరించాయి.పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలను ఏపీటీపీసీ చైర్మన్ వజ్జబాబురావు పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు.బ్యాడ్మింటన్,ఖోఖో, వాలీబాల్ అంశాలలో క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఇందులో జోగ మల్లేశ్వరరావు,డొక్కరి శంకరరావు,కొరికాన శంకర్రావు,టి.రవిశంకర్ గుప్తా,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. రాజ్యలక్ష్మి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తారక్,డివిజన్ స్థాయి కోఆర్డినేటర్ పి.తవిటయ్య,రాష్ట్ర అథ్లెటిక్స్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కే హరిబాబు,జిల్లా టెన్నికాయిట్ సంఘం అధ్యక్షుడు,కార్యదర్శి మల్లా సంతోష్ కుమార్,ఎస్.వి.జోగారావు,వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్ పద్మలోచనం,కే పి రెడ్డి,పి.గజేంద్ర,ఎస్ రామారావు,ఎస్ చంద్రశేఖర్,బి శంకర్రావు,ఆర్.శ్రీనివాసరావు, జి లోకేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## బాలుడు అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు



**పలాస, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శివాజి నగర్ కు చెందిన గజపతి సందీప్ అనే ఏడవ తరగతి చదువుతున్న బాలుడు అదృశ్యమయ్యాడని శివాజీ నగర్ కు చెందిన చెందిన కొర్రాయి సుజాత అనే విహహితురాలు మంగళవారం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాశీబుగ్గ సి.ఐ. పి.సూర్యనారాయణ తెలిపిన కధనం ప్రకారం ఫిర్యాది అయిన సుజాత టైలరింగ్ చేసుకుంటూ తన భర్తతో కలిసి శివాజీ నగర్ లో నివాసం ఉంటున్నారు.తన భర్త సోదరికి ఒరిస్సా బంతి సిరిపుర్కు చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు.ఆయన అనారోగ్యంతో మృతి చెందడంతో వారి యొక్క ఇద్దరు పిల్లలు సుజాత వద్ద ఉంటూ చదువుకుంటున్నారని తెలిపారు. అయితే ఇద్దరు పిల్లలలో గజపతి సందీప్ కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు.స్కూల్ కు సరిగా వెళ్లకుండా,ఇంటికి సమయానికి రాకపోవడంతో బాధితురాలు ఇటీవల మందలించడం జరిగిందని తెలిపారు.దీనితో సందీప్ ఈ నెల 14వ తేదిన బట్టలు సర్దుకొని ఇంటి నుంచి వెళ్లిపోయాడని, సందీప్ ఇంటి నుంచి బయలకు వెళ్లిన సమయంలో నీలం రంగు ప్యాంట్, ఎరుపు రంగు టీ షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు.సందీప్ అదృశ్యం పై కొర్రాయి సుజాత ఫిర్యాదు చేయడం జరిగిందని సిఐ సూర్యనారాయణ తెలిపారు.

## పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ ఉద్యోగులకు 1990 సంవత్సరము నుండి 2004 సంవత్సరం మధ్య నియమించబడిన విద్యుత్ శాఖ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం, వర్తింపజేయాలని,న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని విద్యుత్ ఉద్యోగులు కోరారు. మంగళవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో విద్యుత్ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఈ శ్రీనివాసరావు మాట్టాఆడుతూ.. ...గ్రేడ్-2 సచివాలయం జెఎల్‌ఎం లను రిగ్లర్ ఉద్యోగులుగా గుర్తిఆంచాలని, సమాన పనికి సమాన వేతం చెల్లించాలని కోరారు.పెన్షన్ విధానానన్ని క్రమబద్ధీకరణ చేయాలని అన్నారు. అదేవిధంగా పొరుగు సేవలలో పని చేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లను రెగ్యులైజ్ చేయాలని కోరారు. విద్యుత్ ఉద్యోగుల న్యాయపరమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ఐ డొంబురు, లైన్ మెన్ రాంబాబు, జెఎల్ ఎల్లు షిఫ్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కొత్తమ్మ తల్లి ఉత్సవాలు

### - టెక్కలి ఆర్‌డీవో ఎన్. కృష్ణమూర్తి

### అధికారులతో సమీక్ష సమావేశం





**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఈనెల 23 నుంచి 25 వరకు కొత్తమతల్లి ఉత్సవాలను, ఇటువంటి అవాంతరాలు కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని టెక్కలి ఆర్‌డీవో ఎన్. కృష్ణమూర్తి అన్నారు. ఆయన మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆదేశాలు మేరకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు.. మూడు రోజులు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కేంద్ర, రాష్ట్ర మంత్రులు అమ్మవారి దర్శనానికి వస్తున్న నేపథ్యంలో అధికారులంతా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ ఏడాది నుండి పురుషులు, మహిళల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. జాతర సందర్భంగా హెలికాప్టర్ టూరిజం నిర్వహించటం జరుగుతుందని దానికి సంబందించి అమ్మవారి ఆలయం ఎదురుగా ఒక ప్రైవేటు స్థలంలో హెలిప్యాడ్ గుర్తించటం జరిగిందన్నారు. అయితే టిక్కెట్ ధర మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్ణహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. రోజుకు 250 మంది మాత్రమే హెలికాప్టర్ రైడింగ్ జరుగుతుందని మూడు రోజులు సుమారు 1000 మంది మాత్రమే హెలికాప్టర్ ఎక్కే అవకాశం కలుగుతుందని దీనికి పెద్దలంతా అలోచించి తగు సహకారం అందివ్వాలని ఆయన కోరారు. డీఆర్‌డీఏ పీడీ ఆధ్వర్యంలో కొత్తపేట నుంచి కోటబొమ్మాళి పెద్ద చెరువు వరకు సుమారు రెండు కిలోమీటర్లు వరకు శోభయాత్ర నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్నదానం గురువారం మాత్రమే ఎక్కువ భక్తులకు అన్నదానం జరిపించటకు సన్నాహాలు చేశామని మరో రెండు రోజులు కూడా అన్నదానం చేయటానికి ఉన్నతాధికారుల ఆదేశాలుపై ఆదారపడి ఉంటుందని ఆయన అన్నారు. క్రీడామైదానంలో లేజర్‌షో వేయటం జరుగుతుందని అదే సమయంలో ఆ ప్రాంతంలోనే ఒక ఎకర ప్రాంతంలో ఆహారపదార్థాలు అందివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. మూడు రోజులు జరిగే ఉత్సవాలకు సుమారు రూ. 3 కోట్లు వరకు ఖర్చు అవుతుందని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేస్తే ఉత్సవాలకు మరింత బలం చేకూరుతుందని ఆయన తెలిపారు. అలాగే ఉత్సవాలకు సంబందించిన గోడ పత్రికను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యుష, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డ్వామాపీడీ సుధకార్‌బాబు, అరసవెల్లి డీసీ ప్రశాంత్ పట్నాయక్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, రోడ్లు భవనాలు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలకు సంబందించిన ఉన్నతాధికారులతో పాటు తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, అలయ పాలక కమిటి అద్యక్షుడు కె. చిన్నగోవింద్, టిడిపి నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నెలకు 15 వేలు నుంచి 20 వేలు వరకు ఆదాయాన్ని పొందవచ్చు



**పాతపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక మండలం గంగవాడ పంచాయతీ గోపాలపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రైతులకు ఏ టీ ఎం, ఏ గ్రేడ్, లైన్ షోయింగ్ , పైన శిక్షణ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ రైతులు వారికి ఉండే పొలంలో. 20 సెంటులలో నెలకు 15 నుంచి 20 వేల వరకు ఆదాయాన్ని పొందవచ్చు అది ఏవిధంగా అంటే ప్రధాన పొలంలో నాలుగడుగులు బెడ్స్ గా విభజించుకోవాలి ప్రతి బెడ్ కు బెడ్డు కు మధ్య ఒక అడుగు కాలువను అరడుగు లోతు కాలువను నిర్మించుకోవాలి ఎందుకు అంటే కాయగూరలు వ్యవసాయంలో ఆ కాలువలను నిండా నీరును నింపుట ద్వారా కాలువలలో ఉండే నీటి చెమ్మ పంటకు సరిపడను దానివలన నీటి ఆదా మరియు పంట ఎదుగుదల కూడా వచ్చును ఆ బెడ్స్ పైన గోరుచిక్కుడు బెండ తోటకూర గోంగూర పాలకూర ముల్లంగి క్యారెట్ బీట్రూట్ మొక్కజొన్న బంతి పంటలను ఒక పద్ధతిలో వేసుకోవడం ద్వారా ఒకే పొలంలో వైవిధ్యమైన పంటలు వేయటం ద్వారా పంట మార్పిడి జరుగును పంట ఏసిన 30 రోజుల నుంచి ఆదాయాన్ని నిరంతరం సంవత్సరం మొత్తం కూడా పొందవచ్చు అని వివరించారు. ఏ గ్రేట్ మోడల్ అంటే ప్రధాన పొలం గట్టును అయిదు అడుగులు ఎల్ షేప్ గా చేసుకొని ఆ గట్టు పైన ప్రధాన పంటలుగా అరటి మునగ బొప్పాయి కొబ్బరి కరివేపాకు మొక్కలను పెట్టుకొని ఆ గట్టు పైన పేజీ వంగ బెండ ఆకుకూరలు పెట్టుకోవడం ద్వారా రైతుకు ఒక సంవత్సరానికి 15 నుంచి 25 వేల వరకు ఆదాయాన్ని పొందవచ్చు మరియు వరిని లైన్ షోయింగ్ చేయటం ద్వారా సాధారణంగా ఒక ఎకరాకు 25 బస్తాలు వస్తే ఈ విధానం ద్వారా 35 నుంచి 40 బస్తాల వరకు ఆదాయాన్ని పొందవచ్చు అని ఫీల్డ్ లెవెల్ లో సిబ్బందికి రైతులకు ప్రాక్టికల్ గా వివరించారు ఈ కార్యక్రమానికి ఎంఎంటీయల్ సువర్ణ రాజు రేణుక ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు హాజరు కావడం జరిగింది.

## స్వస్థ నారి స్వసక్తి పరివార అభియాన్ ప్రోగ్రాం




**కొయ్యూరు, సెప్టెంబరు 16, మేజర్‌న్యూస్:** నేటి నుంచి అక్టోబర్ రెండవ తారీకు వరకు స్వస్థ నారి స్వసక్తి పరివార అభియాన్ ప్రోగ్రాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజేంద్రపాలెం పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు రాజేంద్ర పాలెం వైద్యాధికారి తెలిపారు. ఈ శిబిరాలలో మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు కొయ్యూరు మండలం లో పలు పంచాయితీ లలో నిర్వహించనున్నారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం అనే సమగ్ర ఆరోగ్య ప్రచార మరియు సేవా కార్యక్రమాలు ఈ రెండు వారాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరం ఆరోగ్యంపై అన్ని రకాల పరీక్షలు పీహెచ్సీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియం చేసుకోవాలని డాక్టర్ హేమంత్ కుమార్ సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భాగ్యవతి, హెచ్ వీ లక్ష్మి, భూలోక హెల్త్ అసిస్టెంట్లు ఏం ఎల్ హెచ్ పీ లు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలవలన గంజాయి సాగు నిర్మూలన....



**కొయ్యూరు, సెప్టెంబరు 16, మేజర్‌న్యూస్:** మండలంలోని మర్రివాడ పంచాయతి పరిధిలోని మారుమూల గిరిజన రైతులకు మంగళవారం మర్రివాడ రైతు భరోసా కేంద్రంలో రాజ్మా చిక్కుళ్ళు విత్తనాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విత్తనాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు 90 శాతం సబ్సిడీపై విత్తనాలు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు నిర్మూలనే ధ్యేయంగా, ప్రత్యామ్నాయ పంటగా రాజ్మా సాగు చేయాలని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గోలిసింగి సత్యనారాయణ, పలువురు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్వస్థ నారి, స్వ శక్తి పరివార్‌లో భాగంగా మహిళలకు మెరుగైన వైద్యం

### – నేడు పిహెచ్సి వద్ద వైద్య శిబిరం : వైద్యాధికారి శ్రీనివాస్



**రావికమతం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్:** స్వస్థ నారి, స్వశక్తి పరివార్( ఆరోగ్యకరమైన మహిళ, బలమైన కుటుంబం) కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మహిళలకు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళ మరియు శిశు అభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. 17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య శిబిరం నిర్వహించిన అనంతరం అక్టోబర్ 2 వరకు పిహెచ్సి పరిధిలో అన్ని సచివాలయ కేంద్రాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ శిబిరాల్లో మహిళలు, చిన్నపిల్లలు ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు ఈ వైద్య శిబిరాలకు మహిళలు, బాలింతలు, గర్భిణీలు, చంటి పిల్లలు లను తీసుకొచ్చే బాధ్యతను అంగనవాడి సిబ్బందికి, డ్వాక్రా సంఘాలు తీసుకోవాలని ఇప్పటికే కోరమన్నారు. ప్రసూతికి సంబంధించి వైద్య నిపుణురాలు గర్భిణీలకు వైద్య సహాయం అందిస్తారని వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.

## ఉప్పు వారం రైతుబంధు కేంద్రం వద్ద యూరియా కోసం రైతుల పడిగాపులు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** ఉప్పవరం రైతు భరోసా కేంద్రంలో యూరియా 267 కట్టలు రావడం జరిగింది కానీ ఇక్కడ చూస్తే సుమారు ఈ పరిధిలో వెయ్యి మంది రైతులు పంట పండిస్తున్నారు. ఈ కట్టలు అందరూ సర్దుకొని వ్యవసాయం చేయడం అనేది చాలా కష్టమైన పరిస్థితి గతంలో ఎప్పుడు కూడా రైతులు రైతు భరోసా కేంద్రం దగ్గర కాపలా కాయడం లేదు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు ఇప్పుడు రైతుల మీద ఉన్న చిన్నచూపు కారణంగా గంటల గంటల తరబడి ఎదురుచూస్తున్న పరిస్థితి వ్యవసాయం చేయడం వల్ల గిట్టుబాటు లేని పరిస్థితి ఉన్న సరే వ్యవసాయం చేస్తున్న రైతుల్ని ప్రోత్సహించవలసింది పోయి ఈ ప్రభుత్వం ఇంకా నిరాశ పరుస్తుంది ఇప్పటికైనా రైతుల పరిస్థితి అర్థం చేసుకొని యూరియా నిల్వలు పెంచాలని స్థానిక ఎం జగన్నాథపురం ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్ బాబు వైసీపీ మండల నాయకులు రవీంద్ర గారు రైతుల తరపున కోరుతున్నారు.

## స్పీచ్ థెరపీ..హియిరింగ్ క్లినిక్ – పేటవాసులకు సదవకాశం..

– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..



**నరసన్నపేట, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం నేతాజీ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి బాలాజీ స్పీచ్ థెరపీ హియరింగ్ క్లినిక్ ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో ఇటువంటి క్లినిక్ నిర్వహించడం తల్లిదండ్రులకు ఒక వరం లాంటిదని, మాటలు రాని చిన్నారులకు థెరపీ ద్వారా మాటల తెప్పించే విధానము అందుబాటులో తీసుకొచ్చిన డాక్టర్ నవీన్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రెండు సంవత్సరాలు నిండిన పిల్లలకు మాటలు రాకపోవడం, వినపడకపోవడం వంటి లోపాలు తల్లిదండ్రులు గుర్తించిన వెంటనే ఇలాంటి ఆసుపత్రులకు తీసుకువెళ్లి పిల్లల లోపాలను సవరించే కృషి చేయాలని, అటువంటి థేరఫీ విధానము నరసన్నపేట పట్టణంలో నేడు అందుబాటులోకి తీసుకురావడం నరసన్నపేట పరిసర ప్రాంత ప్రజల అదృష్టంగా ఎమ్మెల్యే అన్నారు. చిన్నారి తల్లిదండ్రులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రోణంకి కృష్ణ నాయుడు, గొద్దు చిట్టిబాబు, సాసు పల్లి కృష్ణబాబు, బోయిన సతీష్, బెవర రాము, జామి వెంకటరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు..

## కొణతాల చొరవతో ఎల్లయ్య గ్రోయిన్‌కు కోటి 19 లక్షలు నిధులు మంజూరు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవ తో అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో ఉన్న ఎల్లయ్య, గ్రోయిన్ ను పరిశీలించి ఈ ఈ గ్రోయిన్ కి కోటి 19 లక్షలు నిధులను మంజూరు చేయించారని సాగినీటి సంఘాల ప్రతినిధులు తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రైతులకు సాగునీరు అందించే నీటి వనరులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఇరిగేషన్ అధికారులు ను ఇష్టమేషన్లు తయారు చేయించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి డి ఎం ఎఫ్ నిధులునుండి కోటి 19 లక్షలు రూపాయలు మంజూరు చేయించారని అన్నారు. రైతులకు సాగునీరు అందించే కాలువలకు మీరు కేటాయించిన సుమారు రెండు కోట్ల 35 లక్షల రూపాయలు, జీవీఎంసీ పరిధిలో ఉన్న కాలువలకు సుమారుగా 50 లక్షల రూపాయలు నిధులతో అన్ని కాలువలను పూడిక తీయించడం అయిందని ఇప్పుడు రైతులందరికీ దమ్ములు చేసుకోవడానికి నీరు పుష్కలంగా పాడుతున్నాయని తెలియజేశారు.ఎల్లయ్య గ్రోయనకి కోటి 19 లక్షలు నిదు లు కేటాయించిన మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఈ సందర్భంగా అన్నారు.ఈ సమావేశంలో ఎల్లయ్య గ్రోయిన్ చైర్మన్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు తుమ్మపాల ఎంపీటీసీ జనసేన నాయకులు చదరం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి మండల అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసినాయుడు బాబి, గంగుపం జగదీష్, బంటు రవి, పులి కాలవ చైర్మన్ పిల్ల కొండయ్య నాయుడు, చెర్లోపల కాలవ చైర్మన్ బుద్ద తాతారావు, పీల సీతారాం,నీటి సంఘాల చైర్మన్లు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో 9 మందికి ఎంపీడీవోలుగా పోస్టింగ్స్

– ఆర్డర్స్ అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16 ,మేజర్‌న్యూస్:**మండల స్థాయిలో అధికారిక బాధ్యతాయుతమైన ఉన్నత స్థానానికి వెళ్తున్న, మండల పరిషత్ ఏవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు తమ పనితీరుతో పనిచేయున్న మండలానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ లో జరిగిన ఒక కార్యక్రమంలో నూతనంగా ఎంపీడీవోలుగా నియామకమైన వారికి నియామక పత్రాలను అందజేశారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు నర్సీపట్నం మండల పరిషత్ సూపర్డెంట్ గా పనిచేసిన బిహెచ్వి రమణబాబు జీకే వేది ఎంపీడీవో గా, సబ్బవరం మండల పరిషత్ ఏవో గా చేస్తున్న నారాయణరావు బుచ్చి పేట ఎంపీడీవో గా, జీకే వీధి డిప్యూటీ ఎంపీటీవో గా పనిచేస్తున్న ఓ మహేష్ రావికమతం ఎంపీడీవో గా, చీడికాడ డిప్యూటీ ఎంపీడివో గా పనిచేస్తున్న సిహెచ్ చంద్రశేఖర రావు కసింకోట ఎంపీడీవో గా, కోటవురట్ల సూపర్నెంట్ గా పనిచేస్తున్న చంద్రశేఖర రావును తిరిగి కోటవురట్ల ఎంపీడీవో గాను, అనకాపల్లి డ్రామా ఈవోగా పనిచేస్తున్న ఎంఎస్ శ్రీనివాసులను నాతవరం ఎంపీడీవో గానూ, పద్మనాభం డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న మీనా కుమారిని ఎస్ రాయవరం ఎంపీడీవో గాను, బుచ్చి పేట డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న విజయలక్ష్మిని పాయకరావుపేట ఎంపీడీవో గాను, పరవాడ డిప్యూటీ ఎంపీడివో గా పని చేస్తున్న కే ధర్మారావును మునుంచింగి పుట్టు ఎంపీడీవో గాను నియమిస్తూ నియామక పత్రాలను అందించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, యూనియన్ నాయకులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### రియల్ ఎస్టేట్ వ్యాపారులకు

## రోడ్డు వెయ్యటుకు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్న విషయంపై ఫిర్యాదు

: ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రోడ్డు వెయ్యేట్టుకు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్న విషయంపై అనకాపల్లి జిల్లా కలెక్టర్కి డిపిఓ కి అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామపంచాయతీ కాపురస్తులైన మాజీ గ్రామ సర్పంచ్ కుమారుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు గతంలో గతంలో 2017 సంవత్సరంలో ఇంతకుముందు ఉపాధి హామీ పథకం నిధులు నుంచి రోడ్లు నిర్మాణం చేయడం జరిగింది అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు నుంచి నగదు తీసుకొని మరల దానిపైనే రెండు రోడ్డు నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు గతంలో ఉన్న రోడ్డును నాణ్యతను పరిశీలించకుండా డి ఈ జె ఈ పంచాయతీ కార్యదర్శి పరిమిషన్ లేకుండా బిల్లు ఇష్టానుసారంగా పంచాయతీ నిధులు దుర్వినియోగం చేయడానికి గ్రామ సర్పంచ్ అవినీతికి పాల్పడుతున్నారు. ఈ రోడ్ నిర్మాణం ఒక కాంగ్రెస్ పార్టీ మాజీర రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు తనయుడు ప్రధానాభాగ్యస్వామిగా ఉన్న సంస్థ పేరుతో ఉన్న భూమిని తీసుకొని రోడ్డు వేస్తున్నారు దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా దుప్పుతురు మాజీ సర్పంచ్ కుమారుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు దీని సంబంధించి ఉన్నతాధికాలని స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## తానాంలో స్మార్ట్ కార్డులు పంపిణీ



**పరవాడ, సెప్టెంబరు 16, మేజర్‌న్యూస్:** తానం గ్రామంలో గల పంచాయితీ కార్యాలయం వద్ద స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా పంచకర్ల ప్రసాద్ ,గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ, మరియు మాజీ ఎంపిపి పైల జగన్నాథరావు లు పాల్గొని వారి చేతులమీదుగా లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డు యొక్క ఉపయోగాలను లబ్ధి దారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పరదేశి నాయుడు, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు వర్రి వెంకట రమణ, మంగలక్ష్మి, లక్ష్మి శ్రీను,జనసేన నాయకులు,పైల శ్రీను ,పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరి పార్క్ సెంటర్లో దసరా మహెూత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ




**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దసరా మహెూత్సవములు – 2025, పరమేశ్వరి పార్కు సెంటర్, గవరపాలెంలో నవయువతరం స్వచ్ఛంద సంస్థ, పార్క్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మాజీమంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దేవీ నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అమ్మవారి దర్శనానికి వచ్చి భక్తులు ఇబ్బంది ఇబ్బంది కలక్కుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు పిల నాగ శ్రీను,దూలం గోపి, మారిశెట్టి భాస్కర్, బుద్ధ జగన్, కొణతాల కుమార్, యూసఫ్, వంశీ, కుమార్, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తిత్తి మెడికల్ కాలేజీ పర్మిషన్ లేని జీవోలు చూపి మభ్యపెడుతున్న వైసిపి నాయకులు

**- 18 నెలల్లో 311 కోట్లు తీసుకువచ్చిన దమ్మున్న నాయకుడు అయ్యన్న**

**- నర్సీపట్నం అభివృద్ధి అయ్యన్నతోనే సాధ్యం**

**: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం కు అనుమతులు లేని ఉత్తిత్తి మెడికల్ కాలేజ్ తీసుకొచ్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయ్ మాట్లాడుతూ, నర్సీపట్నం అభివృద్ధి స్పీకర్ అయ్యన్నపాత్రుడు తోనే సాధ్యమని, "అయ్యన్న అంటే అభివృద్ధి %-% అభివృద్ధి అంటే అయ్యన్న" అని అన్నారు. వైసిపి నాయకులు మెడికల్ కాలేజీని జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంకు తీసుకొచ్చారని చెబుతుండటం అబద్ధమని పేర్కొన్నారు. అనకాపల్లిలో మెడికల్ కాలేజ్ శంకుస్థాపన 2021 మే 31న అవంతి శ్రీనివాసరావు, అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సమక్షంలో జరిగిందని, అప్పటి ఎమ్మెల్యే గణేష్ కూడా అక్కడే ఉన్నారని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా సమావేశంలో చూపించారు. అయినా కూడా నర్సీపట్నంలో సుమారు 20 లక్షల రూపాయలు మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేసి మరోసారి ఉత్తిత్తి మెడికల్ కాలేజ్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. "ఉత్తిత్తి మెడికల్ కాలేజ్" అని పిలవడానికి కారణం వివరించిన విజయ్ గారు, నర్సీపట్నం జిల్లా అవుతుందన్న సమయంలో చేతకాని ఎమ్మెల్యే కారణంగా అనకాపల్లి జిల్లాగా ప్రకటించడంతో ప్రజలను మభ్యపెట్టడం కోసం నర్సీపట్నంలో శంకుస్థాపన చేసి, మాకవరపాలెంలో పనులు ప్రారంభించారని అన్నారు. ఆ పనులకు కాంట్రాక్టర్ 28 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, అప్పటి ప్రభుత్వం 11 కోట్లు 30 లక్షల రూపాయలు చెల్లించిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక 2025 మార్చిలో 14 కోట్ల రూపాయలు బిల్లులు విడుదల చేసినట్లు వివరించారు. సెంట్రల్ గవర్నమెంట్ జీవో లేకుండా స్టేట్ గవర్నమెంట్ అబద్ధపు జీవో చూపిస్తోందని విమర్శించారు. మెడికల్ కాలేజీపై ఆర్‌టీఐలో వచ్చిన సమాధానంలో నర్సీపట్నం మెడికల్ కాలేజ్ అన్న ప్రస్తావనే లేదని తెలిపారు. స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా "అనకాపల్లి మెడికల్ కాలేజ్" అని మాత్రమే చెప్పారని గుర్తు చేశారు. ఐదు సంవత్సరాలుగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు ఈ కాలేజీపై ఎప్పుడైనా రికార్డులు చూసారా అని ప్రశ్నించారు. పి.పి.పి విధానంలో మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం చూస్తుంటే అడ్డుపడతారా అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ నిర్మాణంలో అవినీతి జరిగి ఉంటుందని, దీనిపై సీఐడీ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తాండవ గేట్లకు 7 లక్షల రూపాయలు ఖర్చు చేయలేని వై సి పి ప్రభుత్వం, మెడికల్ కాలేజీ ఎలా కడతారని ప్రశ్నించారు. అయితే, తాండవ అభివృద్ధికి ఒక్క సంవత్సరంలోనే 8 కోట్లు 9 లక్షల రూపాయలు తీసుకువచ్చి, చివరి పంట పొలం వరకు నీరు అందేలా అయ్యన్న గారు చర్యలు తీసుకున్నారని వివరించారు. నర్సీపట్నం రోడ్డు వెడల్పుకు ఆర్ అండ్ బీ నుంచి నిధులు తీసుకురాలేక మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేశారని, ప్రభుత్వ ఆసుపత్రిలో లిఫ్ట్ పాడయినా బాగు చేయించలేకపోయారని, డీజిల్ లేక జనరేటర్ ఆగిపోవడంతో చీకటిలో డెలివరీలు జరిగిన సందర్భాలను గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పింఛనుదారులకు పెంచిన పింఛన్ 4,000 రూపాయలతో పాటు అదనంగా 3,000 రూపాయలు కలిపి 7000 రూపాయలు అందజేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. వైసిపి ప్రభుత్వం సమయంలో స్పీకర్ అయ్యన్న గొంతు నొక్కడం కోసం అధికారులు ఇంటిని కూల్చడానికి ప్రయత్నించారని, హైదరాబాదులో ఉన్న తన ఇంటికి వెళ్లి కూతురిని కూడా ఇబ్బంది పెట్టారని అన్నారు. కేవలం 18 నెలల్లోనే నర్సీపట్నం నియోజకవర్గానికి సుమారు 311 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత అయ్యన్న గారికే దక్కుతుందని, ఆ వివరాలన్నింటినీ ఒక వెబ్‌సైట్‌లో పెట్టామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఏమి సాధించిందని ప్రశ్నించారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి అయ్యన్న గారు 22 కోట్లు తీసుకువచ్చారని, కానీ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో కేవలం 5 లక్షల 20 వేల రూపాయలే తీసుకువచ్చిందని అన్నారు. 311 కోట్ల రూపాయల అభివృద్ధి పనులన్నీ డాక్యుమెంట్లతో సహా వెబ్‌సైట్‌లో ఉంచామని, దానిపై చర్చించగలరా అని సవాలు విసిరారు. రానున్న రోజుల్లో ట్యాంక్ బండ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. నర్సీపట్నానికి డిగ్రీ కాలేజీ, అవంతి ఇంజనీరింగ్ కాలేజీ, ఐటీఐ కాలేజీలను తీసుకువచ్చింది అయ్యన్న గారేనని చెప్పారు. టిట్కో ఇళ్లు ఫ్రీగా ఇస్తామని, రుణాలు కట్టనవసరం లేదని చెప్పి, చివరికి ఇళ్లు కూడా పూర్తిచేయలేకపోయారని విమర్శించారు. 18న ర్యాలీకి పోలీసులు అనుమతులు అడుగుతున్నారని, కానీ "ఉత్తిత్తి మెడికల్ కాలేజ్" కోసం ర్యాలీ ఎందుకు? అని ప్రశ్నించారు. అదే రోజున అసెంబ్లీ ప్రారంభం అవుతుంటే, అసెంబ్లీకి వెళ్లకుండా ర్యాలీ చేయడం ఎందుకని అన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ పై వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని గుర్తు చేశారు. ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం మాత్రం ఉపాధ్యాయులపై కక్షతో వారిని వైన్ షాపుల దగ్గర కాపలా పెట్టడం, బాత్రూమ్ ఫోటోలు తీయించడం లాంటి అవమానకర చర్యలు చేపట్టిందని అన్నారు. "నర్సీపట్నం అభివృద్ధి అయ్యన్నతోనే సాధ్యం" అని స్పష్టం చేసిన విజయ్ గారు, "అబద్ధపు మెడికల్ కాలేజీని నిజమైన మెడికల్ కాలేజ్‌గా చేసే సత్తా అయ్యన్నకే ఉంది" అని పేర్కొన్నారు.

# చిట్టి చేతులు అద్భుతాన్ని చేశాయి





**పాతపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం స్థానిక ఆదర్శ పాఠశాలలో ఓజోన్ డే సందర్భంగా బోటనీ ఉపాధ్యాయులు అప్పలరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓజోన్ సంరక్షణ మన బాధ్యత అనే అంశంపై పోస్టర్ మేకింగ్ మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు.

ఈ పోటీల్లో పాల్గొన్న వివిధ తరగతుల విద్యార్థులు అద్భుతమైన చిత్రాలను రూపొందించి ఓజోన్ యొక్క ఆవశ్యకతను అలాగే ఓజోన్ పరిరక్షించుకోవలసిన బాధ్యతను చాలా అందంగా చిత్రీకరించి మిగిలిన విద్యార్థులలో అవగాహనను మరియు ఆసక్తిని కల్పించారు.

ప్రిన్సిపల్ రత్న కుమారి ఈ విద్యార్థులను అభినందిస్తూ ఓజోన్ సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని సూర్యుడు నుంచి వెలువడే అతి నీల లోహిత కిరణాల నుంచి మానవాళిని రక్షించే ఒకే ఒక సహజ కవచం ఓజోన్ అని కాబట్టి మనందరం ఎక్కువగా చెట్లు నాటడం, కాలుష్యాన్ని కలిగించే అంశాలను తగ్గించుకోవడం అలాగే క్లోరోఫ్లోరో కార్బన్స్ విడుదల చేసే వస్తువులను తగ్గించుకోవడం చేయడం ద్వారా మనం మన ఓజోన్ పొర ను రక్షించుకొని తద్వారా మనకు మనం రక్షణ పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు యూరియా పంపిణీ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ గిరిజన పంచాయతీ పరిధిలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. వరి వేసిన రైతులకు గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం రైతులకు యూరియా అందించాలని, తామరబ్బ గ్రామంలో వరి రైతులకు యూరియా అందించాలని కోరిన మేరకు గ్రామ సచివాలయం అధికారి నాగేశ్వరరావు ప్రతి రైతుకు యురియా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టోకురు రాజబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, టిడిపి నాయకులు మొసలి పైడిరాజు, ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఉబ్బేటి రాజు, టిడిపి గ్రామ కార్యదర్శులు కదరి శ్రీను, మొసల శ్రీను, కోసూరు రవి, కడారి దేముడు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ఏ.కొత్తపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ.కొత్తపల్లిలో పశువులకు మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ ప్రారంభించారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశు వైద్య శాఖ సిబ్బంది పాడి రైతుల ఇళ్లకు వెళ్లి వ్యాక్సినేషన్ వేస్తున్నారు. అక్టోబర్ 15 వరకు టీకాలు పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సాయికుమార్, భూతి ఇంచార్జ్ పెద్దాడ చిన ఎరుకు నాయుడు, సీనియర్ నాయకులు కంచిపాటి రాజు నాయుడు, కోరుకొండ పెంటారావు, లక్కరాజు తాతబాబు, పెద్దాడ పెద్ద రమణ, గంగునాయుడు సత్యా రావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తామరబ్బాలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం




**దేవరాపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బా గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి హరిత రాయబారులు రోజు తడిసత్తా పొడి చెత్త సేకరణ చేస్తారన్నారు. గ్రామంలో డ్రైనేజీలు ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తున్నారని ,వైద్యులు అందుబాటులో ఉన్నారా అని గ్రామంలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న సంపద కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, పంచాయతీ కార్యదర్శి నారాయణరావు, గ్రామ పెద్దలు శెట్టి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సిమెంట్ దిమ్మలు ధ్వంసం



అరకులోయ, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్: గిరిజన గ్రామాల్లో బడా కార్పొరేట్ కంపెనీలు నిర్మించిన సరిహద్దు సిమెంట్ దిమ్మలను ఆదివాసులు ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల కాలంలో అనంతగిరి, హుకుంపేట మండలాల్లోని గిరిజన గ్రామాల్లో సిమెంట్ దిమ్మలు పగులగొట్టిన ఆదివాసులు తాజాగా అరకులోయ మండలంలోని లోతేరు,కాగువలస గ్రామాల మధ్య నిర్మించిన సిమెంట్ దిమ్మలను మంగళవారం తొలగించారు.గిరిజన గ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల కోసం జీవో నెంబర్ 51 ప్రకారం అనుమతి పొందిన అదాని,నవయుగ కంపెనీలు ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి ముందుగా గుర్తించిన గ్రామాల్లో సరిహద్దు సిమెంట్ దిమ్మలను ఏర్పాటు చేశారు. ఈ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల వల్ల గిరిజన ప్రాంతం సర్వనాశనం అవుతుందని భావించిన ఆదివాసులు హైడ్రోపవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. జీవో నెంబర్ 51 ను రద్దు చేయాలని,హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో ఆదివాసులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.నియోజకవర్గ కేంద్రంలో ధర్నాలు,మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూనే మరోపక్క పాలకులు,అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. అయినప్పటికీ ఆదివాసుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి.ఈ నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వ్యవహారాన్ని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఎండగడుతోంది.ఆదివాసుల ఆందోళనకు స్పందించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు,చట్టాలను ఉల్లంఘించి ఏ విధంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపడతాయని ఆదివాసులు ప్రశ్నిస్తున్నారు.హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల పేరుతో అదాని,నవయుగ కంపెనీల అనుచరులు గ్రామాల్లో అడుగుపెడితే దేహశుద్ధి చేసి పంపుతామని హెచ్చరిస్తున్నారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ గుజ్జెలిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే ఆదివాసులు మనుగడ కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో నెంబర్ 51 ను రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ,పెసా కమిటీ నాయకులు జి.బుజ్జిబాబు, కిల్లో.నోబో,కొర్రా.స్వామి, కిండంగి.రామారావు,నాని బాబు,రాజు,అప్పలస్వామి, బాబురావు,రామచందర్, జగన్నాథం,వెంకట్రావు, రామ్మూర్తి, కిల్లో.రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై బురదమయంతో ప్రమాదానికి గురవుతున్న టూరిస్టులు



అనంతగిరి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్: అనంతగిరి మండలం ములియగూడ కోదంగూడ కు మధ్యలో ఒక ప్రైవేట్ రీసర్ట్ కు రహదారి కొరకు తవ్వుతున్న మట్టి మరియు రాళ్లు అరుకు విశాఖ ప్రధాన రహదారి పైకి రావడం తో నిత్యం టూరిస్టులు తిరిగి ప్రమాదనికి గురవుతున్నారని. ప్రయాణికులు గ్రామ ప్రజలు వాపోతున్నారు.అధికారులు స్పందించి సమస్య పరిచారించాలని పలువురు కోరుతున్నారు.

## ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవద్దు

### రైతులకు సకాలంలో ఎరువులు అందిస్తాం

### : మండల వ్యవసాయ అధికారి మధుసూదన్



చింతపల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్: ఎరువులు కోసం రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలానికి సంబంధించి ఇప్పటివరకు సుమారు 76 టన్నులు ఎరువులు ప్రభుత్వం సరఫరా చేసిందని అన్నారు. ఈ మేరకు సుమారు 50 టన్నులు వరకు డీలర్లకు సరఫరా కాగా 26 టన్నులు వరకు మండలం లోని వివిధ పంచాయతీ ల లోని రైతు సేవా కేంద్రాలకు సరఫరా అయింద న్నారు. అంతే కాకుండా ఈ ప్రాంత రైతుల అవసరార్థం అదనంగా మరో 30 టన్నుల ఎరువుల ను (యూరియా) రైతు సేవా కేంద్రాలకు వచ్చేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు .ఇప్పటివరకు ప్రభుత్వం సరఫరా చేసిన ఎరువులు (యూరియా) ను రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఇంకా అదనంగా మండలంలోని పలు పంచాయతీ లలో రైతులకు యూరియా అవసరం ఉన్నందున, మరలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మరో రెండు రోజుల్లో రైతు సేవా కేంద్రాలకు యూరియా ను రైతులకు అందు బాటులో ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నా మన్నారు . ఈ వారంలో రైతు లందరికీ అవసరమైన ఎరువులు పూర్తిగా అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివ రించారు.ఈ విషయం లో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇలా ఉండగా మండలంలోని రైతుల అవసరాన్ని బట్టి ఆయా పంచాయతీ లలో వరి పంట విస్తీర్ణానికి అను గుణంగా ఎరువులు సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బదిలీ వైద్య సిబ్బందికి ఘన సన్మానం



దుంబ్రిగుడ, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీలల్లో వేరే స్థానంలో వెళ్లిన హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లతో పాటు మిగిలిన వైద్య సిబ్బందికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికు సాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి రాంబాబు, మాట్లాడుతూ ఈ పిహెచ్సిలో ఏ విధంగా విధులు సమర్థవంతంగా నిర్వహించారు అదేవిధంగా బదిలీపై వెళ్లిన పీహెచ్సీల్లో కూడా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని అంబిక రమణి, ఎం పి హెచ్ ఓ సన్యాసిరావు, హెల్త్ అసిస్టెంట్ కె రవీంద్ర, లోవరాజు, సంజీవ్ కుమార్, గంగాధర్, హెచ్.వి పద్మ, కుమారి, స్టాఫ్ నర్సులు, జె కొండమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎం సి పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంను జయప్రదం చేయండి

### ప్రమాణస్వీకారం చేయనున్న ఏ ఎం సి చైర్ పర్సన్ ఊర్మిళ



చింతపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్: మండలంలోని చౌడుపల్లి సమీప వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ చైర్ పర్సన్ గా బుధవారం జరగ నున్న ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ను జయప్రదం చేయాలని నూతన చైర్ పర్సన్ గా నియమింప బడిన కిల్లో ఊర్మిళ అన్నారు. మంగళ వారం ఆమె మాట్లాడు తూ కూటమి ప్రభుత్వంలో కొలువు దీరనున్న తమ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమా నికి కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆయా పార్టీల శ్రేణులతో పాటు తెదేపా క్లస్టర్, బూత్ ఇన్చార్జి లకు. ఐదు మండలాల పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, కూటమి పార్టీలలో వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ తప్పక విచ్చేసి మా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మీ ఆదరాభి మానాలు, ఆప్యాయతలతో మా కార్య వర్గాన్ని ఆశీర్వదిం చాలని ఆమె కోరారు.

## రాయల్ ఎన్ఫీల్డ్ సరికొత్త క్రూయిజింగ్ అనుభవాన్ని తీసుకురావడానికి సిద్ధంగా ఉంది.



విశాఖపట్నం, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్: కొత్త మీటియర్ 350 గురించి ఐషర్ మోటార్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు రాయల్ ఎన్ఫీల్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి. గోవిందరాజన్ మాట్లాడుతూ, "మీటియర్ 350 ఎల్లప్పుడూ ఆధునిక సౌకర్యాలను కలగలిసిన మోటార్‌సైకిల్‌గా నిలుస్తోంది. ఇది సులభమైన క్రూజింగ్‌ను ఆస్వాదించే వారికి సరైన సహచరుడిగా ఉంటుంది. పూర్తిగా కొత్త, రిఫ్రెష్ చేయబడిన లైనప్‌తో, ఈ శ్రేణి అంతటా అద్భుతమైన కొత్త రంగులను, లీజర్ రైడింగ్‌ను ఆస్వాదించేలా శుద్ధి చేసిన ఫీచర్లు, అప్‌గ్రేడ్‌లను పరిచయం చేయడం ద్వారా మేము దాని ఆకర్షణను ఒక అడుగు ముందుకు తీసుకువెళ్లాము. మీటియర్ 350 కేవలం ఒక మోటార్ సైకిల్ కాదు. కానీ రిలాక్స్ జర్నీలు, ఓపెన్ రోడ్‌లో చిరస్మరణీయ అనుభవాల కోసం ఒక జీవనశైలి ప్రకటన. ఈ పండగ సీజన్‌లో మా వినియోగదారులందరికీ ఈ కొత్త మీటియర్ 350 లైనప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నందుకు మేము చాలా ఉత్సాహంగా ఉన్నాము" అని వివరించారు.

## కాంట్రాక్ట్ రెసిడెన్స్ ఉపాధ్యాయులను నియమించాలి

### పి.ఆర్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ మత్యలింగం



చింతపల్లి, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఉండవలసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల కొరత వలన మూడు, ,నాలుగు ,ఐదు తరగతులను స్కూల్ అసిస్టెంట్ లే బోధించవలసి వస్తున్నదని, ఈ మేరకు విద్యా వాలంటీర్లను లేదా కాంట్రాక్టు రెసిడెన్సి టీచర్లను నియమిం చాలని పిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ కే .మత్యలింగం ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు ని కోరారు. మంగళవారం చింతపల్లిలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన శ్రీనివాసులు నాయు డు ని ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్య లింగం మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఉపాధ్యాయుల విద్యార్థు ల నిష్పత్తి ఆధారంగా సబ్జెక్టు మరియు లాంగ్వేజ్ ఉపాధ్యా యులు ఉండకుండా ఒక్కరే బోధించడం కష్టతరంగా ఉందన్నారు. ప్రస్తుతం మూల్యాంకన విధానం అమలు పరచుటకు ఇబ్బంది కలుగుతున్నదని, అన్నారు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉండవలసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల కొరత వలన అన్ని తరగతు లను స్కూల్ అసిస్టెంట్ లే బోధించవలసి వస్తుందని వివరించారు. ఒకవైపు డ్యూటీలు చేస్తూనే చాలీ చాలని బోధన సిబ్బంది ని ప్రైమరీ స్కూల్స్ నకు డిప్యూటేషన్ వేయటం వలన తరగతులను బోధించడం ఆశ్రమ పాఠశాలలో ఇబ్బందిగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి, విద్యా వాలంటీర్లు లేదా కాంట్రాక్ట్ రెసిడెన్సి టీచర్ నియమించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యు వి గిరి, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా నాయకులు ప్రసాద్, ప్రధానోపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు సాగిన రామరాజు పడాల్, జిల్లా మహిళా కార్యదర్శి రొబ్బ వెంకట రమణమ్మ, జిల్లా కార్యదర్శి కూడా సతీబాబు, వసుపరి సామ్యూల్, కిముడు దామోదర్, మండల నాయకులు నగేష్ కుమార్, కోరాబు చలపతిరావు తో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖ తూర్పు అభివృద్ధి దిశగా కృషి చేస్తా



## వాకర్స్ అసోసియేషన్ సభలో ఎమ్మెల్యే వెలగపూడి

**ఆరిలోవ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 13 వ వార్డు లో గల ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ భవనానికి విద్యుత్ సరఫరా, శిలాఫలకా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై ఆవిష్కరించారు. అనంతరం వెలగపూడి మాట్లాడుతూ ఈ స్థలంలో వాకర్స్ అసోసియేషన్ భవనాన్ని నిర్మించుకొని యోగా క్లాసులు, సమావేశాలు జరుపుకుంటున్న నేపథ్యంలో అసోసియేషన్ కార్యాలయానికి విద్యుత్ సరఫరా కొరకు స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకువస్తారని వెంటనే ఎపిఇపిడిసిఎల్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా వేయించడం జరిగిందన్నారు. ఈ ప్రాంగణంలో ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటుచేశామన్నారు. .ఆరిలోవ ప్రాంత వాసులకు గతంలో జివో నెం.296 ద్వారా ఇళ్ల పట్టాలు జారీచేసిన వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యిందన్నారు. ఆయా సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్స్ చేయించుకోవాలని సూచించారు. ఇంకా పట్టాలు జారీచేయని వారికి జి.వో. నెం.30 ద్వారా ఈ ఏడాది డిసెంబర్ వరకు ధరఖాస్తుల ప్రక్రియ జరుగుతుందని, అనంతరం పట్టాలు మంజూరు చేసి, రిజిస్ట్రేషన్స్ చేపడతామన్నారు. రాష్ట్ర సర్వముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి లు, పల్లా శ్రీనివాసరావు , నాగులపల్లి రవి కుమార్ 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఇన్‌ఛార్జ్ ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ కమిటీ సెక్రటరీ ఏడువాక సన్యాసి రావు, 13వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు పాత్రకండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్, పార్లమెంట్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు వాకర్స్అసోసియేషన్ కమిటీ సభ్యులు,కె. మోహనరావు, కోశాధికారి సిహెచ్. సత్యనారాయణ యితర కార్యవర్గ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పోతిన సన్యాసిరావుకు ఘన నివాళి

**పెద గంట్యాడ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** కమ్యూనిస్ట్ పార్టీ నేత , పెందుర్తి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పోతిన సన్యాసి రావు సేవలు మరువ లేని వని గాజువాక నియోజక వర్గ సిపిఐ సమితి పేర్కొంది . స్వర్గీయ పోతిన సన్యాసిరావు 41 వ వర్ధంతి పెద గంట్యాడ సీపీఐ కార్యాలయం లో జరిగిం ది. పోతిన సన్యాసి రావు కు సిపిఐ శ్రేణులు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్ మాట్లాడుతూ పో తిన సన్యాసి ఎమ్మెల్యే గా ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారని , ఉక్కు నిర్వాసితులకు స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు . గంగవరం పోర్టు వల్ల పెద గంట్యాడ , గంగవరం ప్రాంతాలు కాలుష్య బారిన పడ్డాయని అన్నారు . ఈ ప్రాంతంలోనే అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నీ నెలకొల్పాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ,ఈ




ప్రయత్నాలను సిపిఐ అడ్డుకుంటుంది అని అన్నారు . పెద గంట్యాడ సీపీఐ శాఖా కార్యదర్శి పెద పూడి దుర్గా రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సిపిఐ సీనియర్ నాయకులు పల్లేటి పోలయ్య, కరకు పోతయ్య, ఎల్లేటి శ్రీనివాస్,దుర్గా రావు, పి. కృష్ణ,గణేష్ పాల్గొన్నారు .

# సిఎం పర్యటనను సమన్వయంతో పనిచేయాలి

## అధికారులను ఆదేశించిన జెసి మయూర్ అశోక్

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 16, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో బుధవారం జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వీసీ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి విశాఖ విమానాశ్రయానికి ముందుగా చేరుకుంటారని, అక్కడ నుంచి ఏయూ సాగరిక హాలులో మహిళలకు, పిల్లలకు జరిగే హెల్త్ స్క్రీనింగ్ పరీక్షల తీరును, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలిస్తారని చెప్పారు. అంతరం ఏయూ కన్వెన్షన్ హాలులో ప్రధాని మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానున్న స్వస్థ్ నారీ.. శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో వర్చువల్ గా భాగస్వామ్యమయ్యి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. దీనికి సంబంధించి నియమించిన అధికారులంతా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ర్యాడిసన్ బ్లూ హొటల్ లో జరిగే జిసిసి (గ్లోబల్ క్యాపబుల్ సెంటర్) బిజినెస్ సమ్మిట్ లో పాల్గొంటారు. పటిష్ట ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు చెప్పారు.

**ఏయూ సాగరికలో సుమారు 3వేల మందికి స్క్రీనింగ్ పరీక్షలు**

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02వ తేదీ వరకు జరగనున్న స్వస్థ్ నారీ శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు సాగరిక హాలులో మూడు వేల మందికి క్యాన్సర్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నటల్లు తెలిపారు. ఇందులో 11 రకాల ప్రాథమిక వైద్య పరీక్షలు చేస్తారు. అక్కడే స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో అంటారు. అవసరమైన వారికి అక్కడే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, విమ్స్ లో 15 రోజుల పాటు మహిళలకు, పిల్లలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వైద్య సంబంధిత సేవలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీటిని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తున్నందున పక్కా ఏర్పాట్లు చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీలో మొల్లి

ఆరిలోవ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :జీవీఎంసీ, 12 వ వార్డు కార్పొరేటర్ అక్క రమాని రోహిణీ రామన్ నేతృత్వంలోచినగదిలి, సంతపాలెంలోవార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని కరపత్రం అందజేసి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నప్పటికీ,వారు మేనిఫెస్టోలో చెప్పిన హామీలను విస్మరించి,ప్రజలను ఏవిధంగా మోసం చేశారో క్షుణ్ణంగా వివరించడం జరిగినది. ఈ కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలు అందరూ తెలుసుకుని,కూటమి ప్రభుత్వం గద్దె దిగేవిధంగా ప్రజలందరూ ఆలోచన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శి పులగం శ్రీనివాసరెడ్డి,కన్వీనర్లు బుజ్జి,మురళి,బంధం శ్రీను,జేమ్స్,సత్యనారాయణ, మొల్లి అప్పలరాజు,అర్జున్, కృష్ణ,రాజు,ఉమ,సన్యాసమ్మ, జయమ్మ,పద్మ,



కళ్యాణి,సుందరమ్మ,ప్రశాంతి,మణి,కొండమ్మ, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జూనియర్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు



**తగరపువలస, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణ జూనియర్ కాలేజ్ ను స్థాపించి 20 సంవత్సరాల సందర్భంగా ఫ్రెషర్స్ డే ఫంక్షన్ ఘనంగా నిర్వహించడం జరిగింది. మా యొక్క కళాశాలలో అత్యధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థులను సత్కరించడం జరిగింది. 470 గాను 465 464, 463, 462,461 మార్కులు సాధించిన వాళ్ళకి ఉచితంగా ఇరవై రూపాయలు ఇవ్వడం జరిగింది. మరియు 450 పైన వచ్చిన పిల్లలకు కూడా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ కృష్ణ కళాశాల correspondent బి.నరసింగరావు,ప్రిన్సిపల్ సూర్యనారాయణ మరియు వైస్ ప్రిన్సిపల్ తాతారావు మరియు అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జెడ్.పి లో పదోన్నతులు

విశాఖ సిటీ, సెప్టెంబరు 16, మేజర్ న్యూస్: ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న తొమ్మిది మంది పరిపాలన, విస్తర్ణణ అధికారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారు లుగా పదోన్నతులు కల్పిస్తు నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లుగా చైర్ పర్సన్ జిల్లా ప్రజా పరిషత్ జల్లిపల్లి సుభద్ర ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. నారాయణమూర్తి మంగళవారం ప్రకటనలో తెలిపారు. పదోన్నతి పొందిన అధికారుల వివరాలు వారి కొత్త నియామకాలు ఇలా ఉన్నాయి. బి.హెచ్.వి. రమణబాబు ఎ.ఓ యం.పి.పి. నర్సీపట్నం నుండి జి.కె. వీధి ఎంపీడీఓగా కె.ఎస్.పి. నారాయణరావు ఎ.ఓ యం.పి.పి. సబ్బవరం నుండి బుచ్చయ్యపేట ఎంపిడిఓగా ఓ. మహేష్ ఇ.ఓ. పిఆర్-ఆర్.డి జి.కె.వీధి నుండి రావికమతం ఎంపిడిఓ. సి.హెచ్.చంద్రశేఖ రరావు ఇ.ఓ., పిఆర్-ఆర్.డి, చీడికాడ నుండి కశింకోట ఎంపిడిఓ., చంద్రశేఖర రావు ఎ.ఓ యం.పి.పి. కోటవురట్ల నుండి కోటవురట్ల ఎంపిడి ఓ.ఎం.ఎస్. శ్రీనివాసులు ఎ.ఓ. డ్వామా, అనకాపల్లి జిల్లా నుండి నాతవరం ఎంపిడిఓ. మీనాకుమారి ఇ.ఓ. పిఆం-ఆర్.డి, పద్మనాభం నుండి ఎస్. రాయవరం ఎంపీడీఓ. విజయలక్ష్మి- ఇ.ఓ. పిఆర్ - ఆర్.డి, బుచ్చయ్యపేట నుండి పాయకరావుపేట ఎంపిడిఓ. కె. ధర్మారావు - ఇ.ఓ. పిఆర్-ఆర్.డి, పరవా డ నుండి ముంచింగిపుట్టు ఎంపిడిఓలుగా పదోన్న పొందారు. పదోన్నతి పొందిన అధికారులంతా త్వరలో తమ పదొన్నతిల్లో బాధ్యతలు స్వీకరి స్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారందరికి చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర,ముఖ్య కార్యనిర్వాహణాధికారి,పి. నారాయణమూర్తి, కె.రాజ్ కుమార్ ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాబు మోసాలపై గడపగడపకు కరపత్రాల పంపిణీ



**ఆరిలోవ, సెప్టెంబర్16, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 10వ వార్డు శాంతినగర్, బి ఎన్ ఆర్ నగర్ లో గడప గడపకు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమానికి విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు కలసి గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం పేదలకు చేస్తున్న అన్యాయాన్ని తెలియ చేస్తూ... బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ కరపత్రా లను ఇంటింటికి వెళ్లి అందజేసి, బాబు చేసిన మోసాలపై ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు, సోషల్ మీడియా ఇంచార్జి రవీంద్ర చౌదరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రావుఫ్, జనరల్ సెక్రటరీ కిలపర్తి గోవింద్,ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి, నాయకులు బీటీ నాయుడు,చింతా శ్రీను,సూరి మహిళ కార్యకర్తలు మడకం కుమారి,సత్యవతి,జయశ్రీ,దేవి, పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.